సాహితి
గత వారంరోజుల్లో వచ్చిన విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

2-4-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 61 పేజీలు: 16 వెల: 6.50



టీ ఆకులు కోస్తూ.. రాగాలు తీస్తూ.. 2లో



# అమరావతి బిల్లుకు లోక్‌సభ ఓకే

రెండుగంటల చర్చ తరువాత ఏకగ్రీవంగా ఆమోదం

## రాష్ట్ర రాజధాని నవశకంలోకి..

## అంగుళమైనా ఇక కదల్చలేరు

### రాష్ట్రానికి శాశ్వత రాజధాని అమరావతే..

### సుపరిపాలనా యజ్ఞాన్ని అడ్డుకొంటే సహించం: సిఎం

**వింజమూరు (నెల్లూరు), ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇక అమరావతే ఏకైక రాజధాని అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. ఎవరూ అంగుళంకూడా రాజధానిని కదల్చలేరని ఆయన అన్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందటంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా వింజమూరులో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి ప్రజా వేదిక సభలో ప్రసంగించారు. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని, లోక్‌సభలో చట్టబద్ధత బిల్లుకు ఆమోదం పొందటం ఆంధ్రులకు దక్కిన గౌరవమని సీఎం అన్నారు. బిల్లు ఆమోదంతో అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని తెలిపారు. రాజధానిని విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని ఆయన వెల్లడించారు. ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి.. ఈ బిల్లుకు మద్దతు పలికిన పార్టీలకు రాష్ట్ర ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. గత పాలకులు మూడు ముక్కలాటతో విధ్వంసం చేసి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని ఆక్షేపించారు. రాజధానికి చట్టబద్ధత కల్పించే అంశంపై అసెంబ్లీలో తీర్మానం పెడితే కనీసం శాసనసభ సమావేశాలకు కూడా ఆపార్టీ హాజరు కాలేదన్నారు. రాజధాని ప్రాంతాన్ని స్మశానమని, ఎడారి అని, ముంపు ప్రాంతమని ఎగతాళి చేసి ఆనందించారని సీఎం ఆరోపించారు.

**సంక్షేమానికి పెద్దపీట:** ప్రతి నెల మొదటి తేదీన పేదల సేవలో ద్వారా పెద్దఎత్తున సంక్షేమం చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం >>2

### చర్చలో పాల్గొన్న టిడిపి, బిజెపి, జనసేన, కాంగ్రెస్, సమాజ్‌వాది సహా పలు పార్టీల ఎంపీలు

### వైఎస్సార్సీ ఎంపీల వాకౌట్, నేడు రాజ్యసభకు బిల్లు

**విజయవాడ,ఏప్రిల్1, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్‌సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈబిల్లు బుధవారం లోక్ సభముందుకు వచ్చింది. 2024జూన్ 2నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ విభజన చట్టం 2014లోని సెక్షన్ 5(2)కి సవరణ చేస్తూ కేంద్ర హోంశాఖ రూపొందించిన బిల్లును ఆ శాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. సుమారు 2 గంటలపాటు చర్చ తర్వాత అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. టీడీపీ, బీజేపీ, జనసేన, కాంగ్రెస్, వైఎస్సార్సీపీ, సమాజ్‌వాదీ సహా పలు పార్టీల ఎంపీలు చర్చలో పాల్గొన్నారు. అనంతరం బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ స్థానంలో ఉన్న తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది. ఆ తర్వాత కేంద్ర కేబినెట్ పోస్ట్ ఫ్యాక్టో ర్యాటిఫికేషన్ చేసి అనంతరం రాష్ట్రపతి ఆమోదానికి పంపనుంది. రాష్ట్రపతి ఆమోదం అనంతరం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

**అమరావతిని శాశ్వత రాజధానిగా ఉంచాలి:** ఏపీ రాజధానిగా అమరావతి శాశ్వతంగా ఉంటుందా అన్న అనుమానానికి ఈ చట్టసవరణ ముగింపు పలుకుతుందని బిల్లుపై చర్చలో ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. అమరావతికి చట్టబద్ధత ఇచ్చేందుకు అంగీకరించిన ప్రధాని మోదీకి, అమిత్‌షాకు కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి అనేది చంద్రబాబు ఆశయం, కల, ధ్యేయమని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కూటమి ఐక్యతకు కంకణబద్ధుడైన వ్యక్తి పవన్‌కల్యాణ్ అని కొనియాడారు. జగన్ అణచివేత వల్లే అమరావతి ఒక ఉద్యమంగా మారి దేశాన్ని ఆకర్షించిందని పెమ్మసాని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో రాజధాని కీలక పాత్ర పోషిస్తుందని, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ ఆయా రాష్ట్రాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషి స్తున్నాయన్నారు. అమరావతి ఏపీ ఆర్థిక అభివృద్ధిలో >>2



## అమరావతి ఇక అజరామరం

### లోక్‌సభ ఆమోదంపై సిఎం చంద్రబాబు హర్షం

**విజయవాడ,ఏప్రిల్ 1,ప్రభాతవార్తప్రతినిధి:** లోక్‌సభలో అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడంపై 'ఎక్స్' వేదికగా సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నారు. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక నిలుస్తోందన్నారు. అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని అన్నారు. రైతుల త్యాగం, ప్రజల ఆకాంక్షలకు దక్కిన గౌరవం ఇది. స్వర్ణాంధ్ర నిర్మాణంలో అమరావతి చట్టబద్ధత కీలక మైలురాయిగా నిలుస్తోందని సీఎం అన్నారు. అమరావతి ఇక అజేయం, అజరామరం. అమరావతిని విశ్వనగరం >>2



## రాష్ట్ర ప్రజల ఆశ, సంకల్పం

### డి.సిఎం పవన్

**విజయవాడ,ఏప్రిల్1,ప్రభాతవార్తప్రతినిధి:** లోక్‌సభలో ప్రవేశపెట్టిన అమరావతి రాజధాని బిల్లు ఆమోదం పొందడంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తంచేశారు. ఇది రాష్ట్ర చరిత్రలోనే ఒక చారిత్రాత్మక, కీలకమైన ఘట్టమని అభివర్ణించారు. ఈ చరిత్రాత్మక సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఐదుకోట్ల మంది ప్రజలకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజల సంకల్పానికి, ఆకాంక్షలకు ఈ బిల్లు ప్రతిబింబమని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమరావతి రైతుల మహోన్నత త్యాగాన్ని పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా స్మరించుకున్నారు. 'తరతరాలు గుర్తుంచుకునేలా, అపారమైన విశ్వాసంతో 33,000ఎకరాలకు పైగా భూములను రాజధానికోసం త్యాగం >>2



## 5కోట్ల ప్రజల ఆకాంక్ష ఇది

### రాష్ట్ర ఐటి మంత్రి లోకేష్

**సచివాలయం,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** మా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మా రాజధాని అమరావతి అని భవిష్యత్తులో గర్వంగా చెప్పుకునేందుకు అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పించిందని రాష్ట్ర ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తంచేశారు. 5కోట్ల ఆంధ్రులు గర్వంగా నినదించే చారిత్రాత్మకమైన రోజుకు దేశ పార్లమెంట్ వేదిక కావడం చాలా సంతోషంగా ఉంది. ఒకే రాష్ట్రం – ఒకే రాజధాని నినాదంతో అభివృదిధ వికేంద్రీకరణ విధానంతో రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానానికి చట్టబద్దత కల్పించే అమరావతిబిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి,ఆమోదించడం కోట్లాది ప్రజలు గర్వించదగ్గ సందర్భం. కేంద్ర ప్రభుత్వానికి,మద్దతుగా నిలిచిన పార్టీలకు కృతజ్ఞతలు, ఇది 5కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష అమరావతి విజయం, ఆంధ్రప్రదేశ్ >>2

## 482 మంది వైద్యులకు నియామక ఉత్తర్వులు

### మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ, ఏప్రిల్1 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజారోగ్య శాఖ ద్వారా శాశ్వత ప్రాతిపదికన 482 మంది వైద్యులకు బుధవారం నియామక ఉత్తర్వులు జారీచేసినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఉత్తర్వులు పొందిన వారు 15 రోజుల్లోగా విధుల్లో చేరాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్లు, బోధనా సుపత్రుల్లో ట్యూటర్ల కేటగిరిలో కలిపి 636 పోస్టుల భర్తీకి కిందటేడాది నోటిఫికేషన్ జారీచేయగా సుమారు 5వేల వరకు దరఖాస్తులు వచ్చాయి. ఎంబీబీఎస్ అర్హతతో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రిజర్వేషన్, ఇతర నియమ నిబంధనల ప్రకారం ఎంపిక చేసిన జాబితాను మార్చి 11న నియామక బోర్డు ప్రకటించింది. దీనికి అనుగుణంగా స్పోర్ట్స్ కేటగిరి మినహాయించి 611పోస్టుల భర్తీ చర్యల్లో భాగంగా ఎంపికైన వారి నుంచి సోమవారం ఉదయం 11 నుంచి మంగళవారం రాత్రి 9 గంటల వరకు ఆప్షన్లు స్వీకరించారు. తొలుత ప్రకటించిన సమయం కంటే అభ్యర్థుల విజ్ఞప్తిమేరకు అప్షన్ల నమోదు సమయాన్ని అదనంగా పెంచారు. నియామక కౌన్సిలింగ్ ప్రక్రియ, పోస్టింగ్ ఉత్తర్వులు జారీ పూర్తిగా పారదర్శకంగా ఆన్లైన్‌లో జరిగింది. ఆప్షన్లకు అనుగుణంగా 611 పోస్టులకుగాను 482మంది అభ్యర్థులు స్పందించారు.



ఒంటిమిట్టలో బుధవారం సీతారాముల కల్యాణం దృశ్యం



పట్టువస్త్రాలు తీసుకు వెళుతున్న సిఎం చంద్రబాబు దంపతులు

## కల్యాణం..కమనీయం

### ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం

### అయోధ్యను తలపించిన కల్యాణ వేదిక

### పట్టు వస్త్రాలు సమర్పించిన సిఎం చంద్రబాబు

### పవిత్రమైన రోజున 'అమరావతి'కి చట్ట భద్రత

**రాజంపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** ఆంధ్ర అయోధ్య ఒంటిమిట్టలో పౌర్ణమి రాత్రి కళ్యాణం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం సీతారాముల కళ్యాణం ఆకాశమంత పందిరిలో, అయోధ్యను తలపించిన కళ్యాణ వేదికపై ఒంటిమిట్ట కోదండ రాముడు సీతమ్మను మురిపించారు. ఒంటిమిట్టలో జరుగుతున్న శ్రీ సీతారాముల కళ్యాణం కోసం టీటీడీ ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా త్రేతాయుగంనాటి అయోధ్యను గుర్తుకు తెచ్చేలా కళ్యాణవేదికను అందంగా తీర్చిదిద్దారు. వేదిక రంగురంగుల పుష్పాలతో చూపరులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. హెలికానియమ్స్, టార్చ్ జింజర్, నీలం ఆర్కిడ్, రెడ్ ఆంథూరియం తదితర విదేశీ జాతుల పుష్పాలతో కల్యాణవేదికను అలంకరించారు. ఇందుకోసం 5టన్నుల సంప్రదాయ పుష్పాలు, 50 వేల కట్ ఫ్లవర్స్ వినియోగించారు. సాయంత్రం 5.10కి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీతారాముల కళ్యాణం కోసం విచ్చేసారు. రాష్ట్ర ముఖ్య >>2

## 'మావిగన్' రాజధాని!

### జగన్ 'ప్లాన్-బి' ప్రతిపాదన

### మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాన్ని రాజధాని చేయాలంటున్న మాజీ సిఎం



**విజయవాడ, ఏప్రిల్1, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతికి బదులుగా జగన్ కొత్త రాజధాని ప్రతిపాదన చేశారు. రాజధానికి ప్లాన్ బీ పేరిట జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయవాడ, మచి లీపట్నం, గుంటూరు ప్రాంతాన్ని రాజధాని చేయండని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ద్వారా తెలియజేశారు. మచిలీపట్నం నుంచి విజయవాడకు 70 కి.మీ, విజయవాడ గుంటూరుకు 40కి.మీ ఈ ప్రాంతంలో మొత్తం 110 కి.మీ నేషనల్ హైవే ఉందని ఆయన అన్నార. మావిగన పేరుతో రాజధాని ప్రాంతాన్ని ప్రకటించండని, మావిగన్ అంటే జగన్ గుర్తొ స్తాడనుకుంటే వేరే పేరు పెట్టండని జగన్ సూ చించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం ఆంధ్రప్రదేశ్ ప్రజల దురదృష్టకరని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. రాజ్యాంగంలో ఎక్కడా రాజధాని అనే పదమే లేదని అమరావతిపై ప్రజలకు వాస్తవాలు తెలియాలన్నారు. అమరావతిపై కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి విషయంలో తమ ప్లాన్ ఫలించలేదని ప్లాన్ బీ అంటూ కొత్త ప్రతిపాదనను తెరపైకి తీసుకొచ్చారు వైఎస్ జగన్. మచిలీపట్నం నుంచి గుంటూరు వరకు కేపిటల్ ఏరియా కింద డిక్లేర్ చేయాలని, ఆ కేపిటల్ ఏరియాకు మావిగన్ పేరు పెట్టాలని సూచించారు. మచిలీపట్నం నుంచి గుంటూరు వరకు 110 కిలోమీటర్లను 'కేపిటల్ ఏరియా కింద కారిడార్'గా డిక్లేర్ చేయాలన్నారు. దానికి మావిగన్ (మావిగన్ మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు) అని పేరు పెడితే ఈ ప్రాంతం భవిష్యత్తులో గ్రోత్ ఇంజిన్ అవుతుందన్నారు. ఈ మూడు ప్రాంతాల్లో 40 లక్షల జనాభా ఉన్నారని కాస్త ఖర్చు పెడితే బాగా అభివృద్ధి జరుగుతుంది అన్నారు. వైఎస్సార్‌సీపీ అమరావతి ప్రాంతానికే కాదు ఏ ప్రాంతానికీ ఎప్పుడూ వ్యతిరేకం కాదన్నారు జగన్. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాజధానులను కేంద్రం నిర్ణయించలేదని ఆయా రాష్ట్రాలే రాజధానులను నిర్ణయించుకున్నాయని పేర్కొన్నారు. 2014- 2019 మధ్య ఐదేళ్లు, 2024 నుంచి 2026 వరకు రెండేళ్లు కలిపి మొత్తం ఏడేళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు అమరావతికి ఏంచేశారు, భూ ములిచ్చిన రైతులహామీలు నెరవేర్చా >>2

## హార్ముజ్ తెరిస్తేనే 'శాంతి'

### ఇరాన్‌కు ట్రంప్ తాజా షరతు

### భవిష్యత్తులో దాడులుండవన్న హామీ ఇవ్వాలని ఇరాన్ డిమాండ్

### బహ్రెయిన్ అమెజాన్ డేటా సెంటర్‌పై క్షిపణి దాడి



**టెహ్రాన్,టెల్ అవీవ్,వాషింగ్టన్, ఏప్రిల్ 1:** హార్ముజ్ జలసంధినుంచి యధావిధిగా నౌకల రవాణా ప్రారంభించేంతవరకూ మా సైనిక చర్య ఆగదని ట్రంప్ స్పష్టంచేయడంతో మరోసారి ఇరాన్‌పై యుద్ధవాతావరణం పెరిగినట్లయింది. ఇప్పటికే కొత్త నాయకత్వం కాల్పులు విరమణ కోరుతూ తమను సంప్రదించిందని, అయితే హార్ముజ్ జలసంధి ప్రపంచ నౌకా రవాణాకు తెరిచేవరకూ కాల్పుల విరమణను పరిగణనలోనికి తీసుకోబోమని స్పష్టంచేసినట్లుట్రంప్ బుధవారం ట్రూత్‌లో స్పష్టంచేసారు. మరోపక్క మీడియాతో మాట్లాడుతూ అతి స్వల్ప వ్యవధిలోనే ఇరాన్‌పై సైనిక చర్యను ముగించాలనుకుంటున్నామని, అవసరమైతే మళ్లీయుద్ధానికైనా వెనుకాడబోమని చెపుతుండటం చూస్తుంటే ట్రంప్ మాటలకు చేతలకు పొంతనలేదనిపిస్తోంది. ఇదిలా ఉంటే బుధవారం ఉదయం ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై వైమానిక దాడి జరిగింది. అక్కడ ఉన్న పాత అమెరికా రాయబార కార్యాలయంపైనే జరిగిందని అంచనా. దాడిజరిగిన తర్వాత ఆప్రాంగణం చుట్టు పక్కల భవనాల కిటికీలు ధ్వంసం అ య్యాయి. ప్రాంగణం వెలుపల క్షిపణి దాడిజరిగిన ఆనవాళ్లులేవని బాంబుదాడి ప్రాంగణం లోపల జరిగిందని సాక్షులు చెపుతున్నారు. బుధవారం కూడా ఇజ్రాయెల్ అమెరికా యుద్ధవిమానాలు విరుచుకుపడ్డాయి. రాజకీయ నేతల నివాసాలు, సైనిక స్థావరాలు, క్షిపణి గగనతల రక్షణ వ్యవస్థలు, ఐఆర్‌జిసి కమాండ్ సెంటర్లు వంటి వాటిపైనే ముఖ్యంగా ఇజ్రాయెల్ బాంబులు కురిపిస్తోంది. టెహ్రాన్‌లో తోఫిక్‌దారు అనే ఔషధ కంపెనీపైనా ఐడిఎఫ్ దాడిచేసింది. ఔషధాల కేంద్రాలపై దాడియుద్ధనేరాలకిందకు వస్తుందని ఇరాన్ హెచ్చరించింది. అలాగే జంజన్‌నగరంలో ఉన్న ప్రసిద్ధ షియా మసీదుపై ఇజ్రాయెల్ అమెరికా సైనికదాడులు జరిగాయి. దాడుల్లో మసీదు ధ్వంసం అయింది. ఇజ్రాయెల్ దాడులకుధీటుగా ఇరాన్‌కూడా అరబ్బు దేశాల్లోని అమెరిక ఆస్థావరాలు, యూనివర్సిటీలు, టెక్‌కంపెనీలపై క్షిపణులు,డ్రోన్లుప్రయోగించింది. ఇరాన్‌క్షిపణులు రాకతో టెల్ అవీవ్‌నగరం మొత్తంసైరన్‌లు మోగాయి. ఇరాక్‌లోని బాగ్దాద్ అమెరికా విక్టోరియా ఎయిర్‌బేస్‌పై దాడిజరిగింది. ఎర్బిల్‌లోని అమెరికా ఆస్తులపై ఇరాన్‌డ్రోన్లు విరుచుకుపడ్డాయి. బహ్రెయిన్‌లోని అమెజాన్‌డేటా సంస్థపైనా ఇరాన్ క్షిపణి దాడిచేసింది. డేటా సెంటర్ మెయిన్‌టార్గెట్ కాక పోయినా సమీపంలో జరిగిన దాడితో డేటా సెంటర్‌కార్యకలాపాలకు అంత రాయం కలిగింది. వర్క్‌లోడ్‌ను ఇతరప్రాంతాలకు బదిలీచేసుకోవాలని అమెజాన్‌క్లౌడ్ కస్టమర్లను అలర్ట్ చేసింది.

## ఐఐటి, నీట్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ



### ఇంటర్, ఉన్నత విద్య అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

**విజయవాడ,ఏప్రిల్ 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఐఐటి, నీట్ ర్యాంకులే లక్ష్యంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో మంగళవారం ఇంటర్మీడియట్, ఉన్నత విద్య, స్కిల్ డెవలప్ మెంట్ శాఖల అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ప్రతి రీజియన్ పరిధిలో 4 ఏపీ రెసిడెన్షియల్, 4 కెజిబివిల్లో కోచింగ్ సెంటర్లు ఏర్పాటుచేసి, ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్ దాదాపు 70శాతానికిపైగా పూర్తయింది అని, ఈరోజు నుంచి ఇంటర్మీడియట్ అకడమిక్ క్యాలెండరు ప్రారంభమైందని, 6వతేదీ నుంచి ఫస్టియర్ అడ్మిషన్లు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. ఇంటర్మీడియట్‌లో ఎట్టి పరిస్థితుల్లో డ్రాపవుట్స్ లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ఉచిత టెక్స్ట్ బుక్స్ పంపిణీ 19నాటికి పూర్తిచేస్తామని అధికారులు తెలిపారు.

**అన్నిపాఠశాలలను త్రీస్టార్ కు చేర్చండి:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది కనీస మౌలిక సదుపాయాలు కల్పించి త్రీస్టార్ రేటింగ్ కు చేర్చాలని మంత్రి ఆదేశించారు. అన్ని స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మనబడి - మన భవిష్యత్తు కింద రూ.2,034 కోట్లు సమీకరించాలని సూచించారు. ఇప్పటికే రూ.770కోట్లతో వివిధ పనులు పురోగతిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఉపాధ్యాయులంతా లెర్నింగ్ అవుట్ కమ్స్, విద్యార్థుల ప్రవేశాలపై దృష్టి సారించాలని, విద్యాప్రమాణాల మెరుగుదలే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతగా మంత్రి పేర్కొన్నారు. పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టంచేశారు. ఇకపై రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఈ ఏడాది వయోజన విద్యలో గణనీయమైన >>2

2-4pg2exHMNWJQE.qxd:2-4pg2exHMNWJQE.qxd 1/1/02 7:03 AM Page 1





బుధవారం అసోం టీతోటల్లో కార్మికులతోపాటు ఆకులు కోస్తున్న ప్రధాని మోడీ

# టీ ఆకులు కోస్తూ.. రాగాలు తీస్తూ..

## దిబ్రూగఢ్ టీ తోటల్లో ప్రధాని మోడీ మహిళా కార్మికులతో ప్రధాని ముచ్చట్లు

**దిబ్రూగఢ్, ఏప్రిల్ 1:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బుధవారం అసోంలోని దిబ్రూగఢ్ జిల్లాలో ఒక టీ తోటను సందర్శించారు. అక్కడ ఆయన మహిళా కార్మికులతో ముచ్చటించి, అసోం టీకి ఉన్న ప్రపంచ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో తన అనుభవాన్ని పంచుకుంటూ, ప్రధానమంత్రి టీని "అసోం ఆత్మ"గా అభివర్ణించారు. అసోం టీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని అన్నారు. ఈ పర్యటనను "మరపురాని అనుభవం"గా పేర్కొన్నారు. "ప్రతి ఒక్క టీ తోట కుటుంబం కృషికి తాము చాలా గర్వపడుతున్నాము. వారి కఠోర శ్రమ, పట్టుదల అసోం గౌరవాన్ని పెంచాయి" అని ఆయన మరో పోస్ట్‌లో పేర్కొన్నారు. పర్యటనకు సంబంధించిన ఫొటోలను పంచుకుంటూ, ప్రధాని మోడీ ఇలా రాసుకొచ్చారు, "తేయాకు కోయడం అనంతరం మహిళలు తమ సంస్కృతి గురించి మాట్లాడారు, ఆ తర్వాత ఒక సెల్ఫీ కూడా తీసుకున్నారు" అని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద తేయాకు ఉత్పత్తి ప్రాంతాలలో ఒకటైన అసోం, భారతదేశ తేయాకు ఎగుమతులలో కీలక పాత్ర పోషిస్తుంది.

ఈ పరిశ్రమ లక్షలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తోంది. దిబ్రూగఢ్, టిన్సుకియా, జోర్హాట్‌తో సహా పలు జిల్లాల్లోని తేయాకు తోటలలో పనిచేసే వారిలో మహిళల వాటా గణనీయంగా ఉంది. ప్రధాని మోడీ పర్యటనను ప్రతీకాత్మకంగానూ, వ్యూహాత్మకంగానూ పరిగణిస్తున్నారు. ఇది అసోం సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగంలో తేయాకు పరిశ్రమ ప్రాముఖ్యతను నొక్కి చెబుతోంది. తేయాకు తోటల కార్మికులను ఉద్దేశించి ఆయన చేపట్టిన కార్యక్రమాలు, ఈ పరిశ్రమతో అనుబంధం కలిగిన భారీ సంఖ్యలోని ఓటర్లను విశేషంగా ఆకట్టుకునే అవకాశం ఉంది.

అభివృద్ధి, సంక్షేమ పథకాలు, అలాగే తేయాకు ఉత్పత్తితో సహా అసోంలోని కీలక రంగాలకు కేంద్రం అందిస్తున్న మద్దతుపై ప్రధానంగా దృష్టి సారిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా తన ఎన్నికల ప్రచార కార్యక్రమాలను ప్రధానమంత్రి కొనసాగించే అవకాశం ఉంది.

# అమరావతి బిల్లుకు లోక్‌సభ ఓకే

>>కీలకపాత్ర పోషించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధాని నిర్ణయం, మార్పు కేంద్రం పరిధిలోనే ఉంటుందని 2022లో సుప్రీంకోర్టు చెప్పిందని పెమ్మసాని చంద్రశేఖర్ పునరుద్ఘాటించారు.

**అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు:** అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. పార్లమెంటులో చర్చ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ అమరావతి చట్టబద్ధతకు మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. అమరావతికి తగినన్ని నిధులు అందించి ప్రపంచస్థాయి రాజధానిగా నిర్మించేలా కేంద్రం సహకరించాలని కోరారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామన్న హామీ ఇంకా పెండింగ్‌లోనే ఉందని మాణికం ఠాగూర్ అన్నారు. మిగిలిన హామీలన్నీ అమలు చేసి విభజనతో నష్టపోయిన ఏపీని ఆదుకోవాలని కోరారు. తప్పనిసరి పరిస్థితుల్లో రాజధాని ఏర్పడింది: రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు జనసేన పార్టీ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ ఎంపీ వల్లభనేని బాలశౌరి లోక్‌సభలో ప్రకటించారు. రాజధాని విషయంలో గత ప్రభుత్వం చాలా ఇబ్బందులు తెచ్చిందని గుర్తుచేసిన బాలశౌరి ప్రజల పూర్తి మద్దతున్న అమరావతిని శాశ్వత రాజధానిగా ఉంచాలని కోరారు. దేశం మొత్తం రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు మద్దతు తెలిపితే వైఎస్సార్సీపీ మాత్రం వ్యతిరేకించడం దురదృష్టకరమని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మండిపడ్డారు. అమరావతికి చట్టబద్ధత బిల్లు సందర్భంగా లోక్‌సభలో కలిశెట్టి మాట్లాడారు. వైఎస్సార్సీపీ ఎంపీలు సభ నుంచి వాకౌట్ చేసి రైతుల త్యాగాలను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసంబద్ధంగా జరిగిన విభజన వల్ల నవ్యాంధ్రప్రదేశ్‌కు తప్పనిసరి పరిస్థితుల్లో అమరావతి రాజధానిగా ఏర్పడిందని బీజేపీ ఎంపీ పురందేశ్వరి అన్నారు. అలాంటి రాజధానిని వైఎస్సార్సీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు అనిశ్చితిలోకి నెట్టేశాయని ఆక్షేపించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన బిల్లు-2014 పార్లమెంటు ఆమోదం పొందిందని పురందేశ్వరి గుర్తేచేశారు. కాబట్టి రాజధాని మార్పు విషయం కూడా పార్లమెంటు ఆమోదం పొందాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాజధాని విషయంలో మరో రాష్ట్రానికి ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు అమరావతికి చట్టబద్ధత బిల్లు చట్టరూపం దాల్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**ఇక మూడు ముక్కలాటలు సాగబోవు - బిజెపి ఎంపీ సీఎం రమేష్:** అమరావతి చట్టబద్ధత చట్టంతో ఆంధ్రప్రదేశ్‌లో ఇక మూడు ముక్కలాటలు సాగబోవని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ ఉద్ఘాటించారు. పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత బిల్లు ప్రవేశపెట్టాక చర్చలో భాగంగా ఆయన మాట్లాడారు. రాజధాని అనేది కొన్ని నిర్మాణాల సముదాయమో, ఒక నగరమో కాదని సీఎం రమేష్ అన్నారు. అమరావతి తెలుగు ప్రజల గుండె చప్పుడని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అమరావతిని నాశనం చేయడానికే పూనుకుని అదే పనిగా దుశ్చర్యలకు పాల్పడిందని ఎండగట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే 30 ఏళ్లూ ఎన్డీఏ కూటమి పాలనే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక ఎవరూ రాజధాని అమరావతిని ఇంచు కూడా కదల్చలేరని కుండబద్ధలు కొట్టారు.

**అమరావతి బిల్లుకు వైఎస్సార్సీపీ వ్యతిరేకం:** అమరావతికి వ్యతిరేకం కాదంటూనే చట్టబద్ధత బిల్లును వైఎస్సార్సీపీ వ్యతిరేకించింది. ప్రస్తుత స్థితిలో ఉన్న బిల్లును వ్యతిరేకిస్తున్నామంటూ వైఎస్సార్సీపీ ఎంపీలు లోక్‌సభ నుంచి వాకౌట్ చేశారు. అమరావతి చట్టబద్ధత బిల్లుతో ప్రజలకు ఒరిగేదేమీ లేదని ఎంపీ మిథున్‌రెడ్డి విమర్శించారు. అమరావతి పేరుతో హడావుడిగా బిల్లు తెచ్చేస్తే సరిపోదని రైతులకు ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

# అమరావతి ఇక అజరామరం

>> గా తీర్చిదిద్ది ప్రపంచ పటంలో నిలుపుతామన్నారు. అమరావతి చట్టబద్ధత బిల్లుకు సహకరించిన కేంద్రం, ప్రధాని, అమిత్‌షాకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలియజేశారు. బిల్లుకు మద్దతు పలికిన అన్ని పార్టీలకు ఏపీ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు ఈరోజు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్ట సవరణ పేరుతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం సుమారు రెండు గంటలపాటు దీనిపై చర్చ జరిగింది. టీడీపీ, బీజేపీ, జనసేన, కాంగ్రెస్, వైఎస్సార్సీపీ, సమాజ్‌వాదీ సహా పలు పార్టీల ఎంపీలు చర్చలో పాల్గొన్నారు. అనంతరం బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ స్థానంలో ఉన్న తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది. అమరావతికి చట్టబద్ధత బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టడం ఒక చరిత్ర అని సీఎం చంద్రబాబు అన్నారు. రాబోయే రోజుల్లో అమరావతిని ఎవరూ టచ్ చేయలేరంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.



బుధవారం ఒంటిమిట్టలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# రాష్ట్రంలో రామరాజ్యం స్థాపన: సిఎం చంద్రబాబు

## జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన కళ్యాణ వేదిక శ్రీరాముడు, శ్రీవారి అనుగ్రహంతో ప్రజా రాజధానిగా అమరావతి

**కడప ,ఏప్రిల్ 1 , ప్రభాతవార్త :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి సన్నిధిలో బుధవారం సాయంత్రం నిర్వహించిన శ్రీ సీతారాముల దివ్య కళ్యాణోత్సవం అనంతరం కళ్యాణ వేదిక వద్ద భక్తులను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ. శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు.జై శ్రీరామ్ నినాదాలతో ముఖ్యమంత్రి వేదికపై తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఒంటిమిట్ట శ్రీరాముడు మరియు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి అనుగ్రహంతో ఆంధ్రప్రదేశ్‌లో రామరాజ్యం స్థాపన జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఒంటిమిట్టలోని ప్రాచీన శ్రీ కోదండరామాలయాన్ని టీటీడీ ఆధీనంలోకి తీసుకుని అభివృద్ధి దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ఇటీవల పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేసే బిల్లుకు ఆమోదం లభించినట్లు వెల్లడించిన ముఖ్యమంత్రి, దేవేంద్రుడు పాలించిన దేవతల రాజధాని అమరావతి స్ఫూర్తితో ప్రజల రాజధానిని అభివృద్ధి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం శ్రీరాముడు, శ్రీవారి ఆశీస్సులు కోరినట్లు తెలిపారు.కళ్యాణ వేదిక వద్ద భారీగా తరలివచ్చిన భక్తజన సమూహం మధ్య జై శ్రీరామ్ నినాదాలు మార్మోగగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ఐఐటి, నీట్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

>> పురోగతి సాధించడం, అక్షరాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుచేయడంపై మంత్రి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విద్యా సంవత్సరంలో 24,74,638మంది వయోజన విద్యాశాఖ నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. దీంతో గతఏడాది 73శాతంగా ఉన్న అక్షరాస్యత శాతం 83శాతానికి పెరిగినట్లు చెప్పారు. వచ్చేఏడాది నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధనే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు.స్కిల్ డెవలప్ మెంట్ శాఖ ద్వారా ఇప్పటివరకు 1,95,078మందికి ఉద్యోగాలు కల్పించినట్లు ఆ శాఖ డైరక్టర్ గణేష్ కుమార్ మంత్రి లోకేష్ కు తెలిపారు. ఇప్పటివరకు తమ శాఖ ద్వారా 6.87లక్షలమందికి నైపుణ్య శిక్షణ అందించామని, ప్రస్తుతం 71,193మంది శిక్షణలో ఉన్నట్లు చెప్పారు. 26రంగాల పూర్తిస్థాయి సమాచారంతో నైపుణ్యం పోర్టల్ సిద్ధమైనట్లు చెప్పారు. నిర్మాణరంగంలో జాబ్స్ కు సంబంధించి ఈనెల 3వవారంలో 50 జాతీయ, అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో అమరావతిలో వర్క్ షాపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సిద్ధంగా ఉన్న 87వేలమంది నిర్మాణ కార్మికులకు జాయింట్ సర్టిఫికేషన్, ప్లేస్ మెంట్ పై వర్క్ షాపులో ఎంఓయులు కుదుర్చుంటామని చెప్పారు.

# కార్పొరేషన్లలో డివిజన్ల సంఖ్య పెంపు

## అనంతపురంలో 50 నుంచి 62కు పెరుగుదల

**అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో 13 కార్పొరేషన్లలో డివిజన్ల సంఖ్యను పెంచుతూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మున్సిపల్ కమిషనరేట్ డైరెక్టరేట్ ఉత్తర్వులు జారీ చేశారు. వచ్చే శాసనసభ, లోక్ సభ ఎన్నికల నాటికి నియోజకవర్గాల పున:విభజన జరపాలని, ఆ మేరకు అసెంబ్లీ సీట్లు, లోక్ సభ సీట్లను 50 శాతానికి పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడంతో రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాల మార్పులు, చేర్పులపై చర్చ బలంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో కార్పొరేషన్లలో కూడా డివిజన్ల సంఖ్యను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో రాజకీయ వర్గాల్లో ఏప డివిజన్ ఎంత వరకు వస్తుందో అన్నది, ఎవరు పోటీ చేస్తారన్నది ప్రజల్లో చర్చ సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన ప్రకారం రాష్ట్రంలోని ఆయా కార్పొరేషన్లలో ఇప్పుడున్న డివిజన్లు, పెంచిన డివిజన్ల సంఖ్య వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం కార్పొరేషన్‌లో ఇప్పటి వరకు 50 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 62కు పెంచారు. కర్నూలు కార్పొరేషన్‌లో ఇప్పటి వరకు 52 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 68కి చేశారు. తిరుపతి కార్పొరేషన్‌లో ఇప్పటి వరకు 50 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 66కు పెంచారు. కడప కార్పొరేషన్‌లో ఇప్పుడు 50 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 66కు పెంచారు. చిత్తూరు కార్పొరేషన్‌లో ఇప్పుడు 50 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 60కు పెంచారు. నెల్లూరు కార్పొరేషన్‌లో ఇప్పుడు 54 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 72కు పెంచారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జివిఎంసి) ఇప్పుడు 98 డివిజన్‌లు ఉంటే ఆ సంఖ్యను 120కి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విజయవాడ కార్పొరేషన్‌లో ఇప్పుడు 64 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 86కుపెంచారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇప్పుడు 57 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 76కు పెంచారు. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇప్పుడు 50 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 62కు పెంచారు.

ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇప్పటి వరకు 50 డివిజన్లు ఉంటే ప్రస్తుతం 62కు పెంచారు. విజయనగరంమున్సిపల కార్పొరేషన్‌లో ఇప్పటి వరకు 50 డివిజన్లు ఉంటే 62కు పెంచారు. మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇప్పటి వరకు 50 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 60కి పెంచారు. ఈ విధంగా మున్సిపల్ కార్పొరేషన్‌లో డివిజన్ల సంఖ్యను పెంచడంతో ఏ డివిజన్ ఎంత వరకు వస్తుంది, ఏ డివిజన్‌లో ఎన్నిఓట్లు ఉంటాయి, ఆయా కొత్త డివిజన్లకు సరిహద్దులు ఏంటి, ఆ కొత్త డివిజన్‌లో ఏఏ కాలనీలు వస్తాయి అన్నది ఎటు చూసినా చర్చ జరుగుతోంది.

# 'మావిగన్' రాజధాని!

>> రా అంటూ జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు 2014 నుంచి 2026 వరకు ఈ 12 ఏళ్లలో అమరావతిలో మనస్ఫూర్తిగా లేరన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ కుటుంబాలు హైదరాబాద్‌లో ఉంటున్నాయని.. వీరు హైదరాబాద్‌కు షటిల్ సర్వీసు చేస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. మంత్రి లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అమరావతిలో నాలుగురోజులు కూడా ఉండటంలేదన్నారు. అమరావతిలో 10వేల ఎకరాల్లో బెస్ట్ కేపిటల్ అని చెప్పారని.. ఇప్పుడు మున్సిపాల్టీగానే మిగిలి పోతుందని ఎందుకు అంటున్నారంటూ ప్రశ్నించారు. అమరావతిపై తీర్మానం పేరుతో చంద్రబాబు అసెంబ్లీలో కొత్త డ్రామా ఆడారన్న జగన్.. అసెంబ్లీని జగన్‌ను, వైఎస్సార్సీపీ దుమ్మెత్తి పోయడానికి వాడుకున్నారన్నారు. అమరావతి విషయంలో చంద్రబాబు అవినీతి బయటపెడతారనే శాసనమండలి సమావేశం నిర్వహించలేదన్నారు ఏ చట్టాన్నైనా చట్టసభలు తయారు చేయగలవు.. ఆ చట్టాలను చట్టసభలు సవరించగలవు. కానీ ప్రజలను మభ్యపెట్టేలా చంద్రబాబు మాట్లాడుతూ బిల్డప్ ఇస్తున్నారు.. అవినీతి నుంచి డైవర్ట్ చేయడానికే ఈ డ్రామాలు. అమరావతి పేరుతో ముందు 50వేలకుపైగా ఎకరాలు తీసుకుని ఏం చేశారు.. ఇప్పుడు మళ్లీ మరో 50వేల ఎకరాలని ఎందుకు అంటున్నారు. ఉన్నట్టుండి మాస్టర్ ప్లాన్‌ను ఎందుకు మారుస్తున్నారు?. రాజధాని పేరిట చేస్తున్న దోపిడీ నుంచి పక్కదోవ పట్టించడానికే అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించారు. రాజధాని పేరిట పట్టపగలు దోపిడీ చేస్తున్నారు.. లక్ష ఎకరాల అమరావతిలో ఇంతవరకూ కట్టింది ఏం? నిజంగా అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అయ్యిందా?.. రూ.2 లక్షల కోట్లు ఎక్కడి నుంచి వస్తాయి?ఖి అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు వైఎస్ జగన్.

# కల్యాణం..కమనీయం

>> మంత్రికి ఒంటిమిట్ట హెలిపాడ్ వద్ద ఘన స్వాగతం లభించింది.రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి,జెఈఓ శరత్,జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు,ముఖ్యమంత్రికి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.టిటిడి అతిథి గృహమునకు చేరుకున్న ముఖ్యమంత్రికి టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడు, టిటిడి బోర్డు సభ్యులు స్వాగతం పలికారు.అనంతరం 6.20కిసీఎం సీతారాముల దర్శనం కోసం ఆలయానికి చేరుకొన్నారు.వేదపండితులు సీఎం చంద్రబాబు, సతీమణి భువనేశ్వరికి ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు.ఆలయ రంగ మండపంలో ఆలయ అర్చక స్వాములు వేద ఆశీర్వచనం,ప్రసాదం,శ్రీరామ చిత్ర పటం అందజేశారు.శోభా యాత్ర రామనామ స్మరణతో ఆద్యంతం భక్తి పారవశ్యంతో భక్తులు పాల్గొన్నారు. కళ్యాణ వేదికపై రాత్రి 6.30 గంటలకు కళ్యాణ క్రతువుకు టిటిడి వేదపండితులు రాజేష్ బట్టర్ శ్రీకారం చుట్టారు.గణపతి పూజతో ప్రారంభమై,విశ్వక్షేణ పూజ నిర్వహించారు పుణ్యాహవచనంతో వేదికను శుద్ధి చేసేందుకు పూజ నిర్వహించారు.7.08నిమిషాలకు సీఎం దంపతులుస్వామికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.స్వామికి యజ్ఞోపవీతం వేద మంత్రాలతో సమర్పించారు.టిటిడి శ్రీరామచంద్ర ప్రభుకు స్వర్ణ కంకణాన్నిఅలంకరించారు. అనంతరం వేదపండితులు మహా సంకల్పంను కల్యాణానికి వచ్చిన లక్షలాది భక్తులతో చేయించారు.అనంతరం సావధాన ..శుభముహూర్తే శుభలగ్నే సావధాన..లక్ష్మీ నారాయణ. సావధాన అంటూ వేద పండితులు రాత్రి 8.10కు సీతమ్మ మెడలో శ్రీరామచంద్ర ప్రభు మాంగల్య ధారణ చేశారు. కళ్యాణోత్సవం సీఎం తో పాటు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, పలువురు శాసన సభ్యులు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశైలం డ్యామ్ ను సందర్శించిన సేఫ్టీ అథారిటీ బృందం

**శ్రీశైలం ప్రాజెక్టు ఏప్రిల్ 1ప్రభాతవార్త:** శ్రీశైలం జలాశయాన్ని బుధవారం నాడు కేంద్ర డ్యాం సేఫ్టీ అథారిటీ బృందం సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వీరి పరిశీలన రెండు రోజులపాటు కొనసాగనున్నది. వీరికి జలాశయం సి. ఈ. కబీర్ భాష సాదర స్వాగతం పలికారు.జలాశయం వ్యూ పాయింట్ వద్ద ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. డ్యాం స్థితిగతులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బృందం కు అధికారులు వివరించారు. పరిశీలనలో చైర్ పర్సన్ డ్యామ్ ఎక్స్పర్ట్ డీ.కే. శర్మ ఆధ్వర్యంలో కుల్భాన్ రాజ్ ఆగ్రో మెకానికల్ ఎక్స్పర్ట్ ,పీ.కే.శివరాజన్ డ్యామ్ ఎక్స్పర్ట్ మెంబర్, జే.ఎం.గౌతం జియాలజీ ఎక్స్పర్ట్ సభ్యులు ఉన్నారు. తదుపరి జలాశయం వద్దకు చేరుకొని గ్యాలరీ, క్రస్ట్ గేట్లు, అప్రోచ్ రోడ్,సిలిండర్లు, తదితర వాటి గురించి అధికారులు పూర్తిగా వివరించారు. ఈ బృందం పరిశీలన నేడు కూడా జరగనున్నది.పరిశీలన నివేదిక బృందం ప్రభుత్వంకు నివేదిక అందజేయనున్నారు.

## అమరావతి చట్టబద్ధత బిల్లుకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మద్దతు

**విజయవాడ ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీతత్వంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభలో ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ విభజన జరిగి పదేళ్లవుతున్నా ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకపోవడం దురదృష్టకరమన్నారు. అమరావతి రాజధానిగా ఎంతో అభివృద్ధి చెందాలని కిషన్‌రెడ్డి ఆకాంక్షించారు. కాంగ్రెస్ ఆర్ఆర్ ట్యాక్స్‌తో తెలంగాణను దోచుకుంటోందని ఆరోపించారు. ఏపీలో 8విమానాశ్రయాలు ఉంటే తెలంగాణలో ఒకటే ఉందన్నారు. ఎయిర్‌పోర్టుల విషయంలో ప్రభుత్వాలు తెలంగాణను నిర్లక్ష్యం చేశాయన్నారు.

## పంచాయతీరాజ్ శాఖకు అవార్డులపై సిఎం చంద్రబాబు అభినందనలు

**విజయవాడ, ఏప్రిల్1 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ స్థాయి అవార్డులు సాధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధి అని బలంగా విశ్వసించే ప్రభుత్వంగా పల్లెల్లో వెలుగులు నింపుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. సుపరిపాలన, పేదరిక నిర్మూలన జీవనోపాధి, మౌలిక సదుపాయాలు ఉత్తమ మండలం, మహిళాస్నేహపూర్వక పంచాయతీ వంటి ఐదు అంశాల్లో వచ్చిన అవార్డులు 21 నెలల సుపరిపాలనకు అద్దం పడుతున్నాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అత్యుత్తమ విధానాలు, సంస్కరణలతో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖను ముందుకు నడిపిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి ఆ శాఖ అధికారులకు ఉద్యోగులకు సీఎం అభినందనలు తెలిపారు. గ్రామస్వరాజ్య స్థాపనలో మరెన్నో విజయాలు అందుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# రాష్ట్ర ప్రజల ఆశ, సంకల్పం

>> చేసిన రైతులకు నా ప్రగాఢ గౌరవాన్ని, కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను' అని పేర్కొన్నారు. అదే సమయంలో, అమరావతికి బలమైన పునాది వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వాన్ని మనస్ఫూర్తిగా కొనియాడారు. ఈ బృహత్ కార్యం వాస్తవరూపం దాల్చడానికి నిరంతరం మద్దతుగా నిలుస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ఎన్డీయే ప్రభుత్వానికి పవన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వ తిరోగమన, ఏకపక్ష నిర్ణయాల వల్ల రాష్ట్రం తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొందని పవన్ విమర్శించారు. రైతుల పోరాటాలు, మహిళల ఆవేదన, యువత భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితి వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ రాష్ట్ర ప్రజలు అసాధారణమైన ధైర్యాన్ని, స్పష్టతను ప్రదర్శించారని కొనియాడారు. స్థిరమైన ఎన్డీయే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా ప్రజలు అభివృద్ధికి, సుస్థిరతకు పట్టం కట్టారని అన్నారు. పార్లమెంటు ఆమోదంతో రాష్ట్ర ప్రజల్లోనే కాకుండా, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారు ల్లోనూ బలమైన, పునరుత్తేజంతో కూడిన విశ్వాసం ఏర్పడిందని పవన్ అభిప్రాయపడ్డారు. అమరావతి కేవలం రాజధానిగానే కాకుండా, రాష్ట్ర ప్రజల ఆశ, సంకల్పం, సమష్టి కృషికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్, ప్రధాని మోదీ ఆవిష్కరించిన వికసిత భారత్ లక్ష్యాల సాధనలో అమరావతి కీలకపాత్ర పోషిస్తుందని ఆయన దృఢ విశ్వాసం వ్యక్తం చేశారు.

# 5కోట్ల ప్రజల ఆకాంక్ష ఇది

>> ప్రజల విజయం. ఇది రైతులు త్యాగాలకు దక్కిన దైవాశీస్సులు, శాంతియుత పోరాటానికి దక్కిన ఫలితం. కోట్లాది ప్రజలు కోరికను గౌరవించిన కేంద్రం ఆంధ్రుల ఆత్మగౌరవ రాజధానిగా చరిత్ర-సంస్కృతికి అలవాలమైన అమరావతిని నిలిపింది. అమరావతి చట్టబద్దత బిల్లుపై పార్లమెంట్‌లో జరిగిన చర్చ మొత్తం టీవిలో చూశాను.ఉత్కంఠ రేపింది.అమరావతి చరిత్ర-సంస్కృతి,ఆవశ్యకత సభ్యులు వివరిస్తుంటే ఒక ఆంధ్రుడిగా రోమాలు నిక్కబొడుచుకున్నాయి.కేంద్రప్రభుత్వం,దేశంలోని వివిధ పార్టీలు నిలవడం 5కోట్ల ఆంధ్ర ప్రజల ఆకాంక్షకు అద్దం పట్టింది.లోక్ సభ వేదికగా అమరావతి గొప్పతనం దేశమంతటికి మరోసారి పరిచయమైంది.

దేశ రాజధాని ఢిల్లీలో ప్రజాస్వామ్య దేవాలయం పార్లమెంట్‌లో చరిత్ర సృష్టించిన అమరావతి చట్టబద్దత బిల్లు చర్చలో పాల్గొనకుండా వైసీపీ సభ్యులు వాకౌట్ చేయడం వారి ద్రోహబుద్ధికి నిదర్శనం,జగన్ ఎన్ని జన్మలెత్తినా అమరావతిలో ఒక్క ఇటుకను తాకలేడు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధినీ ఆపలేడు.నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ శాశ్వతం,నా రాజధాని అమరావతి అజరామరం.

# అంగుళమైనా ఇక కదల్చలేరు

>> లోని ప్రజా ప్రతినిధులు, అధికారులు అంతా పేదల సేవలో ఉంటున్నామని తెలిపారు. ప్రతి నెల రూ.2,750 కోట్లను పెన్షన్ల కోసం వ్యయం చేస్తున్న ప్రభుత్వం ఏపీనే అని సీఎం వివరించారు. పొరుగున తమిళనాడులో కేవలం రూ.1000 మాత్రమే పెన్షన్ ఇస్తున్నారని అన్నారు. ప్రజలపై ఉన్న అభిమానంతోనే పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాల్ని చేయగలుగుతున్నామని సీఎం వివరించారు. గత ఏడాది జూన్‌లో తల్లికి వందనం కింద ఆర్థిక సహకారం అందించామని, ఈ ఏడాది జూన్‌లోనూ తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని తెలిపారు. దీపం 2.0 కింద ఏడాదికి3 ఉచిత సిలిండర్లను ఇస్తున్నామని, త్వరలోనే ప్రతి ఇంటికి పైపు ద్వారా గ్యాస్ అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివ రించారు. దీని కోసం ఏడాదికి రూ.2400 సబ్సిడీని కూడా వినియోగదారుల ఖాతాల్లో వేస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం అడ్వాన్స్‌గా రూ.1300 కోట్లును ఇచ్చిందని గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ 4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. 25 వేల కుటుంబాల్ని దత్తత తీసుకునేందుకు అదానీ ట్రస్టు కూడా ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి వివరించారు.

## వారం - వర్జ్యం

02-04-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, రేవతి కార్తె
○పౌర్ణమి ఉ.7.42
హస్త సా.5.41
వర్జ్యం : రా.2.16-తె.4.00
దు.ఉ.10.07-ఉ.10.56, 2)మ.3.03-మ.3.52
శుభసమయం: ఉ.5.30-6.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** సువర్ణాభరణముల భద్రత విషయంలో జాగ్రత్తలు అవసరం. బంధువుల కలయికతో ఆనందం కల్గుతుంది.

**వృషభం:** విదేశీయాన ప్రయత్నాలకు సాంకేతిక పరమైన చిక్కులు సంభవించవచ్చును. స్థలాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:**మీరు ఓర్పుగా కష్టించి తగిన ఫలితాలు పొందుతారు. సంఘంలో పెద్ద మనుషులతో పరిచయాలు కలుగుతాయి.

**కర్కాటకం:**మిత్రవర్గం వారికి కొన్ని కష్టాలు కలిగినప్పుడు మీరు ఆదుకోగలుగుతారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**సింహం:**దీర్ఘకాలిక పొదుపు పెట్టుబడులు కార్యక్రమాలు ప్రారంభిస్తారు. వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**కన్య :**పిల్లల చదువు మీద శ్రద్ధ చూపించి తగిన ఫలితాలు పొందుతారు. క్రీడల యందు ఆసక్తి కలిగిఉంటారు.

**తుల :** ఎంతో సాధించాలన్న మీ తపన పూర్తి స్థాయిలో కాకపోయినా కొంతమేరకు సఫలీకృతమవుతుంది. వస్త్రలాభం.

**వృశ్చికం:**మానసికోల్లాసం కలిగిఉంటారు. గడియారంతో సమానంగా పరుగుపెడతారు. కాలానికి ప్రాముఖ్యత నిస్తారు.

**ధనుస్సు:** పెండింగ్ పనులు పూర్తి చేయడానికి నూతన ప్రణాళికలను అమలు పరుస్తారు. అందువల్ల లాభపడగలుగుతారు.

**మకరం:**అవుతాయో! కావో! అని అనుమానంతో మొదలుపెట్టిన పనులే ఈరోజు విజయవంతంగా పూర్తవుతాయి.

**కుంభం:**సంస్థలో మీరు ఆశించిన మార్పులను సాధించగలుగుతారు. జీవిత భాగస్వామితో విభేదాలు ఏర్పడతాయి.

**మీనం :** రూఢీగా అవుతాయనుకున్న పనులు సాంకేతిక కారణాలవలన వాయిదా పడతాయి. మీ శ్రమ మాత్రమే కనబడుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలి, హైదరాబాద్

02-04Pg3exHMNWJQEKL.qxd:02-04Pg3exHMNWJQEKL.qxd 1/1/02 7:06 AM Page 1





# భవిష్యత్‌పై నమ్మకం పెంచిన అమరావతి బిల్లు

## - కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తి చట్టబద్ధత కల్పిస్తూ లోక్ సభ బిల్లుకు ఆమోదం తెలపడం ఆనందంగా ఉందని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. రాజధాని విషయంలో నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ అవమానాలకు ముగింపు పలుకుతూ బలమైన భవిష్యత్‌కు అవకాశం ఇచ్చేలా తాజా బిల్లు లబ్ధి చేకూర్చుతుందని అన్నారు. చరిత్రలో నిలచిపోయే బిల్లు లోక్ సభలో ఆమోదం పొందడంలో రాజధాని కోసం పోరాటం చేసిన ప్రతీ ఒక్కరి శ్రమకు ఫలితం లభిచినట్లు అయిందని వారందరికీ ఈ విజయం అంకితం ఇస్తున్నట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపేలా పూర్తి తోడ్పాటు అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకు, హోంమంత్రి అమిత్ షాకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంకోవైపు చరిత్రలో నిలచే బిల్లుకు పూర్తి స్థాయి మద్దతు ఇవ్వకుండా వైసిపి పార్లమెంట్ సభ్యులు వాకౌట్ చెయ్యడం వారి విధ్వంస వైఖరిని మరోసారి స్పష్టం చేసిందని ఎద్దేవా చేశారు. ప్రపంచ స్థాయి నగరాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్మిస్తుంటే అమరావతిని ఓ స్మాంగా జగన్మోహన్‌రెడ్డి అభివర్ణించడం ఆయన అజ్ఞానాన్ని, రైతులపై ఉన్న అసూయను స్పష్టం చేస్తోందని స్పష్టం చేశారు. ఎవరెన్ని ఆరోపణలు చేసినా నిజాలు తెలిసిన ప్రజలు కూటమితో కలిసి అభివృద్ధి వైపు నడవడానికే మొగ్గు చూపుతున్నారని రామ్మోహన్ నాయుడు అన్నారు. లోక్ సభ మద్దతుతో మరింత వేగంగా ప్రపంచ స్థాయి రాజధాని అమరావతి త్వరలోనే రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి రానుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# ఎపికి ప్రత్యేక హోదాపై మాట్లాడని తెలుగు ఎంపిలు :

## రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయవాడ,ఏప్రిల్ 1,ప్రభాతవార్త ప్రతినిధి:** పార్లమెంటులో ఏపీకి ప్రత్యేక హోదాపై ఒక్క తెలుగు ఎంపీ మాట్లాడక పోవడం దౌర్భాగ్యమని ఆంధ్రప్రదేశ్ ఎంపీలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి జీవన్మరణ సమస్య అయిన ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనలో ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని, వారు ప్రధాని మోదీ చేతిలో కీలుబొమ్మలుగా, బీజేపీకి బానిసలుగా మారారని ఆమె తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజ నాలను గాలికొదిలి, స్వలాభం కోసం పనిచేస్తున్న ఎంపీలంతా తమ పదవులకు తక్షణమే రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఇవాళ లోక్ సభలో అమరావతి చట్టబద్ధత బిల్లును కేంద్రం ప్రవేశపెట్టారు.దీనిపై జరిగిన చర్చలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణికం ఠాగూర్ ప్రసంగించారు. ఈ నేపథ్యంలోనే, తెలుగు ఎంపీలపై షర్మిల విరుచుకుపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. పార్లమెంట్ వేదికగా ఏపీ విభజన హామీల గురించి గళం విప్పిన మాణికం ఠాగూర్‌కు రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొ న్నారు. అయితే, ఆయన మాట్లాడుతున్నప్పుడు రాష్ట్రం నుంచి గెలిచిన ఒక్క ఎంపీ కూడా మద్దతుగా నిలబడకపోవడం తెలుగుగడ్డ చేసు కున్న దౌర్భాగ్యమని మండిపడ్డారు. "మన ఎంపీలకు స్వలాభం మిన్న, రాష్ట్ర ప్రయోజనాలు సున్నా. పేరుకు మాత్రమే వేర్వేరు పార్టీల ఎంపీ లు, కానీ అందరూ మోదీకి భజనపరులే. బీజేపీ బిల్లులకు గొర్రెల్లా తలలూపడం తప్ప, 11 ఏళ్ల గడుస్తున్నా హోదా ఏమైందని అడిగే దమ్ము ఒక్కరికీ లేదు" అని షర్మిల ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41 మీటర్లకే పరి మితం చేస్తామని లిఖితపూర్వకంగా చెబుతున్నా, రాజధాని అమరావతి నిర్మాణానికి సాయం చేయలేమని స్పష్టం చేస్తున్నా ఎంపీలు నోరు మెదపడం లేదని ఆమె విమర్శించారు. ఇప్పటివరకు విభజన హామీలలో 5 శాతం కూడా అమలు కాలేదని, అయినా మన ఎంపీలు మౌనం వహిస్తూ ఖిగుడ్డి గుర్రాలకు పళ్ల తోముతున్నార నిఖి ఘాటుగా వ్యాఖ్యానించారు. "2014లోనే విభజన హామీల విలువ 5 లక్షల కోట్లు. అది మన చేతిలో ఉన్న చెక్కు లాంటిది. కానీ మన ఎంపీల అసమర్థత వల్లే దాన్ని ఎన్‌క్యాష్ చేసుకోలేకపోతున్నాం. తెలుగువారి ఆత్మగౌర వాన్ని, పౌరుషాన్ని ప్రధాని మోదీ కాళ్ల దగ్గర తాకట్టుపెట్టారు. రాష్ట్రానికి అన్యాయం జరుగు తున్నా ప్రశ్నించే ధైర్యం లేదు.

# అమరావతికి చట్టబద్ధత ఒక మైలురాయి!

- కూటమికి వేసిన ఒక్క ఓటుతో రాష్ట్రానికి వందల లాభాలు - రాజధానితో మూడు ముక్కలాట ఆడిన జగన్
- వైసిపి నెవర్ అగైన్ అనేది అందరూ గుర్తుంచుకోవాలి - ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



ఉరవకొండ మండలం లత్తవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తున్న మంత్రి పయ్యావుల

**ఉరవకొండ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధత కల్పిస్తుండటం అనేది ఒక మైలురాయి అని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం లత్తవరం గ్రామంలో బుధవారం మంత్రి లబ్దిదారుల ఇంటివద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కూటమికి వేసిన ఒక్క ఓటువల్ల రాష్ట్రానికి వందల లాభాలు చేకూరాయని ప్రతి కుటుంబానికి సంక్షేమం అందిస్తోందని అనడానికి అమరావతి రాజధాని మరో మైలురాయిగా నిలుస్తోందన్నారు. వేసిన ఒక్క ఓటు అమరావతికి వేల కోట్ల సహాయాన్ని కేంద్రం అందించిందని, ఒక్క ఓటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించిందని, ఒక్క ఓటు విశాఖ ఉక్కు కాపాడిందని, ఒక్క ఓటు రైల్వే లైన్లకు 70వేల కోట్ల పెట్టుబడి ఇచ్చిందని, 70వేల కోట్లతో మరో జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభించిందని, గూగుల్ ప్రాజెక్టులు రావడానికి, ప్రజలు వేసిన ఒక్క ఓటుకి కూటమి ప్రభుత్వం న్యాయం చేసే దిశగా ముందుకు సాగుతోందన్నారు. మరో మైలురాయి అమరావతిని చట్టబద్ధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధానిగా కేంద్రంలో, పార్లమెంటులో చట్టం రూపంలో తీసుకువస్తుండటం అనేది ప్రజలు వేసిన ఓటుకి మరో ముందడుగు, మరొక నమ్మకాన్ని కలిగించే దిశగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంగా అందరూ గుర్తించాలని కోరారు. మూడు రాజధానుల పేరుతో ప్రజల జీవితాలతో మూడు ముక్కలాడిన జగన్మోహన్‌రెడ్డి ఒకవైపు అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచే అభివృద్ధి మీద దృష్టి పెట్టి శాశ్వతంగా ఉండేలా అమరావతి అంటే అది ఒక రాజధాని కాదని, రాష్ట్రంలో చదువుకొంటున్న ప్రతి యువకుడికి ఒక ఉద్యోగ, ఉపాధి కల్పించే అవకాశం అని, ప్రతి ఒక్కరికి ఆదాయాన్ని ఉత్పత్తి చేసేటువంటి స్థానం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్షిస్తున్నారన్నారు. ప్రజల అశలు, ఆకాంక్షలకు పార్లమెంటులో అమరావతి రాజధాని అని చట్టం జరగబోతున్నందుకు ప్రతి ఆంధ్రుడు గర్వపడాలన్నారు. దానికి కృషి చేసినటువంటి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్‌ను ప్రతి ఆంధ్రుడు రుణపడి ఉండాలన్నారు. మరొకసారి మోసపోకుండా ఉండేందుకు చట్టం రూపంలో తీసుకురావడం జరుగుతోందని తెలిపారు. 9 సార్లు మాట మార్చినటువంటి ఆనాటి ముఖ్యమ ంత్రి జగన్మోహన్‌రెడ్డి 30వేల ఎకరాలుండాలని, రాష్ట్రానికి నడిబొడ్డులో ఉండాలని, ఇది గ్రోత్ ఇంజన్ ఇన్‌కమ్ జనరేట్ చేసే స్థాయి ఉండాలన్నారని అయితే రాజధాని అమరావతికి నడిబొడ్డులో పెడితే మాత్ర ం కుదరదు 3 రాజధానులు పెట్టండంటారని నాలుక మడతేయడం ఆయనకు వచ్చినట్లుగా బహుష ఎదరికీ రావని మనసులో విషయం పెట్టుకొని బయటకు మాత్రం మేము కాదని చెబితే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. పార్లమెంటులో చట్టబద్ధతపై జరిగిన చర్చలో వైసీపీ వాకౌట్ చేయడంబట్టి చూస్తే జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి రాజధానిని కోరుకొంటున్నాడా లేక రాజధాని లేకుండా ప్రజలను నవ్వులపాలు చేయాలని కోరుకొంటున్నాడా అన్నది ప్రజలు గమనించాలన్నారు. వైసీపీ ఈ సమాజానికి హానికరమని వైసీపీ నెవర్ అగేన్ అనేది ప్రతి ఆంధ్రుడు గుర్తుకోవాలని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# మన్యం యువకుడి సత్తా.. కోటి ప్యాకేజీతో గూగుల్ కొలువు



**పాలకొండ, (పార్వతీపురం మన్యం జిల్లా), ఏప్రిల్ 1 ప్రభాతవార్త** మండలానికి చెందిన సాధారణ కుటుంబంలో పుట్టి తెలుగు మీడియంలో చదివిన ఓ యువకుడు తన ప్రతిభతో అద్భుతాన్ని సృష్టించాడు. టెక్నాలజీలో వస్తున్న సరికొత్త మార్పులను అందిపుచ్చుకొని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ ఏఐలో నైపుణ్యం సాధించి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ గూగుల్‌లో రూ.కోటి వార్షిక ప్యాకేజీతో ఉద్యోగం సంపాదించాడు. వివరాల్లోకెళ్తే పార్వతీపురం మన్యం జిల్లాకు పాలకొండ పడమట గ్రామానికి చెందిన బొద్దాన సంతోష్ సాధించిన ఈ ఘనత మన్యం జిల్లా పూర్తి దాయకముగా నిలుస్తుందండములో సంకోచం లేదు. ఇంతవరకు పాలకొండ నుంచి కోటి రూపాయలు కొలువు సాధించిన ఘనత సంతోషికే దక్కుతుందని గ్రామస్తులు అభినందిస్తున్నారు. కళ్యాణ్ ప్రసాద్ పార్వతీ దంపతుల కుమారుడు సంతోష్ తండ్రి స్థానికంగా ఓ చిన్న చిరు దుకాణం నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. సంతోష్ పదవ తరగతి ఇంటర్మీడియట్ వరకు తెలుగు మీడియం లోనే విద్యను అభ్యసించారు. ఇంజనీరింగ్ విద్య 2015లో రాజాం జీఎంఆర్ లో బీటెక్ పూర్తి చేశారు క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా తొలి ఉద్యోగం సాధించారు. అంతరం ఎస్బిఐలో డేటా సైంటిస్ట్ విభాగంలో డిప్యూటీ మేనేజర్‌గా పని చేశారు. ఉన్నత శిఖరాలను చేరాలన్న తపనతో చేస్తున్న ఉద్యోగాలను విడిచిపెట్టి రీసెర్చ్ రంగం వైపు అడుగు ముందుకు వేశారు.

ప్రముఖ బోసచ్ కంపెనీ రీసెర్చ్ విభాగంలో చేరి జర్మనీ స్విట్జర్లాండ్ వంటి దేశాలలో పలు ప్రాజెక్టులపై ప్రజెంట్ స్టేషన్లో ఇచ్చి ది బెస్ట్ అవార్డును కూడా గెలుచుకున్నారు. ఈ గ్యాప్ లో ఎంటెక్ డేటా సైంటిస్ట్ పూర్తి చేసి ఏ ఐ కు సంబంధించిన పలు సర్టిఫికేషన్ కోర్సులు కూడా పూర్తి చేశారు. ప్రగతిని చూసిన మైక్రోసాఫ్ట్ ఏటీయూ నుంచి బెస్ట్ ఆఫర్ సంతోష్ కు వచ్చింది కానీ దాని కాదనుకొని గూగుల్ వైఫ్ దృష్టి సారించారు. గూగుల్ నిర్వహించిన పది రౌండ్ల కఠినమైన ఇంటర్వ్యూ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి రూ. కోటి వార్షిక ప్యాకేజీతో సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీరుగా గూగుల్ ఏఐ ఎంఎల్ విభాగము లో ఎంపికయ్యారు. అన్నమయ్య జిల్లాకు చెందిన అదునుకోట యశ్వంత్ కూడా కాలిఫోర్నియాకు చెందిన కంపెనీలో రూ 2.5 కోట్ల వార్షిక ప్యాకెట్ తో ఉద్యోగం సంపాదించిన విషయం తెలిసిందే.



## పదోన్నతి పొందిన పోలీస్ అధికారులు నిజాయతీ, కర్తవ్య నిబద్ధతతో సేవలు అందించాలి: డిజిపి హారీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ,ఏప్రిల్1,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగంలో పదోన్నతి పొందిన పోలీసు అధికారులు నిజాయతీ, కర్తవ్య నిబద్ధతతో సేవలు అందించాలని డిజిపి హారీష్‌కుమార్ గుప్తా సూచించారు. ఉద్యోగోన్నతి.. వీరి కృషికి గుర్తింపుగా మాత్రమే కాకుండా, మరింత బాధ్యతాయుతంగా పనిచేసే అవకాశమని పేర్కొన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖలో పదోన్నతిని పొందిన ఎపిఎస్‌పి సిబ్బందిని మంగళగిరి పోలీసు ప్రధాన కార్యాలయంలో డిజిపి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బెటాలియన్ ఐజి బి రాజకుమారి నేతృత్వంలో సుమారు 300 మంది ఎఆర్ ఎస్‌ఐలు వీరిలో ఉన్నారు. ఇటీవల ప్రభుత్వం హెడ్ కానిస్టేబుళ్లగా ఉన్న 300 మంది సిబ్బందికి ఎఆర్ ఎస్‌ఐలుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2014619 కాలంలో ప్రారంభమైన ఉద్యోగోన్నతుల ప్రక్రియ సాంకేతిక కారణాలు, ఎన్నికల నియమావళి కారణంగా నిలిచిపోయినప్పటికీ, ఇప్పుడు వాటిని పూర్తి చేసినట్లు అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో ఉద్యోగోన్నతులు రావడం అరుదైన విషయమని డిజిపి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళగిరి పోలీసు ప్రధాన కార్యాలయంలో గార్డుల కోసం నూతనంగా నిర్మించిన సెరిమోనియల్ గార్డ్ రూమ్‌ను ఆయన ప్రారంభించారు.

## చల్లపల్లి ఘటనలో గాయపడిన పోలీసు సిబ్బందితో ఫోన్లో మాట్లాడిన మంత్రి అనిత

**విజయవాడ,ఏప్రిల్1,ప్రభాతవార్తప్రతినిధి:** చల్లపల్లి పోలీసుస్టేషన్‌లో జరిగిన పేలుడు ఘటనలో గాయపడిన పోలీసు సిబ్బందితో మంత్రి అనిత ఫోన్ లో మాట్లాడారు. ప్రస్తుతం మంగళగిరిలోని ఎన్‌ఆర్‌ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులతో మంత్రి ఈరోజు ఫోన్ ద్వారా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనకాపల్లి జిల్లా పర్యటనలో ఉన్న నేపథ్యంలో, మంత్రి ఆదేశాల మేరకు వీఙదీ అనిల్ పులిపాటి ఆసుపత్రికి వెళ్లి బాధితులను ప్రత్యక్షంగా పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులకు ధైర్యం చెప్పి, ప్రభుత్వం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన పోలీసు సిబ్బందికి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను మంత్రి ఆదేశించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షి స్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించి, అవసరమైన సహాయం అందించడానికి కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

## గాజువాకలో ఎల్ఐసి ఏజెంట్‌పై యాసిడ్ దాడి సిసిటివిలో రికార్డు

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త) విశాఖపట్నం** నగరంలోని గాజువాక పరిధి అక్కిరెడ్డిపాలెం మల్లమ్మగుడి సమీపంలో ఎల్ఐసీ ఏజెంట్‌పై జరిగిన యాసిడ్ దాడి కలకలం రేపింది. రాత్రి సమయంలో ఇంటి బయట కూర్చున్న వెంకట అప్పారావు అనే ఎల్ఐసీ ఏజెంట్‌పై మాస్క్ ధరించిన గుర్తుతెలియని వ్యక్తి ఒక్కసారిగా వచ్చి యాసిడ్ చల్లి పరారైన ఘటన చోటుచేసుకుంది. దాడి వల్ల ముఖం, మెడ భాగాల్లో గాయాల పాలైన వెంకట అప్పారావును కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ఆర్‌కే ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాల్లో నిందితుడు నేరుగా బాధితుడి వద్దకు చేరుకుని చేతిలో తెచ్చుకున్న ద్రవాన్ని ముఖంపై చల్లి పరుగెత్తుకుంటూ వెళ్లిన దృశ్యాలు స్పష్టంగా నమోదయ్యాయి. దాడి జరిగే ముందు కొద్దిసేపు పరిసరాలను గమనించినట్లు కూడా వీడియోలో కనిపించినట్లు సమాచారం. బాధితుడి ఫిర్యాదు మేరకు గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వ్యక్తిగత విభేదాల కోణంలోనూ, పూర్వ పరిచయాల ఆధారంగానూ విచారణ కొనసాగిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడి గుర్తింపుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి.

# తిరుమల సమాచారం

## తుంబురు తీర్థ ముక్కోటిలో 12, 235 మంది భక్తుల స్నానాలు



**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచల అడవుల్లోని తుంబురు తీర్థ ముక్కోటిలో పౌర్ణమివేళ 12 వేల మందికి పైగా భక్తులు పవిత్ర స్నానాలాచరించారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ఆదేశాల మేరకు అధికారులు తుంబురు తీర్థానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. మార్చి 31 ఉదయం 6 గంటల నుండి నిరంతరాయంగా అన్న ప్రసాదాలు, మజ్జిగ, తాగునీరు భక్తులకు శ్రీవారి సేవకులు పంపిణీ చేశారు. ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో భక్తులు భోజనం చేసేందుకు వీలుగా అవసరమైన షెడ్లు, మార్గమధ్యంలో నిచ్చెనలు, తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు, ఆస్తమా, స్థూల కాయం, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారిని, 12 ఏళ్ల లోపు పిల్లలను తీర్థానికి అనుమతించలేదు. పాప వినాశనం వద్ద పార్కింగ్ సమస్య కారణంగా భక్తులను ఆర్టీసీ బస్సులలో మాత్రమే అనుమతించారు. టిటిడి భద్రతా విభాగం, పోలీసులు, అటవీశాఖ సిబ్బంది కలసి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

## ముగిసిన శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని వసంతోత్సవ మండపంలో మూడు రోజులు జరిగిన సాలకట్ల వసంతోత్సవాలు బుధవారం ముగిశాయి. తొలిరోజు, రెండవ రోజు శ్రీ మలయప్పస్వామివారు తన ఉభయ దేవేరులతో కలిసి వసంతోత్సవంలో పాల్గొనగా చివరిరోజున శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పతో బాటుగా సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి, రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు వసంతోత్సవ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆద్యంతం నేత్రపర్వంగా సాగింది. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ప్రతినెలా పౌర్ణమినాడు తిరుమలలో నిర్వహించే గరుడుసేవను వార్షిక వసంతోత్సవాల కారణంగా టిటిడి రద్దు చేసింది.

కార్య క్రమం లో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం దంపతులు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ గవర్నర్ శుక్లా



**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్‌ప్రతాప్‌శుక్ల బుధవారం ఉదయం దర్శించుకున్నారు. తెలంగాణ గవర్నర్ హోదాలో తొలిసారిగా తిరుమలకు వచ్చిన ఆయనకు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వాగతం పలికారు. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. దర్శనానంతరం టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్వామివారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు.

## రూ.125కోట్లు దాటిన మార్చినెల హుండీ ఆదాయం

**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వేసవిసెలవులకు ముందే దేశవిదేశాల నుండి భారీగా భక్తులు తరలివచ్చారు. గడచిన మార్చినెలకు సంబంధించి 31రోజులకుగాను 24,47,958మంది భక్తులు దేవదేవుని దర్శనం చేసుకున్నారు. కానుకల రూపంలో హుండీకి 125.76కోట్లు రూపాయలు ఆదాయం లభించింది.గత ఏడాదిలోనూ, ఈ ఏడాది నూతన సంవత్సరంలోనూ ప్రతినెలా 110కోట్లు రూపాయల నుండి 120కోట్లు రూపాయల మధ్య ఉండే ఆదాయం మార్చినెలలో 125కోట్ల రూపాయలకు పరిమితమైంది. భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా తిరుమలకు చేరుకుని స్వామివారిని దర్శించుకొన్న తరువాత కానుకల రూపంలో హుండీకి నగదు,నగలు సమర్పించుకోవడం పరిపాటి. ఇందుకు నిదర్శనంగా మార్చి నెలలో హుండీ ఆదాయం గమనిస్తే 23వతేదీ 5.12కోట్లురూపాయలు, 30న 5.08కోట్లు, 24న 4.46కోట్లు, మార్చి 9న 4.41కోట్లు, 10న 4.38కోట్లు,మార్చి 1న 4.49కోట్లు, 11న 4.78కోట్లు ఇలా వరుసగా ఆదాయం లభించింది. ఇక ఆ నెలలో వరుసగా సరాసరి 3.50కోట్ల రూపాయల పైగానే రోజువారీగాఆదాయం చేకూరడంతో 31రోజులకు సంబంధించి 125.76కోట్ల రూపాయలు మార్కును అధిగమించింది. రానున్న రెండునెలలు కూడా వేసవిసెలవులతో రద్దీ విపరీతంగా ఉంటుంది. భారీగా భక్తులు తిరుమలకు చేరుకునే అవకాశం ఉంది. స్వామివారి హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉంటుందనేది టిటిడి వర్గాల అభిప్రాయం. కాగా మార్చినెలలో తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 24.47లక్షల మంది వరకు చేరింది. మార్చి నెల 14న అనూహ్యంగా 85,132మంది భక్తులకు రికార్డుస్థాయిలో వెంకన్న దర్శనం చేయించారు. మార్చి 15న 82,057మందికి, 28న 82,040మందికి, 22న 86,3091మంది, 29వతేదీ 80,744మంది,మార్చి 7న 82,838మంది, 24న 79వేలమంది భక్తులకు ఇలా సరాసరి రోజువారీగా 75వేలమంది వరకు భక్తులు మహాలఘులో ఇష్టదైవమ్ ఏడుకొండలస్వామి దర్శనం చేసుకునేలా టిటిడి అధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో మంచి జరగాలని ప్రార్థించాం : తిరుమలలో ప్రముఖులు



**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల ప్రజలకు మంచి జరగాలని, ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం వేంకటేశ్వరస్వామివారిని విఐపి బ్రేక్‌లో ఎమ్మెల్యే ఆదినారాయణ, తెలంగాణ నేత గంగుల కమలాకర్, సినీ నటుడు కుటుంబం అల్లు స్నేహారెడ్డి పిల్లలతో, కన్నడ కథానాయకురాలు తార, సినీ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, నిర్మాత అచ్చిరెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## డిప్లొమా ఇన్ యోగా కోర్సుల ప్రవేశానికి దరఖాస్తులు

**తిరుపతి,ఏప్రిల్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని వ్యాయమ విభాగంలో 2026-27 విద్యా సంవత్సరానికి డిప్లొమా ఇన్ యోగా,పి. జి డిప్లొమా ఇన్ యోగ ఎడ్యుకేషన్ కోర్స్ ల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. విద్యార్థులు ఈ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవటానికి ఈనెల 28 వతేదీ నుండి దరఖాస్తు ఫారాలు పొందవచ్చని పిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్యురాలు ఆచార్య జి. సారా సరోజినీ తెలిపారు. మరిన్నివివరాలకోసం యూనివర్సిటీ వెబ్ సైట్ "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎస్‌పిఎంవివి.ఎసి.ఇన్"లో పొందగలరని తెలిపారు.

# కష్టాల్లో ఉన్న తల్లికి కొండంత అండ

## - బాలరాజు వైద్యానికి ముఖ్యమంత్రి హామీ

**వింజమూరు (నెల్లూరు), ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** కష్టాల్లో ఉన్నాం బాబూ.. కొడుకు ఆరోగ్యం విషమంగా ఉంది. భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారింది అంటూ కన్నీళ్లు పెట్టుకున్న ఒక పేద తల్లికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొండంత భరోసా నిచ్చారు. మానవత్వమే పరమావధిగా సాగుతున్న పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా బుధవారం వింజమూరు పంచాయతీ జై భీమ్ నగర్‌లో ఒక భావోద్వేగ సన్నివేశం చోటు చేసుకుంది. ఎస్సీ కాలనీకి చెందిన యరగొర్ల బాలమ్మకు వితంతు పింఛన్ అందించేందుకు ముఖ్యమంత్రి స్వయంగా ఆమె ఇంటికి వెళ్లారు. పింఛన్ అందుకున్న ఆనందంలోనే తన గుండెల్లో ఉన్న భారమంతా ముఖ్యమంత్రి ముందు ఉంచింది బాలమ్మ. తన చిన్న కుమారుడు బాలరాజు గత కొంత కాలంగా తీవ్రమైన కాలేయ(లివర్) వ్యాధితో ప్రాణాపాయ స్థితిలో ఉఆన్నడని, పెళ్లై మూడేళ్లు కాకముందే అనారోగ్యం పాలయ్యాడని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. పసి గుడ్డుతో ఉన్న ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని వివరించింది. ఒక ముఖ్యమంత్రిగా కాకుండా, ఇంటి పెద్దగా బాలమ్మ మాటలను సావధానంగా విన్న చంద్రబాబునాయుడు తక్షణమే స్పందించారు. ధైర్యంగా ఉండు బాలమ్మ, నీ కొడుకును ప్రభుత్వం కాపాడుకుంటుంది అని భరోసా ఇచ్చారు. బాలరాజుకు అవసరమైన చికిత్సను ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారు. అధికారిక పర్యటనలో భాగంగా వెళ్లినప్పటికి, ఒక సామాన్య కుటుంబం పడుతున్న



వేదనను చూసి చలించిన ముఖ్యమంత్రి మానవత్వమే గొప్పదని చాటిచెప్పారు. బాలమ్మ కుటుంబం ఊపిరి పీల్చుకుంది.

## మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### - మంత్రి అచ్చెన్నాయుడు

**సచివాలయం,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.మొక్కజొన్న రైతుల సమస్యను సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళారని,కేంద్రానికి లేఖ రాసి పరిస్థితిని వివరించారని,ఒంతులకు భారం కాకుండా ఉండేలా కేంద్రం నుండి అదనపు సహాయం, నిధులు తీసుకు రావడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. అధిక వ్యయాలు, అంతర్జాతీయ పరిస్థితులు, గల్ఫ్ యుద్ధకారణాల తో మార్కెట్‌లో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చెప్పారు. పంటలరైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు మార్క్‌ఫెడ్ కొనుగోళు చేపట్టి రైతులకు భరోసా కల్పించిందన్నారు.

2-4Pg7exHMNWJQE.qxd OK:2-4Pg7exHMNWJQE.qxd 1/1/02 7:17 AM Page 1



**అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం**

# రాష్ట్రాభివృద్ధికి చరిత్రాత్మక ముందడుగు

### - 20సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్



సచివాలయం, ఏప్రిల్ 1 ప్రభాత వార్త: అమరావతి రాజధాని చట్ట బద్ధతకు సంబంధించిన బిల్లుకు లోకసభ ఆమోదం లభించడం రాష్ట్ర చరిత్రలో ఒక కీలక మైలు రాయిగా నిలిచిందని 20సూత్రాల కార్యక్రమాల అమలు (వికసిత్ భారత్ – స్వర్ణాంధ్ర) చైర్మన్ లంకా దినకర్ తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా అమరావతిని ఏకైక రాజధానిగా బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోడీకి, కేంద్ర మంత్రి అమిత్‌షాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్‌లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ 2014 పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 5(2) సవరణకు కేంద్రానికి ప్రతిపాదించేందుకు మార్చి 28న రాష్ట్ర శాసనసభ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి ఏకగ్రీవంగా తీర్మానించడం రాష్ట్ర చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచిపోతుందన్నారు. అమరావతి నిర్మాణంలో భాగస్వామ్యమైన రైతులు త్యాగాలను ప్రభుత్వం ఎల్లప్పుడూ గౌరవిస్తుందని, వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అమరావతిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, స్మార్ట్ సిటి కాన్సెప్ట్‌కు అనుగుణంగా మౌలిక వసతుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేసిన వ్యాఖలపై ఆయన స్పందిస్తూ భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర, కేంద్ర, ఉమ్మడి జాబితాల్లో లేని అంశాలు 4వ జాబితా కిందకు వస్తాయని, ఆ జాబితాలోని అంశాలకు చట్టబద్ధత కల్పించే అవకాశం పార్లమెంట్‌కి మాత్రమే ఉంటుందనే విషయాన్ని గుర్తించాలన్నారు. గత పాలకులు లేని అధికారాన్ని ఊహించుకొని మరల అసెంబ్లీలో తీర్మానం చేస్తామని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం రాజధాని అభివృద్ధికే కాకుండా రాష్ట్ర సమగ్ర పురోగతికి దోహదపడే కీలక అడుగ్గా నిలుస్తుందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని లంక దినకర్ పేర్కొన్నారు. ప్రజలు జీవితాంతం టిడిపి, బిజెపి, జనసేన పార్టీల డబుల్ ఇంజన్ సర్కార్‌ని గుర్తు పెట్టుకుంటారన్నారు.

# వరల్డ్ క్లాస్ రాజధానిగా అమరావతి

**● పార్లమెంట్ చట్టబద్ధత కల్పించినందుకు ప్రధాని మోడీకి ధన్యవాదాలు ● అమరావతి రాజధాని విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి అమోఘం ● రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు అభినందనలు ● జగన్ వ్యాఖ్యలు పట్ల వైసిపి నేతలే ముక్కున వేలేసుకుంటున్నారు ● విలేకర్ల సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

విజయనగరం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును లోక్‌సభ ఆమోదించడం ప్రతి తెలుగోడు గర్వించే విషయం అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం విజయనగరంలో విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఎపి ప్రజలందరికి ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. దేశ పటంలో ఎపి రాజధాని ఎక్కడ అన్న సందిగ్ధతకు తెరదించుతూ ఈ నిర్ణయం తీసుకున్నందుకు సంతోషం వ్యక్తం చేయడంతో పాటు ప్రధానమంత్రి మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ఎపికి ఆంధ్రులు గర్వించే ప్రపంచ స్థాయి రాజధాని కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో తాపత్రయపడ్డారని ఆయన కృషి అమోఘం అని కొనియాడారు. శాతవాహనులు పాలించి ఎంతో చరిత్ర ఉన్న అమరావతిని నాడు రాజధానిగా బాబు ఎంపిక చేశారని గుర్తు చేశారు. నాడు చంద్రబాబు 29 వేల మంది రైతులను ఒప్పించి 33 వేల ఎకరాలు



సేకరించి అమరావతిని ప్రజా రాజధానిగా ఎంపిక చేశారని రాజధానికి భూములు ఇచ్చిన రైతులందరికి మంత్రి అభినందనలు తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో జగన్ తీసుకువచ్చిన మూడు రాజధానులు పక్కన పెట్టి ఇప్పుడు మళ్లీ మచిలీపట్నం– విజయవాడ– గుంటూరు నగరాలను కలుపుతూ మావిగన్ పేరుతో కొత్త పల్లవి అందుకోవడం చూస్తుంటే... ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నట్టుగా ఉందన్నారు. రాజధాని విషయంలో జగన్ మతిభ్రమించి మాట్లాడుతూ పూటకో మాట రోజుకో నిర్ణయంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ ఎంత వరకు అధికారమే పరమావధిగా ఆలోచన చేస్తున్నారే తప్పా రాష్ట్ర ప్రజలకు ఏం కావాలి ? రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందాలన్న? ఆలోచన ఆయనకు లేదని మంత్రి తేల్చిచెప్పారు. జగన్ వ్యాఖ్యల పట్ల వైసిపి నేతలే ముక్కున వేలేసుకుంటున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. తర్వాత తరానికి మనం ఎంత గొప్ప రాష్ట్రాన్ని, రాజధానిని అందించాం అన్నదే ముఖ్యమని, ప్రజలు ఆమోదించిన అమరావతి భవిష్యత్తులో ప్రపంచ స్థాయి నగరంగా ఎదుగుతుందన్న ఆకాంక్ష మంత్రి వ్యక్తం చేశారు. ఈ విషయంలో వైసీపీ వాళ్ల అమరావతిని అడ్డుకోకుండా వారి పిల్లలకు కూడా మంచి రాజధాని ఇవ్వాల్సిన బాధ్యత ఉన్న నేపథ్యంలో రాజకీయాలకు అతీతంగా అమరావతికి సపోర్ట్ చేయాలని మంత్రి శ్రీనివాస్ సూచించారు.

## వ్యవసాయ సీజన్‌కు ముందే విద్యుత్ కనెక్షన్లు

### - మంత్రి గొట్టిపాటి రవికుమార్

విజయవాడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను సీజన్ ప్రారంభమయ్యే నాటికి మంజూరు చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయాలు లేకుండా అవసరమైన అన్ని చర్యలూ చేపట్టినట్లు చెప్పారు. ఆర్డీఎస్ఎస్, సీఎం సూర్యఘర్, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, లోవోల్టేజీ సమస్యలపై సీపీడీసీఎల్, నెడ్‌క్యాప్ అధికారులతో సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. కొనుగోలు వ్యయం తగ్గించుకోవడానికి పనరుత్పాదక విద్యుత్ వినియోగం పెంచుకోవాలి. నియోజకవర్గానికి ఒక నమూనా సోలార్ గ్రామాన్ని అభివృద్ధి చేయాలి. విద్యుత్ వినియోగదారుల సంతృప్తస్థాయిని 90 శాతానికి పెంచాలి అని ఆదేశించారు. సమావేశంలో సీఎండీలు పుల్లారెడ్డి, శివశంకర్ పాల్గొన్నారు. సౌర విద్యుత్ వినియోగాన్ని విస్తృతం చేసే దిశగా పీఎం సూర్యఘర్ కనెక్షన్లు మంజూరు చేయాలని రవికుమార్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సౌర విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలి. ఆర్డీఎస్ఎస్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి. సీపీడీసీఎల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న 11వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను ఇవ్వాలని మంత్రి ఆదేశించారు.



# అగ్రికల్చర్ హబ్‌గా రాయలసీమ

**● సిఎం సహకారంతో కరువు జిల్లాను అగ్ర ప్రధాన నిలుపుదాం ● సమన్వయంతో అభివృద్ధి సాధిద్దాం ● మంత్రి అనగాని సత్యప్రసాద్**

శ్రీ సత్యసాయి జిల్లా, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: త్వరలోనే రాయలసీమ రాష్ట్రంలో ఒక అగ్రి కల్చర్ హబ్‌గా మారనుందని శ్రీ సత్యసాయి జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యప్రసాద్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా సమీక్షా సమావేశంలో మంత్రులు సవితమ్మ, సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, ఎం.ఎస్.రాజు, కందికుంట వెంకటప్రసాద్, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ధర్మవరం నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్, డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, ఇతర డైరెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సమావేశాన్ని ప్రారంభించి వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకం, విద్య, వైద్యం, జిల్లాలో చేపట్టిన పలు రహదారుల నిర్మాణం జిల్లాలోని హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ వివరాలు తదితర అంశాలను సమావేశానికి హాజరైన మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. సిఎం సహకారంతో జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు.

తొలుత జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం.ఎస్.రాజు ఆధ్వర్యంలో జరిగిన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పుట్టపర్తి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కి వెళ్లే దారిలో, వై జంక్షన్ సమీపంలోని నూతన కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ కార్యాలయం నిత్యం అందుబాటులో ఉంటుందని, కార్యకర్తల సంక్షేమం కోసం కార్యాలయం తలుపులు 24గంటలు తెరిచే ఉంటాయని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లాను తెలుగుదేశం పార్టీకి కంచుకోటలా చేయడమే లక్ష్యంగా పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం.ఎస్.రాజు కష్టపడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

అలాగే పుట్టపర్తిలోని రెవెన్యూ భవన్‌లో నూతనంగా నిర్మించిన ఎస్.ఆర్. శంకరన్ హాల్‌ను మంత్రి అనగాని సత్యప్రసాద్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ హాల్‌ను రెవెన్యూ శాఖ ఉద్యోగుల వినియోగం కోసం అంకితం చేశారు. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్యుత్ పథకం అమలులో భాగంగా, ఎనుములపల్లిలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. అలాగే పుట్టపర్తి పురపాలక పరిధిలోని యనుమలపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులు నాగలక్షమ్మకు రూ.4,000, ప్రసాద్ (చేనేత పింఛన్)కు రూ.4,000, నాగరాజుకు మెడికల్ పింఛన్ కింద రూ.15,000 నగదును మంత్రి చేతుల మీదుగా అందజేశారు. నల్లమాడ మండలం గోపీపల్లి గ్రామం సుమారు 80 ఎకరాల చుక్కల భూములకు జిల్లా కలెక్టర్, జెసిలు, ప్రత్యేక చొరవ చూపించి 125 మంది రైతులకు సంబంధించిన 169 యల్ పియంలు 305.68 ఎకరముల భూమిని చుక్కల భూముల నుండి పట్టా భూములుగా మారుస్తూ చారిత్రాత్మక ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వులను జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రెవిన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ చేతుల మీదుగా గోపీపల్లి గ్రామ రైతులకు ఎన్‌టిసి కాపీలను జారీ చేశారు.

## అమరావతికి చట్టబద్ధత చరిత్రాత్మక ఘట్టం

**● మూడు రాజధానుల పేరుతో జగన్ మూడు ముక్కలాడారని మంత్రి ఆనం విమర్శలు ● జెండాదిబ్బ గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని రామనారాయణరెడ్డి హామీ**



సంగం (నెల్లూరు), ఏప్రిల్ 1 ప్రభాతవార్త: జెండాదిబ్బ గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి వుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. నేడు లోక్ సభ సాక్షిగా ఆంధ్రుల రాజధాని అమరావతి చట్ట బద్ధత బిల్లుకు ఆమోదం తెలపడం చారిత్రాత్మక ఘట్టమని మంత్రి ఆనం హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కి రాజధాని లేకుండా చేసిన ఘనుడు జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడేదని విమర్శించారు. విశాఖ పట్టణం తీరాన 700 కోట్లతో విలాస వంతమైన ప్యాలెస్ నిర్మించుకున్న ఘనుడు జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. గత ప్రభుత్వం హైయాంలో జగన్‌మోహన్‌రెడ్డి పది లక్షల అప్పులు మిగిల్చిపోయాడని ఆయన విమర్శించారు. జగన్‌మోహన్ రెడ్డి చేసిన అప్పుకు గాను ప్రతి సంవత్సరం లక్షా యాభై వేల కోట్ల రూపాయాలు వడ్డీ కడుతున్నామని అన్నారు. జెండాదిబ్బలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తనకు భారీ మెజార్టీ ఇచ్చిన జెండా దిబ్బ ప్రజల రుణం తీర్చుకోవడం తన బాధ్యత అని అన్నారు. రూ.కోటి 51 లక్షలతో పూర్తి అయిన జెండాదిబ్బ సిమెంట్‌రోడ్‌ను మంత్రి ప్రారంభించారు. మరో రూ.30 లక్షలు సిమెంట్‌రోడ్లుకు ఇస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలం పక్కా ఇల్లు మంజూరు చేస్తామన్నారు.

**మంత్రికి గజమాలలతో ఘన స్వాగతం:** దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి కంచర్ల నారాయణనాయుడు, కంచర్ల నరేష్‌నాయుడు, కంచర్ల సురేష్, నాయకులు కార్యకర్తలు క్రేన్‌తో ఘన స్వాగతం పలికారు. పెద్దఎత్తున బాణా సంచాను కాల్చారు. ఈ కార్యక్రమంలో వేదిక పైన నాయకులు కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, సోమశిల ప్రాజక్టు చైర్మన్ కేశవచౌదరి, స్టేట్ డైరక్టర్ అబ్బురు రమేష్ నాయుడు, తహసిల్దారు సోమ్లానాయక్, ఎంపిడిఒ షాలెట్, పంచాయతీరాజ్ డిఇ సుధాకర్‌రెడ్డి, పంచాయితీరాజ్ ఏఇ మల్లికార్జునరావు, ట్రాన్స్‌కో ఏఇ మన్మదరావు, మండల పార్టీ అధ్యక్షుడు బాణా శ్రీనివాసులురెడ్డి, గువ్వాడి వేణుబాలు, పర్వతాల వెంకటరత్నం, పఠాన్ ఫయాజ్, షేక్ సర్దార్, ఎస్‌కె ఆసీప్, సూరాయపాళెం పవన్, గువ్వాడి చంద్రశేఖర్, పతకమూరి నరసింహారావు, షేక్ ముజీబ్, మండల నాయకులు పగడాల రఘురామయ్య, మర్రిపాడు నాయకులు జనార్దన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులను ఆదుకుంటాం

**ధరల తేడాపై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతాం**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**



విజయవాడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిది: మొక్కజొన్నరైతులను ఆదుకునే విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు రైతులకు భరోసా ఇచ్చారు. మొక్కజొన్న ధరల విషయంలో రైతులు ఏవిధమైన ఆందోళనకు గురికావద్దని హితవు పలికారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మొక్కజొన్న రైతుల సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళారని, కేంద్రానికి లేఖరాసి పరిస్థితిని వివరించారని తెలిపారు. రైతులను ఆదుకునేందుకు కేంద్ర నుండి అదనపు సహాయం, నిధులు తీసుకురావటానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. రైతుల ఇబ్బదుల్ని గమనించిన కేంద్రం సాయం చేస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేసారు. అధిక పెట్టుబడులు, అంతర్జాతీయ పరిస్థితులు, గల్ఫ్‌యుద్ధం నేపథ్యంలో మార్కెట్ ఇబ్బందులు వస్తున్నాయన్నారు. కొన్ని రాజకీయపార్టీలు మార్కెట్‌లో ధరలు పడిపోయాయంటూ రైతుల్లో భయాందోళనలు కలిగించటం దారుణమన్నారు. ఇటువంటి తప్పుడు ప్రచారాలవల్ల రైతులకు మరింత ఇబ్బందులు సృష్టించటం తగదని హితవు పలికారు. గతంలో పంటల మార్కెట్ ధరలు తగ్గినప్పుడు రాష్ట్రప్రభుత్వం ఆదుకుందని గుర్తుచేసారు. మామిడి, వరి, మిర్చి, పొగాకు, కోకో, ఉల్లి, టమాట తదితర పంటలకు మార్కెట్ ధరలు తగ్గినపుడు ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకుందన్నారు. రైతులకు అవసరమైన విద్యుత్‌ను అందిస్తూ, సాగునీటి ఇబ్దందులు తొలగించి, పెట్టుబడి సాయం అందిస్తూ రైతులను ఆదుకుంటున్నట్లు చెప్పారు. మొక్కజొన్న కొనుగోలు దారులు రైతుల పెట్టుబడులను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు ధరలు పెంచాలని సూచించారు. రైతులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం బాద్యతాయుతంగా వ్యవహరిస్తూ వారిని అన్నివిధాల ఆదుకునేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మొక్కజొన్న రైతులు ఏమాంత్రం నిరాశచెందవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

# బాణాసంచా ఘటనపై సిట్ విచారణ



కాకినాడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రతినిధి: కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో గత ఫిబ్రవరి 28న జరిగిన బాణాసంచా ప్రమాద ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ (ప్రత్యేక విచారణ బృందం) బుధవారం విచారణ నిర్వహించింది. రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్, ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ వేట్లపాలెంలో ప్రమాదాని కి గురైన బాణాసంచా పరిశ్రమ ప్రాంతాన్ని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్,జిల్లాఎస్పీ బిందు మాధవ్ ఇతర అధికారులతో కలిసి సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విచారణ విచారణ కమిటీ సభ్యులు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ సామర్లకోట బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన సంఘటనలో 28 మంది చనిపోగా ముగ్గురుకు గాయాలు అయ్యాయన్నారు.ఈ సంఘటన కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అవసరమైన చర్యలు తీసుకుందని దీనిపై మరింత క్షుణ్ణంగా ఎంక్వైరీ చేసేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసిందని, ఈ ఎంక్వైరీ కమిటీ బాణాసంచా తయారీ కేంద్రంలో ప్రమాదం జరగడానికి గల కారణాలు, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలను,గత కొద్ది నెలల క్రితం జరిగిన సంఘటనపై కమిటీ సూచించిన సూచనలు ఎంతవరకు ఇక్కడ అమలయ్యాయి వంటి అంశాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. జిల్లా అధికార యంత్రాంగం నుంచి ఇప్పటికే కొంత సమాచారం సేకరించడం జరిగిందని ఆయన తెలిపారు.ఎంక్వయిరీలో భాగంగా నేడు బాణసంచ పేలుడు సంఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించి, ప్రమాదం నుంచి బయటపడ్డ ఇద్దరు వ్యక్తులను విచారించడం జరిగిందన్నారు.ఈ సంఘటనపై సంబంధిత అధికారులు రెవిన్యూ, పోలీస్, ఫైర్, కార్మిక, ఫ్యాక్టరీస్ ఇతర అధికారులను కూడా విచారించడం జరిగిందన్నారు.డిపిఓ నుంచి ఇంకొంత సమాచారం సేకరించాల్సి ఉందని వీటన్నిటినీ క్రోడీకరించుకుని ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరుగుతుందన్నారు. ప్రాథమిక పరిశీలన ప్రకారం ఈ సంఘటన లో ప్రభుత్వం నుంచి జారి చేసిన లైసెన్స్ కు విరుద్ధంగా వ్యవహరించారన్నారు. నిబంధనల ప్రకారం15 కిలోల ముడుసరుకు,పదిమంది కంటే తక్కువ కార్మికులు ఉండాల్సిన చోట వందల కిలోలు ముడి సరుకుతో పాటు, 38 మందికి పైగా పనివారు ఉన్నట్లు గుర్తించామన్నారు. బాణసంచా తయారీ కేంద్రం వద్ద షెడ్ల నిర్మాణంలో కూడా తగిన జాగ్రత్తలు తీసుకోలేదన్నారు. వీటన్నిటిని బట్టి ప్రమాద నివారణ జాగ్రత్తలు సక్రమంగా పాటించలేదని గమనించామన్నారు. ఇదే ప్రాంతంలో ఇలాంటి మరికొన్ని యూనిట్లు ఉన్నాయని విటిన్నిటిలో భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టంలోని అన్ని నిబంధనలు కఠినంగా అమలు అయ్యేలా తగు చర్యలు తీసుకోవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ఆయన తెలిపారు. ఈ పర్యటనలో ఎంక్వయిరీ కమిటీ వెంట పెద్దాపురం ఆర్డీవో ఎన్.శ్రీధర్, నోడల్ అధికారి బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి ఇక చట్టబద్ధ రక్షణ

### ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో: "అమరావతి ఆంధ్రుల గౌరవాన్ని పెంచే అద్భుత రాజధానిగా మారబోతోందని" ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఈ బిల్లు ఆమోదం పొందడం ద్వారా ఏపీకి అమరావతి ఒకటే ఏకైక రాజధాని అని స్పష్టమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం2014 ప్రకారం ఆంధ్రులకు దక్కాల్సిన హక్కులను పార్లమెంట్ వేదికగా పునరుద్ఘాటించడం శుభపరిణామన్నారు. గత ఐదేళ్ల అంధకారం తొలగిపోయి, నవ్యాంధ్ర నిర్మాణానికి మళ్లీ పునాది పడిందన్నారు. ప్రధాని మోడి ఆశీస్సులతో, ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదల, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంపూర్ణ సహకారం, యువ నేత లోకేష్ బాబు వేగం, మేధస్సుతో అమరావతి నగరం అభివృద్ధి దిశగా వేగంగా పరుగులు పెడుతుందన్నారు. తమ హయాంలో అత్యంత అద్భుతమైన, సుందరమైన నగరం రూపుదిద్దుకోబోతుండటం జీవితాంతం గుర్తుండిపోయే ఓ మధురానుభూతి అని, ఒక మైలురాయిగా శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి లోక్‌సభ ఆమోద ముద్ర వేయడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. పారిశ్రామిక, విద్యా, వైద్య, ఇతరత్రా అనేక రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టడానికి పెట్టుబడిదారులు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. అమరావతి నగర నిర్మాణం తమ నాయకుడు చంద్రబాబు చేతుల మీదుగా జరుగుతుండటం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. విశ్వ వ్యాప్తంగా ఉన్న ప్రతి ఆంధ్రుడు గర్వపడే మధుర క్షణమన్నారు. ఇలాంటి ఆనంద సమయంలో కూడా ఒక విషపక్షం వైసీపీ లోక్‌సభలో తన సభ్యులచే వాకౌట్ చేయించడం అత్యంత దుర్మార్గం, దురదృష్టకరమని ఆవేదన చెందారు. జగన్మోహన్ రెడ్డి చేసిన ఒక చారిత్రాత్మక తప్పుగా దీనిని చెప్పవచ్చన్నారు.



# సింహవాహనంపై శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్లు

### - కమనీయంగా చైత్రమాస బ్రహ్మోత్సవాలు

ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో నాలుగోరోజు బుధవారం చైత్రమాస కళ్యాణ బ్రహ్మోత్సవాలు విశేష పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు శ్రీమల్లేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో అర్చక స్వాములు అత్యంత భక్తిశ్రద్ధలతో మూలమంత్ర హవనములను పూర్తి చేశారు. సాయంత్రం 5గంటలకు ఉపాసన, బలిహారణ, హారతి, మంత్రపుష్పం సమర్పించి, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. బ్రహ్మోత్సవ వాహన సేవలో భాగంగా సాయంత్రం 5 గంటలకు శ్రీ మల్లేశ్వరస్వామివారు అమ్మవార్లతో కలిసి సింహ వాహనంపై బుధవారం భక్తులకు దర్శనమిచ్చారు. వాహన సేవను వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. శ్రీస్వామి అమ్మవార్ల వాహనసేవలో పలు రకాల విన్యాసాలతో భక్తులు ముందు సాగారు. కోలాటాలు, తప్పెట్లు, సాము గిరికీలు, భజన బృందాలు, శంఖ, భేరి, ఢక్క, ఢమరుక నాదాలతో స్వామి అమ్మవార్లకు పలు భక్తబృందాలు నీరాజనాలు పలుకుతూ వాహనసేవకు ముందుగా కదులుతుండగా తమ ప్రాంతాలకు వచ్చిన శ్రీ స్వామి అమ్మవార్లకు ఆయా ప్రాంత భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికి పండ్లు, పూలు సమర్పించి మొక్కుకున్నారు. చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఓ వికె శీనా నాయక్, పాలకమండలి, అర్చకస్వాములు, ఆలయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**వైభవంగా శ్రీస్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం:** దుర్గమ్మవారి ఆలయంలో మంగళవారం రాత్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీ స్వామి అమ్మవార్ల తరపున పలువురు ప్రముఖ పండితోత్తములు పాల్గొని కళ్యాణ రాయభారం జరిపారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణం నిర్వహించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్ర పఠనాలతో శ్రీస్వామి అమ్మవార్లకు పుష్పమాలాకృతులను చేసిన అర్చకస్వాములు మంగళసూత్రధారణ గావించారు. కార్యక్రమంలో చైర్మన్, ఇఓ, పాలకమండలి, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**భక్తుల సౌకర్యాలు ప్రధానం:** దుర్గమ్మవారి ఆలయంలో బుధవారం ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఓ వికె శీనా నాయక్, ధర్మకర్తల మండలి సభ్యులు పి.రాఘవరాజు, ఎ. శ్రీనివాసరావు వార్లు దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు గురించి క్షేత్రస్థాయి పర్యటన జరిపారు. కనకదుర్గ నగర్‌లో ప్రసాదాల కౌంటర్స్ ప్రక్కన భక్తులకు ఎండ వేడిమి నుండి రక్షించే షెడ్ ఏర్పాట్లు, సురక్షిత మంచి నీటి ప్లాంట్ ఏర్పాటు పరిశీలించి, బ్యాటరీ వాహనంలో ఘాట్ రోడ్ వైపు వెళ్లారు. ఘాట్ రోడ్‌లో ఆన్‌లైన్ సేవా కేంద్రం, దర్శనం క్యూలైన్ల మార్పులు, లగేజ్, చెప్పులు స్టాండ్స్ ప్రదేశాలను పరిశీలన చేశారు. వాహనాల పార్కింగ్ విషయంలో ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం దిశగా ఆలోచించి, భక్తులకు పూర్తి స్థాయిలో సౌకర్యవంతమైన సేవలు అందించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. క్యూ లైన్ ద్వారా ప్రధాన ఆలయం వరకు ఈ బృందం ప్రయాణించి, భక్తులకు త్రాగునీరు, ఫ్యాన్ సౌకర్యాలు పరిశీలన చేశారు. లిఫ్ట్‌మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన బెంచీలను ఇఓ పరిశీలించారు.

## పెరుగుతున్న మండుటెండలు

విజయవాడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో వేసవి ఆరంభంలోనే ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. 34 నుంచి 38 డిగ్రీలకు పైగా నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు వేసవికాలంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతాయని, ఉక్కపోత ఎక్కువగా ఉంటుందని భారత వాతావరణ విభాగం హెచ్చరికలు జారీ చేసింది.

ఈ ఏడాది వేసవిలో ఎండలు మండనున్నాయి. ఏప్రిల్ నుంచి జూన్ వరకు దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదు కానున్నాయి. ఈ మేరకు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 45 డిగ్రీల సెల్సియస్‌కు మించే అవకాశం ఉంది. ఇది కేవలం ఉష్ణోగ్రతల పెరుగుదల మాత్రమే కాదు, వ్యవసాయం, ఆరోగ్యం, జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఎన్‌ఐడీఎం వాతావరణ శాస్త్రవేత్త సత్యనారాయణ తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలెవరూ బయటకు రావొద్దని సూచించారు.

2-4Pg6exHMNWJQE.qxd:2-4Pg6exHMNWJQE.qxd 1/1/02 6:09 AM Page 1





# తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో శాస్త్రోక్తంగా చండీ హోమం

తిరుపతి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి నగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో బుధవారం ఉదయం శాస్త్రోక్తంగా పౌర్ణమి చండీ హోమం జరిగింది. పూజా కార్యక్రమములో పాల్గొన్న భక్తులందరికీ అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. హోమం పూర్ణాహుతితో ముగిసింది. ఈ కార్యక్రమంలో పులిగోరు మురళీకృష్ణారెడ్డి, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ శారదాదేవి, ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. చండీహోమం ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, ఆలయ ఇఒ ఎ. జయకుమార్ పర్యవేక్షణలో జరిగింది.

# కాషాయంతో శుకబ్రహ్మాశ్రమం కళకళ

## దేశ నలుమూలల నుంచి పీఠాధిపతులు రాక



శుకబ్రహ్మాశ్రమంలో పీఠాధిపతులతో ఆధ్యాత్మిక సభలు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: అనంతమైన పరమాత్ముని ఆరాధించి మోక్షం పొందాలని ఆశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి పిలుపు నిచ్చారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్న జీవనది స్వర్ణముఖి వద్దున వెలసిన శ్రీ శుకబ్రహ్మాశ్రమంలో బుధవారం ఆశ్రమ 76వ వార్షికోత్సవం ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యా ప్రకాశానందస్వామి 113వ జన్మదిన వేడుకలు, 28వ ఆరాధనోత్సవాలకు దేశ నలుమూలల నుంచి మఠాధిపతులు, పీఠాధిపతులు కదలి వచ్చారు. శ్రీకాళ హస్తీశ్వరాలయం నుంచి ఆశ్రమం వరకు కాషాయంతో శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం కళకళ లాడింది. ఆశ్రమ ఉత్తరాధికారి సంపూర్ణానందగిరి స్వామి పర్యవేక్షణలో ఆరాధనోత్సవాల కార్యక్రమాలు సాగుతున్నాయి.

**యతి పూజలో పీఠాధిపతులు:** శుకబ్రహ్మాశ్రమంలో నిర్వహిస్తున్న వార్షికోత్సవాలకు దేశ నలుమూలల నుంచి పాతికమంది పీఠాధిపతులు హాజరయ్యారు. వారికి యతి పూజలు నిర్వహించారు. కాళ్ళు కడిగి సంప్రదాయం మేరకు పాదసేవ చేసారు. తరువాత వారి నుంచి ఆశీర్వాదాలు అందుకున్నారు. పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి వ్యాఖ్యాతగా పాదపూజలు జరిగాయి. పాల్గొన్న పీఠాధిపతుల్లో వశిష్ట ఆశ్రమ పీఠాధిపతి స్వస్వరూపానందగిరి స్వామి, సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థ స్వామి, చిన్మయమిషన్ నుంచి శివప్రకాశానందగిరి స్వామి, శంకరానందగిరి ఆశ్రమ పీఠాధిపతి గురుచరణ నందగిరి స్వామి, పుత్తూరు ఆశ్రమ పీఠాధిపతి శివానందగిరి స్వామి విచ్చేసారు. వారు భక్తుల నుద్దేశించి అనుగ్రహ భాషణం చేసారు.




# ఘంటసాల విగ్రహానికి పాలాభిషేకం

తిరుపతి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: అమరగాయకుడు, తెలుగువారి మదిలో చిరస్థాయిగా నిలిచిన ఘంటసాల ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడని రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. తిరుపతిలోని ఆయన విగ్రహానికి బుధవారం ఉదయం రాయలసీమ రంగస్థలి కళాకారులు పాలాభిషేకం చేసి, విశేష పుష్పాంజలి ఘటించారు. ఘంటసాల తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గాయకుడని కొనియాడుతూ నగరం లోని భవానీనగర్ కూడలిలో ఉన్న ఘంటసాల విగ్రహానికి రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కళాకారులు కెఎన్ రాజా, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, కొట్టే సుబ్రమణ్యంరెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, ఘంటసాల అభిమానులు మిట్టపల్లి బ్రహ్మానందం, పోలే జనార్దన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, టీచర్ తిరుమలయ్య, ఆర్ఎంఎస్ భాస్కర్, గాయకులు పద్మనాభం, పురోహితుడు సురేష్ స్వామి, ఆది గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తుల చిట్టా ఇక అరచేతిలో

- నేరాలను నియంత్రించేందుకు పోలీసుల విస్తృత చర్యలు
- అందుబాటులోకి 'పాపిల్లాన్ ఫింగర్ ప్రింట్ స్కానర్' సాంకేతికత

విజయవాడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపిలో నేరాలను నియంత్రించి, పాత నేరస్థులకు చెక్ పెట్టేందుకు పోలీస్ శాఖ సాంకేతికతను అందిపుచ్చుకుంది. ఇందులో భాగంగా తాజాగా 'పాపిల్లాన్ ఫింగర్ ప్రింట్ స్కానర్' అనే అత్యాధునిక పరికరాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ పరికరం సాయంతో అనుమానితుల నేర చరిత్రను కేవలం సెకన్ల వ్యవధిలోనే తెలుసుకోవచ్చు. నేర నియంత్రణలో ఇది ఒక కీలక అస్త్రంగా మారనుందని పోలీస్ శాఖ భావిస్తోంది.

ఈ స్కానర్ చాలా చిన్నదిగా, తేలికగా ఉండటంతో పోలీసులు విధుల్లో ఉన్నప్పుడు సులభంగా తమతో పాటు తీసుకెళ్లవచ్చు. దీనిని మొబైల్‌లోని ప్రత్యేక యాప్‌తో అనుసంధానిస్తారు. అనుమానిత వ్యక్తి బొటన వేలు లేదా చూపుడు వేలి ముద్రను స్కానర్‌పై ఉంచిన వెంటనే, ఆ వివరాలు పోలీస్ శాఖ వద్ద ఉన్న డేటాబేస్‌తో సరిపోల్చుకుంటాయి. ఒకవేళ ఆ వ్యక్తిపై రాష్ట్రంలోని ఏ పోలీస్ స్టేషన్‌లోనైనా కేసులు నమోదై ఉన్నా, రౌడీ షీట్ తెరిచి ఉన్నా.. ఆ వివరాలన్నీ క్షణాల్లో స్క్రీన్‌పై కనిపిస్తాయి. ఏ కేసు, ఎక్కడ నమోదైంది వంటి పూర్తి సమాచారం అందుబాటులోకి వస్తుంది. ఒకవేళ ఎలాంటి నేర చరిత్ర లేకపోతే నాట్ ఫౌండ్ అని చూపిస్తుంది.



ముఖ్యంగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి రద్దీ ప్రదేశాల్లో పాత నేరస్థులు, దొంగలు ప్రయాణికులతో కలిసిపోయి నేరాలకు పాల్పడుతుంటారు. వారిని గుర్తించడం పోలీసులకు సవాలుగా ఉండేది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారిని, ఇతర పోలీస్ స్టేషన్ల పరిధిలోని నేరస్థులను పట్టుకోవడం కష్టమయ్యేది. ముఖ్యంగా రాత్రి వేళల్లో గస్తీ కాస్తున్న సిబ్బందికి అనుమానితులను విచారించినా, వారిపై కేసులు ఉన్నాయో? లేదో? తెలుసుకోవడానికి సమయం పట్టేది. ఈ సమస్యలకు పరిష్కారంగా ఈ కొత్త టెక్నాలజీని ప్రవేశపెట్టారు.

ఈ పాపిల్లాన్ స్కానర్ రాకతో పోలీసుల పనితీరు మరింత సులభతరం కానుంది. నేరస్థుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం, అనుమానితుల వివరాలను వెంటనే ధృవీకరించుకోవడం ద్వారా నేరాలు జరగకముందే నివారించేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా నేరాల నియంత్రణలో ఈ పరికరం ఒక కీలక సాధనంగా ఉపయోగపడనుంది.

# డ్రగ్స్ రహిత రాష్ట్రం కోసం 'దండి మార్చ్ 2.0'

## - తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు



తిరుపతి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: డ్రగ్స్ నిర్మూలనకు సైకిల్ యాత్రతో యువతలో చైతన్యానికి నూతన దిశనిర్దేశం చేయనున్నట్లు తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. ఈ నెల 6వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించనున్న "దండి మార్చ్ 2.0" సైకిల్ యాత్ర పోస్టర్‌ను ఈగల్ పోలీస్ ఆధ్వర్యంలో ఎస్పీ బుధవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ యాత్ర వేంకటేశ్వరవర్సిటీ నుండి ప్రారంభమై 17 రోజుల పాటు 13 జిల్లాల్లోసాగనుంది. ప్రజా చైతన్యం కోసం ఈ యాత్ర చేపట్టిన వైబ్రంట్స్ ఆఫ్ కలాం వ్యవస్థాపకుడు విజయ్ కలాంని ఎస్పీ అభినందించారు. ఏప్రిల్ 6న జరిగే ప్రారంభ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ మహాత్మగాంధీ స్ఫూర్తితో దేశ యువతలో మాదక ద్రవ్యాల పట్ల చైతన్యం కలిగించాలనే లక్ష్యంతో "వైబ్రంట్స్ ఆఫ్ కలాం" సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి నుంచి విశాఖపట్నం వరకు సుమారు 1000 కిలోమీటర్ల సైకిల్ యాత్ర నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్ అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉందని, ప్రతి పౌరుడు మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.

డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత అని, సమాజం మొత్తం కలిసి ముందుకు వస్తేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సైకిల్ యాత్ర ద్వారా యువతకు డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన పెంపొందించడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకుని, డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి యువతను సరైన దారిలో నడిపించాలని సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించడం ద్వారా సమాజ రక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. క్రీడలు, విద్య, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా తమ శక్తిని సానుకూల దిశలో వినియోగించుకోవాలని, చెడుస్నేహితుల ప్రభావానికి లోనుకాకుండా జాగ్రత్తపడాలని అన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం పోలీసులు మాత్రమే కాకుండా సమాజం మొత్తం కలసి పని చేయాల్సిన అవసరం ఉందని ఎస్పీ సుబ్బరాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైబ్రంట్స్ ఆఫ్ కలాం వ్యవస్థాపకుడు విజయ్ కలాం, అదనపు ఎస్పీ రవి మనోహరచారి, రాష్ట్ర కోఆర్డినేటర్ రవి రాజు, ఈగల్ టీమ్ సిఐ ప్రసాద్, కమల్, నియోజకవర్గ కోఆర్డినేటర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు సిటీలో పెన్షన్ల పండుగ

## - ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేసిన మంత్రి నారాయణ



నెల్లూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: ఆర్థిక ఇబ్బందుల్లో సైతం అవ్వా, తాతలకు ఇచ్చిన మాట తప్పని ప్రభుత్వం తమదని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. క్రమం తప్పకుండా ఇంటి ముంగిటికే పెన్షన్ డబ్బులు చేరుతుండడంతో లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేవన్నారు. వారి ఆశీస్సులే తమ ప్రభుత్వానికి శ్రీరామ రక్ష అని తెలిపారు. నెల్లూరు సిటీలోని 5వ డివిజన్ అహ్మద్ నగర్‌లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జన జాతరను తలపించింది. రాష్ట్ర మంత్రి నారాయణ స్వయంగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి, అవ్వాతాతలు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్ నగదును అందజేయడంతో అహ్మద్ నగర్ వీధులన్నీ పండుగ వాతావరణంతో నిండిపోయాయి. మంత్రికి స్థానిక వమిళలు మంగళహారతులతో నీరాజనాలు పట్టి ఆత్మీయ స్వాగతం పలికారు. పూరిగుడిసెల్లో నివసించే నిరుపేదల యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం వేల కోట్ల అప్పులు పెట్టి వెళ్లినా, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఇచ్చిన మాట ప్రకారం రూ.4వేలు పెన్షన్ అందిస్తున్న ధీశాలి చంద్రబాబునాయుడు అని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే రోజు 99 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేసి ఏపీ రికార్డు సృష్టించిందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్లుగా ముందుకు సాగుతామన్నారు. రూ.50 కోట్లతో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం, 50 వేల మొక్కలతో నెల్లూరును గ్రీన్ సిటీగా మార్చడమే తన లక్ష్యమని చెప్పారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మంత్రి నారాయణ దాతృత్వం, క్రమశిక్షణ నెల్లూరు అభివృద్ధికి వెన్నుముకని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, మేయర్ సుజాతా అశోక్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, డివిజన్ క్లస్టర్ శశికుమార్, ప్రెసిడెంట్ గంగాధర్, యూనిట్ ఇన్‌చిర్జ్‌లు హబీబ్, శాద, టిడిపి పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు, టిడిపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఎసిబికి పట్టుబడ్డ ఏటూరు విఆర్ఓ

చేజర్ల (నెల్లూరు), ఏప్రిల్ 1 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా చేజర్ల మండలం ఏటూరు గ్రామ విఆర్ఓ బుధవారం సాయింత్రం ఏసిబి అధికారుల వలలో చిక్కాడు. దొరువుపాడు గ్రామానికి చెందిన గంటా అంజిబాబు తన వ్యవసాయ భూమికి సంబంధించి పాస్ బుక్‌కోసం దరఖాస్తు చేసుకున్నాడు. కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశాడు. ఎన్నిసార్లు తహసిల్దారు కార్యాలయం చుట్టు తిరిగినా సమస్య పరిష్కారం కాకపోవడంతో నిరాశ చెందిన రైతు గ్రామ విఆర్ఒని సంప్రదించగా రూ.40 వేలు డిమాండ్ చేశారు. దీంతో అంజిబాబు ఎసిబి అధికారులను సంప్రదించాడు. ఫిర్యాదును స్వీకరించిన ఎసిబి అధికారులు ముందస్తు ప్రణాళిక ప్రకారం బాధితుడితో కలిసి ట్రాప్ నిర్వహించారు. ఈక్రమంలో ఆదూరుపల్లి బస్టాండ్‌లోని ఒక టీ స్టాల్ వద్ద విఆర్ఓ వెండేపల్లి వంశీ ప్రదీప్‌కుమార్ బాధితుడు నుండి రూ.32 వేలు స్వీకరిస్తుండగా ఎసిబి అధికారులు అతనని రెడ్ హ్యాండెడుగా పట్టుకున్నారు. అరెస్టు అనంతరం విఆర్ఒను వెంటనే చేజర్ల తహసిల్దారు కార్యాలయానికి తరలించారు. అక్కడ ఎసిబి అధికారులు సుధీర్గంగా విచారణ కొనసాగిస్తున్నారు.

# చంద్రబాబుకు క్లీన్‌చిట్

## ఐఆర్ఆర్ కేసు కొట్టేసిన ఎసిబి కోర్టు

## సిఐడి క్లోజర్ రిపోర్టుకు ఆమోదం




విజయవాడ, ఏప్రిల్ 1 ప్రభాత వార్త ప్రతినిధి: సిఎం చంద్రబాబు నాయుడుకు అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) అలైన్‌మెంట్ కేసులో భారీ ఊరట లభించింది. ఈ కేసులో ఆయనతో పాటుగా మంత్రులు నారాయణ, నారా లోకేశ్‌లపై ఉన్న ఆరోపణలను కొట్టివేస్తూ విజయవాడ ఎసిబి కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. కేసులో ఎలాంటి ఆధారాలు లేవని నిర్ధారిస్తూ సిఐడి దాఖలు చేసిన క్లోజర్ రిపోర్ట్‌ను న్యాయస్థానం ఆమోదించింది. దీంతో గత ప్రభుత్వం హయాంలో సంచలనం సృష్టించిన ఈ కేసు అధికారికంగా మూసివేసినట్లు అయింది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో అప్పటి మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి చేసిన ఫిర్యాదుతో ఈ కేసు నమోదైంది. 2014-19 మధ్య టిడిపి హయాంలో అమరావతి రాజధాని ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ రూపకల్పనలో అక్రమాలు జరిగాయని, తమ వారికి లబ్ధి చేకూర్చేలా డిజైన్ మార్చారని ఆయన తన ఫిర్యాదులో ఆరోపించారు. దీనిపై విచారణ చేపట్టిన సిఐడి అప్పట్లో చంద్రబాబు, నారాయణ, లోకేశ్‌లను నిందితులుగా చేర్చుతూ కేసు నమోదు చేసింది. అయితే, రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత ఈ కేసు దర్యాప్తును సమీక్షించిన సిఐడి, ఇందులో ఎలాంటి అక్రమాలు జరగలేదని నిర్ధారణకు వచ్చింది. ఆరోపణలకు తగిన ఆధారాలు లభించలేదని పేర్కొంటూ, మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ (వాస్తవ దోషం) కింద కేసును మూసివేయాలని కోరుతూ ఎసిబి కోర్టులో క్లోజర్ రిపోర్ట్ దాఖలు చేసింది. సిఐడి నివేదికను వ్యతిరేకిస్తూ, తన వాదనలు వినాలని కోరుతూ ఫిర్యాదుదారుడైన ఆళ్ల రామకృష్ణారెడ్డి ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, ఆళ్ల పిటిషన్‌లో సరైన కారణాలు లేవని పేర్కొంటూ దానిని కొట్టివేసింది. అనంతరం సిఐడి క్లోజర్ రిపోర్ట్‌ను ఆమోదిస్తూ కేసును మూసివేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది.

ఇదిలా ఉంటే ఈ కేసు విచారణను సిబిఐకి అప్పగించాలని, చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని కోరుతూ ఆళ్ల రామకృష్ణారెడ్డి గతంలో హైకోర్టును కూడా ఆశ్రయించారు. అయితే, ఆ పిటిషన్లకు విచార ణార్హత లేదని స్పష్టం చేస్తూ హైకోర్టు వాటిని కొట్టివేసింది. తాజాగా ఎసిబి కోర్టు తీర్పుతో చంద్రబాబుతో పాటు ఇతరులకు ఈ కేసులో క్లీన్‌చిట్ లభించినట్లయింది.

# భార్య పుట్టింటి ఆస్తిపై భర్తకు హక్కు లేదు

## - హైకోర్టు స్పష్టీకరణ




విజయవాడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: వారసత్వ ఆస్తి విషయంలో తలెత్తిన ఒక వివాదంలో హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. సంతానం లేకుండా మరణించిన హిందూ వివాహిత మహిళకు ఆమె తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తిపై భర్తకు ఎలాంటి హక్కు ఉండదని స్పష్టం చేసింది. ఆ ఆస్తి తిరిగి ఆమె తండ్రి తరఫు చట్టబద్ధ వారసులకే (లీగల్ హెయిర్స్) చెందుతుందని తేల్చిచెప్పింది. హిందూ వారసత్వ చట్టంలోని సెక్షన్ 15(2)(ఏ) ఇదే విషయాన్ని స్పష్టంగా చెబుతోందని న్యాయస్థానం పేర్కొంది. అనకాపల్లి జిల్లాకు చెందిన ఓ ఆస్తి వివాదంలో ఆర్డీఓ, జాయింట్ కలెక్టర్ ఇచ్చిన పరస్పర విరుద్ధమైన ఆదేశాలను పరిష్కరిస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖరరావు ఇటీవల ఈ తీర్పు ఇచ్చారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పెంటకోట గ్రామానికి చెందిన చిక్కాల వెంకాయమ్మకు 1.50 ఎకరాల భూమి ఉంది. ఆమె తన మొదటి మనవరాలు శ్రీవిరితకు ఆ భూమిని 2002లో గిఫ్ట్ డీడ్‌గా ఇచ్చారు. శ్రీవిరిత పేరు రెవెన్యూ రికార్డుల్లో కూడా నమోదైంది. అయితే, శ్రీవిరిత 2005లో సంతానం లేకుండా అకాల మరణం చెందారు. దీంతో నాయనమ్మ వెంకాయమ్మ 2007లో ఆ గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసి, 2011లో అదే భూమిని తన రెండో మనవరాలైన దేవిక మానసకు గిఫ్ట్‌గా రాశారు.

ఈ క్రమంలో, రికార్డుల్లో దేవిక పేరు చేర్చాలని నర్సీపట్నం ఆర్డీఓ 2017లో ఆదేశాలిచ్చారు. ఈ ఆదేశాలను సవాలు చేస్తూ శ్రీవిరిత భర్త శ్రీరామదొర, అనకాపల్లి జాయింట్ కలెక్టర్ వద్ద రివ్యూ పిటిషన్ వేశారు. విచారించిన జెసి, ఒకసారి ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేయలేరని, శ్రీరామదొరకు అనుకూలంగా 2023లో ఉత్తర్వులిచ్చారు. జెసి ఉత్తర్వులను సవాలు చేస్తూ దేవిక మానస హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న న్యాయస్థానం, హిందూ వారసత్వ చట్టం ప్రకారం శ్రీవిరితకు తల్లిదండ్రుల వైపు నుంచి సంక్రమించిన ఆస్తిపై ఆమె భర్త శ్రీరామదొరకు హక్కు ఉండదని స్పష్టం చేసింది. అంతేకాకుండా, గిఫ్ట్ డీడ్ రద్దును సవాలు చేసే హక్కు శ్రీవిరితకు మాత్రమే ఉంటుందని, ఆమె భర్తకు ఆ హక్కు లేదని పేర్కొంది. ఈ నేపథ్యంలో జెసి ఉత్తర్వులను రద్దు చేస్తూ, దేవిక మానస పేరును రెవెన్యూ రికార్డుల్లో చేర్చాలని పాయకరావుపేట తహసీల్దార్‌ను హైకోర్టు ఆదేశించింది.

# సామాన్య కుటుంబాలకు పెనుభారం

## ఆస్తి పన్ను పెంపు ఉపసంహరించుకోవాలి

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు



విజయవాడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: పట్టణాలలో ఆస్తి పన్ను పెంపు ఇప్పటికైనా ఆపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. బుధవారం బాబూరావు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి 2020వ సంవత్సరంలో, నాటి వైసిపి ప్రభుత్వం పట్టణాలలో అద్దె విలువ ఆధారిత ఇంటి పన్ను (ఆస్తి పన్ను) స్థానంలో ఆస్తి విలువ ఆధారిత పన్ను (క్యాపిటల్ వాల్యూ) విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. చట్ట సవరణ (44/2020) చేసిందని, 2020లో జీవో నెంబర్ 198 విడుదల చేసిందని తెలిపారు. 2021-22 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ఆనాడు ఉన్న పన్నుపై 15 శాతం పెంచుతున్నారు అని తెలిపారు. టిడిపి ఆనాడు ప్రతిపక్షంలో ఉండి క్యాపిటల్ వాల్యూ విధానాన్ని వ్యతిరేకించిందని, ఈ విధానాన్ని సమీక్షిస్తామని హామీ ఇచ్చిందని, ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నది అని గుర్తు చేశారు. పన్నులు తగ్గిస్తామని ప్రజాప్రతినిధులు మాట ఇచ్చారని తెలిపారు. రెండు సంవత్సరాలు గడుస్తున్నా క్యాపిటల్ వాల్యూ విధానం రద్దు కాలేదని చెప్పారు. పన్నుల పెంపు ఆగలేదరని అన్నారు. వైసిపి బాటలోనే కూటమి ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఇంటి పన్ను పెంచుతున్నదని ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలలో ఇంటి పన్ను రెట్టింపు అయ్యిందన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్నుల డిమాండ్ నోటీసులు కొద్ది రోజుల్లో విడుదలవుతాయని తెలిపారు. గత శాసనసభ సమావేశాల్లో ఆస్తి పన్ను పెంపుపై చర్చ జరిగినా ప్రభుత్వం నోరు మెదపటం లేదు అని అన్నారు. మళ్లీ ఈ సంవత్సరం కూడా ఇంటి పన్ను పెంపుకు రంగం సిద్ధమయ్యిందన్నారు. 2021వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం పెరిగిన పన్నుపై 15 శాతం పెంచడం వలన దాదాపు ఇప్పటికే పన్ను పెంపు 30శాతానికి చేరిందని, ఇదేవిధంగా పెంపుదల కొనసాగితే 2029 నాటికి పన్ను పెంపు 45శాతానికి చేరుతుందన్నారు. రాష్ట్రంలోని 123 నగరాలు, పట్టణాల్లో ఉన్న ఆస్తి పన్ను డిమాండ్ 2021లో రూ.2450 కోట్లు కాగా నేడు రూ.3900 కోట్లకు చేరుకున్నదన్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం తమ ఆదాయం కోసం ఆస్తి విలువలను పెంచి, అధిక రిజిస్ట్రేషన్ చార్జీలను వసూలు చేస్తున్నదన్నారు. ఆస్తి విలువలను ప్రభుత్వం పెంచడం వలన, దాని ఆధారంగా ఇంటి పన్ను నిరంతరం, ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంటుందని, దీనికి అంతం లేదు అని చెప్పారు. ఇళ్ల పట్టాలు లేని పేదల ఇళ్లను అక్రమ నిర్మాణాలుగా ముద్ర వేసి, పెంచిన పన్నుపై 100శాతం ప్రతి సంవత్సరం అధికంగా పెనాల్టీ వసూలు చేయటం దుర్మార్గమన్నారు. తక్షణమే ఆస్తి పన్ను పెంపు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# అన్నదాతలకు రూ.2676 కోట్ల పెట్టుబడి సాయం

విజయవాడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వం పింఛన్ల రూపంలో 21 నెలల్లో రూ.60 వేల కోట్లు పేదలకు పంపిణీ చేసిందని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. "పెట్టుబడి సాయం కింద మూడో విడతగా 47 లక్షల మంది రైతులకు రూ.2676 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశాం. ఉగాది కానుకగా నిరుద్యోగులకు 10వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం. దివ్యాంగ శక్తి పేరుతో 12.76 లక్షల మంది దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాం. రంజాన్ తోఫాగా ఇమామ్, మౌజమ్‌లకు రూ.45 కోట్లను గౌరవ వేతనాల కింద అందించాం. టిడ్కో ఇళ్లతో కలిపి మొత్తం 250893 ఇళ్లను పేదలకు ఇచ్చాంచి' అని పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్, వైకాపా నేతలు ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

# పర్యాటకశాఖ ప్రాజెక్టులకు నిధుల కోసం మంత్రి దుర్గేష్ హస్తిన పయనం

## - నేడు కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో భేటీ



విజయవాడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక ప్రాజెక్టులకు కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చేందుకు మంత్రి కందుల దుర్గేష్ బుధవారం హస్తినకు బయలుదేరి వెళ్ళారు. గురువారం ఉదయం 9గంటలకు కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో ఆయన భేటీ కానున్నారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కోరటంతో పాటు, రాష్ట్రంలో ఐకానిక్ పర్యాటక కేం ద్రాలు, ఆధ్యాత్మిక సర్క్యూట్‌ల బలోపేతం కోసం రూ.915 కోట్ల విలువైన 9 కొత్త ప్రతిపాదనలను కేంద్రమంత్రికి అందచేయనున్నారు. రాష్ట్రానికి 8 పర్యాటక ప్రాజెక్టులకు గానూ రూ.430 కోట్లు కేటాయించగా, నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్ర మంత్రిని కోరనున్నారు. కొత్తప్రాజెక్టుల్లో మచిలీపట్నం వైబ్రెంట్ బీచ్ ఫ్రంట్ డవలప్‌మెంట్‌కు స్వదేశ్ దర్శన్2.0 కింద రూ.120.04 కోట్లు, ప్రసాద్ స్కీము కింద రూ.95.18 కోట్లు, మంగళగిరి నరసిం హస్వామి ఆలయం రూ.213.72 కోట్లు, అరసవల్లి సూర్యనారాయణస్వామి దేవాలయం రూ.48.95 కోట్లు, కోరుకొండలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రూ.120కోట్లు, లేపాక్షిలో పర్యాటక సౌకర్యాల కల్పనకు రూ.103.05కోట్లు, మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయనున్నారు. అదేవిధంగా ఇప్పటికే మంజూరయిన బొర్రా గుహలు, సూర్యలంక బీచ్, నాగార్జునసాగర్, అహోబిలం, ప్రసాద్ పథకం కింద అన్నవరం, సింహాచలం పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధికి త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరతారు. ఇంకా రాజమ ండ్రిలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, కూచిపూడిలో ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్, విశాఖపట్నంలో లలితకళా అకాడమి ఏర్పాటు , విజయవాడ ఘంటసాల సంగీత కళాశాలలో కళాక్షేత్ర ఆడిటోరియం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి విన్నవించనున్నారు.

# పోలవరానికి మరో రూ.1,301 కోట్లు

విజయవాడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు మరో రూ.1301 కోట్లు అడ్వాన్స్ నిధులు విడుదల చేసింది. ఇటీవల కేంద్ర జల్‌శక్తి కార్యదర్శి కాంతారావు పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చినప్పుడు రాష్ట్ర అధికారులు జరుగుతున్న పనులు, నిధుల అవసరతను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. చేసిన పనులను ప్రత్యక్షంగా చూపించారు. దీంతో ఆయన దిల్లీ వెళ్లి ఈ పెండింగ్ సమస్యను పరిష్కరించారు. పోలవరానికి సంబంధించి సింగిల్ నోడల్ ఖాతాకు కేంద్రం నిధులు విడుదల చేయడం ఇదే చివరిసారి. ఇకపై స్పర్శ్ విధానంలో మాత్రమే నిధులు ఇవ్వనుంది. అంటే కేంద్రం ఇచ్చే అడ్వాన్స్ నిధులు ఇప్పటిదాకా రాష్ట్ర ఖజానాకు వచ్చేవి. అక్కడి నుంచి పోలవరం సింగిల్ నోడల్ ఏజెన్సీకి ఇచ్చేవారు. ఆ ఖాతా నుంచి బిల్లులు చెల్లించేవారు. ఇకపై స్పర్శ్ ద్వారా కేంద్రమే నేరుగా నిధులు ఇవ్వనుంది. పనిచేసిన మేరకు బిల్లు సమర్పించిన వెంటనే నిధులు విడుదల చేస్తుంది. ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1508 కోట్లు ఇచ్చింది. తాజా పద్దుతో కలిపి మొత్తం రూ.2809 కోట్లు అందాయి. దీంతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం బడ్జెట్‌లో సవరించిన అంచనాల మేరకు నిధులను రాష్ట్ర ప్రభుత్వం దాదాపుగా తెచ్చుకున్నట్లైంది. గతంలో అందించిన రూ.1508 కోట్ల పద్దులో రూ.600 కోట్లు ప్రాజెక్టు పనులకు రూ.300 కోట్లు పునరావాసం, భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించింది. కేంద్రం ఇచ్చిన అడ్వాన్స్‌లో 75% ఖర్చు చేస్తేనే తదుపరి అడ్వాన్స్ నిధులు దక్కుతాయి. గతంలో ఖర్చుచేసిన రూ.300 కోట్లు కేంద్రం రీయింబర్స్ చేయలేదు. లక్ష్యం మేరకు పనులు చేసినప్పటికీ వివిధ కారణాలు చూపుతూ ఆ మొత్తం ఇవ్వలేదు.

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
26
వార్త
గురువారం 2, ఏప్రిల్ 2026




# అప్పన్నను దర్శించుకున్న నూతన జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ దంపతులు

సింహాచలం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్న సందర్భంగా అభిషిక్త్ కిషోర్ కుటుంబ సమేతంగా బుధవారం ఉదయం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న కలెక్టర్ దంపతులకు ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు, సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, ప్రధానార్చకులు, ఆలయ అధికారులు నాదస్వర వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణ ల నడుమ ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తంభాన్ని కలెక్టర్ దంపతులు ఆలింగనం చేసుకున్నారు. అనంతరం బేడ మండపం చుట్టూ ప్రదక్షిణలు చేసి, అంతరాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు కలెక్టర్ దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఈవో జల్లేపల్లి వెంకట్రావు 8వ పేజీలో

# భారతీయ రైల్వేలో 5వ అత్యధిక ఆదాయం వాల్తేర్ డివిజన్ దే..

**ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1600 కోట్ల మేర పెరుగుదల -ట్రాఫిక్‌లో దేశంలో మొదటి స్థానం : డీఆర్ఎం లలిత్ బోహ్రా**



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :

వాల్తేర్ డివిజన్ చరిత్రాత్మక సరుకు రవాణా తో పాటు ప్రయాణికుల రికార్డులు నమోదు చేసిందని డి ఆర్ ఎం లలిత్ బోహ్రా తెలిపారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆపరేషనల్ తో పాటు పనితీరు మైలు రాయి సాధించామన్నారు. వాల్తేర్ డివిజన్ చరిత్రాత్మక సరుకు రవాణా తోపాటు ప్రయాణికుల ప్రయాణికుల రద్దీ అధికంగా ఉన్నాయని చెప్పారు. అన్ని లోడింగ్ లక్ష్యాలను అధిగమిస్తూ, ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటిసారిగా 85.1 మిలియన్ టన్నుల లోడింగ్ సాధించింది అన్నారు. ఇది డివిజన్ చరిత్రలో ఒక విశిష్ట ఘట్టం గా ఆయన పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 17.25 శాతం వృద్ధి నమోదు చేసింది అని ఆయన తెలిపారు. లోడింగ్ తోపాటు అన్‌లోడింగ్ కలిపి 150 మిలియన్ టన్నులు దాటడం మరో రికార్డు అని, ఇది గత సంవత్సరంతో పోలిస్తే 17.4 శాతం అధికం అని తెలియజేశారు. రూ.10,422.56 కోట్ల ఆదాయం సాధించి, 18.75% వృద్ధితో భారతీయ రైల్వేలో ఆదాయం , లోడింగ్‌లో 5వ స్థానంలో నిలిచి కొత్త రికార్డు 8వ పేజీలో

# గ్రేటర్‌లో ఇక.. 120 వార్డులు




(ప్రభాతవార్త-విశాఖపట్నం)

గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్(జీవీఎంసీ)లో వార్డుల సంఖ్య పెరగనుంది. 2011 జనగణనను పరిగణనలోకి తీసుకొని వార్డుల్లోని జనాభాను నిర్ధారించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో వున్న మున్సిపాలిటీల్లో, కార్పొరేషన్లలో, నగర పంచాయతీల్లో వార్డుల సంఖ్యను పెంచుతూ ప్రభుత్వం ఇటీవల జీవో 65ను జారీ చేసిన విషయం విదితమే. తాజాగా బుధవారం రాష్ట్రంలో 13 కార్పొరేషన్లలో వున్న జనాభాను దృష్టిలో వుంచుకొని, వార్డుల సంఖ్యను పెంచుతూ రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్(జీవీఎంసీ)కు 120 వార్డులు ఖరారు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇకపై ఈ 120 వార్డులకు తగ్గట్టు వార్డులు విభజన రూపకల్పన పూర్తిచేశాక ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు పురపాలక శాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లకు ఉత్తర్వులు జారీ చేసింది. జనాభా ప్రాతిపదికన కొత్త వార్డుల విభజన జరగనుంది. కనీస వార్డుల సంఖ్య 23 నుంచి గరిష్టంగా 52 వరకు పెంపునకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

**ప్రస్తుత జనాభా 24లక్షలు!**

జీవీఎంసీ పరిధిలో ప్రస్తుతం 24లక్షల మేర జనాభా వుంది. 2011 జనగణనను పరిగణనలోకి తీసుకుంటే.. 18 లక్షల మేర జనభా వున్నట్లు అంచనా. 15లక్షలకు పైగా జనభా వున్నట్లు అయితే.. 120 వార్డులుగా విభజించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో, 2011 జనగణనను పరిగణనలోకి తీసుకుంటే ఒక్కొక్క వార్డుకు 15 వేలు చొప్పున జనాభాను విభజించాల్సి వుంది. ప్రస్తుత జనాభాను పరిగణనలోకి తీసుకుంటే.. ఒక్కొక్క వార్డు జనాభా 20 వేల వరకు వుండే అవకాశముంది. జీవీఎంసీలో భీమిలి గ్రామీణ ప్రాంతం, ఆనందపురం, పద్మనాభం, పెందుర్తి మండలాల్లో విలీనం జరిగే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. విలీనం అవుతాయనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండానే.. ప్రస్తుతమున్న 98 వార్డుల పరిధిని 120 వార్డులుగా విభజించనున్నారు. ఒక వేళ ఆ మండలాలు జీవీఎంసీలో విలీనం జరిగినట్లయితే.. మరో 20 వార్డులు పెరిగే అవకాశమున్నట్టు తెలుస్తోంది.

**వార్డుల విభజన నివేదిక తక్షణం అందించాలంటూ ఆదేశం**

తాజాగా 98 వార్డులను 120 వార్డులుగా 8వ పేజీలో

# త్వరలోనే కణితి రోడ్డు విస్తరణ పనులు



**వంటిల్లు జంక్షన్ - జగ్గు జంక్షన్ మధ్య 1.3 కిలోమీటర్ల మేర అభివృద్ధి -జీవీఎంసీ కమిషనర్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పర్యటన**

గాజువాక,మార్చి 1,ప్రభాతవార్త :

గాజువాక జోన్ పరిధిలోని కణితి రోడ్డు విస్తరణ పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో కలిసి వంటిల్లు జంక్షన్ నుంచి జగ్గు జంక్షన్ వరకు ప్రతిపాదించిన 1.3 కిలోమీటర్ల మేర రోడ్డును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కణితి రోడ్డులో నిత్యం వాహనాల రద్దీ విపరీతంగా ఉంటోందని, రోడ్డు ఇరుకుగా 8వ పేజీలో

# 29వ వార్డులో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ


8లో

# జన్ విశ్వాస్ బిల్లు 2026కు విశాఖ ఎంపీ శ్రీభరత్ మద్దతు



విశాఖపట్నం -ప్రభాతవార్త

జన్ విశ్వాస్ (సవరణ నిబంధనలు) బిల్లు దేశంలో చట్టపరమైన సంస్కరణలకు మరో ముఖ్యమైన ముందడుగని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ పేర్కొన్నారు. బుధవారం లోక్ సభలో బిల్లుపై చర్చించి ఆమోదించేందుకు తీసుకువచ్చిన అంశంపై ఎం.పి శ్రీభరత్ ప్రసంగించారు. సంస్కరణలు ఒకసారి జరిగే ప్రక్రియ కాదని, అవి నిరంతరంగా కొనసాగాల్సిన అవసరం ఉందని ఆయన సభలో స్పష్టం చేశారు. 2023లో వచ్చిన జన్ విశ్వాస్ చట్టం మొదటి అడుగు కాగా, ప్రస్తుతం ఈ బిల్లు ఆ దిశలో మరొక కీలక ముందడుగుగా నిలుస్తుందని తెలిపారు. మారుతున్న ఆర్థిక, సామాజిక పరిస్థితులకు 8వ పేజీలో

# సామాజిక పెన్షన్ల పంపిణీ



సింహాచలం, ఏప్రిల్ 1 , ప్రభాతవార్త

స్థానిక గాంధీ నగర్‌లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం ముం దుంటుందని ఆయన చెప్పారు. ప్రతి నెల 65 లక్షల మందికి రూ.2,900 కోట్ల చొప్పున వివిధ రకాల పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 1,58,186 మందికి 58.46 కోట్ల పెన్షన్లు ఇస్తున్నామని వెల్లడించారు. నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులు, వికలాంగులకు ప్రతి నెల ఇచ్చే పెన్షన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, మాజీ కార్పొరేటర్ పీవీ నరసింహం, వార్డు అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**సృష్టి క్షేత్రం పనులపై అక్కసు..** 9లో

# విశాఖ అభివృద్ధికి.. ప్రజల సంక్షేమానికి కంకణబద్ధుడినై పనిచేస్తా...



**బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్**

విశాఖపట్నం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కంకణబద్ధుడినై పని చేస్తానని, ప్రతి పథకం నిజమైన లబ్ధిదారులకు చేరేలా, అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ పేర్కొన్నారు. నూతన కలెక్టర్ గా బుధవారం మధ్యాహ్నం తన ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా సమగ్ర అభివృద్ధి తన ప్రాధాన్యతగా ఉంటుందని స్పష్టం చేశారు. విశాఖపట్నం రాష్ట్రానికి మాత్రమే 9వ పేజీలో

# గాజువాకలో ఎల్ఐసీ ఏజెంట్‌పై యాసిడ్ దాడి

**సీసీటీవీలో నిందితుడి చర్యలు రికార్డు -ఆర్‌కే ఆసుపత్రిలో చికిత్స -వ్యక్తిగత విభేదాలే దాడికి కారణం..?**



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖపట్నం నగరంలోని గాజువాక పరిధి అక్కిరెడ్డిపాలెం మల్లమ్మగుడి సమీపంలో ఎల్ఐసీ ఏజెంట్‌పై జరిగిన యాసిడ్ దాడి కలకలం రేపింది. రాత్రి సమయంలో ఇంటి బయట కూర్చున్న వెంకట అప్పారావు అనే ఎల్ఐసీ ఏజెంట్‌పై మాస్క్ ధరించిన గుర్తుతెలియని 8వ పేజీలో

# అమరావతి.. ఆంధ్రుల ఆత్మగౌరవ పతాక



గాజువాక,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :

అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ లోక్‌సభ బిల్లును ఆమోదించడం ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు దక్కిన విజయమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. "నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ - నా రాజధాని అమరావతి" అని ప్రతి ఆంధ్రుడు గర్వంగా చెప్పుకునే చారిత్రాత్మక ఘట్టమిదని ఆయన అభివర్ణించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ.. రాజధాని విషయంలో కేంద్రం ఇచ్చిన స్పష్టతతో రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది పడిందన్నారు.

**త్యాగాలకు దక్కిన గౌరవం**

అమరావతి నిర్మాణం కేవలం ఇటుకలు, సిమెంట్‌తో కూడుకున్నది కాదని.. అది రైతుల త్యాగాలు, మహిళల కన్నీళ్లు, ప్రజల కలల ప్రతిరూపమని పల్లా గుర్తుచేశారు. ఐదేళ్ల పాటు సాగిన శాంతియుత ఉద్యమానికి, రైతుల దీక్షలకు ఈ రోజు న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. గత పాలనలో నెలకొన్న అనిశ్చితికి తెర పడిందని, ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు.

**మళ్లీ రాజధాని 'డ్రామా' మొదలైంది!**

గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని గందరగోళంలోకి నెట్టి అభివృద్ధిని పడకేయించిందని పల్లా ధ్వజమెత్తారు. "మళ్లీ ఇప్పుడు 'మావిగన్' అంటూ మూడు రాజధానుల పేరుతో జగన్ రెడ్డి కొత్త నాటకానికి తెరలేపారు. ఇది ప్రజలను తప్పుదారి పట్టించే కుతంత్రమే. పరిపాలనను ముక్కలు చేసి అయోమయం సృష్టించడం ఆయన నైజం. ప్రజలంతా తస్మాత్ జాగ్రత్తగా ఉండాలి" అని హెచ్చరించారు. అమరావతి 8వ పేజీలో

**కేంద్రం స్పష్టీకరణపై ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హర్షం -మళ్లీ 'మూడు' డ్రామాలతో జగన్ రెడ్డి కుతంత్రాలు.. ప్రజలు జాగ్రత్త**

# పేదల కళ్లలో సంతోషమే ప్రభుత్వ ధ్యేయం

8లో

# గంటాను కలిసిన డైరక్టర్ సుకుమార్

# ఈస్ట్ షిరిడి సాయి సంస్థాన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

8లో

# ఆకట్టుకున్న చాగంటి ఆధ్యాత్మిక ప్రవచనాలు



అనకాపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ మైదా నంలోబుదవారం రాత్రి ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు బాగా అలరించాయి. జిల్లా నలుమూలల నుండి వేలాది మంది భక్తులు హాజరై భక్తి పరవశంలో మునిగిపోయారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చాగంటి కోటేశ్వరరావు కి ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ప్రవచనాల్లో భాగంగా చాగంటి కోటేశ్వరరావు హిందూ ధర్మం, పురాణాల ప్రాముఖ్యత, మన సంస్కృతి విలువలను సులభమైన భాషలో వివరిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక బోధనలు చేశారు. మనిషి జీవితంలో ధర్మం, భక్తి, నైతిక విలువలు ఎంత ముఖ్యమో వివరించారు. ప్రత్యేకంగా కుటుంబ బంధాలు, 8వ పేజీలో

# 'గ్రేటర్'లో ఆస్థి పన్ను బకాయిదారులకు.. మరో అవకాశం

**50 శాతం వడ్డీ మాఫీ పథకాన్ని మరో నెల రోజులు పొడిగింపు -పొడిగింపుతో మరో రూ.30 కోట్లు ఆదాయం పెరగొచ్చునని అంచనా -మార్చి 31వ తేదీ అర్ధరాత్రి నాటికి రికార్డు స్థాయిలో రూ.622 కోట్లు ఆస్థి పన్ను వసూళ్ళు**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలోని ఆస్థి పన్ను చెల్లింపుదారులకు ప్రభుత్వం మరో భారీ ఊరట నిచ్చింది. ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ 50 శాతం మాఫీ అవకాశాన్ని మార్చి 31వ తేదీ వరకూ ప్రభుత్వం కల్పించింది. దీంతో రికార్డు స్థాయిలో ఆస్థి పన్ను వసూలైంది. ఆస్థి పన్ను బకాయిదారుల స్పందనను పరి గణనలోకి తీసుకొని.. ఆస్థి పన్ను పై 50 శాతం వడ్డీ మాఫీ పథకాన్ని మరో నెల రోజులు పాటు పొడిగిస్తూ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ బుధవారం మెమో విడుదల చేశారు. 50 శాతం వడ్డీ మాఫీ అవకాశం మరోమారు కల్పించిన నేపథ్యంలో జీవీఎంసీ పరిధిలో మరో రూ.30 కోట్ల మేర ఆస్థి పన్ను బకాయిలు వసూలయ్యే అవకాశమున్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. గడిచిన 2025-26 సంవత్సరం మార్చి 31వ తేదీ అర్ధరాత్రి నాటికి రూ.622 కోట్లు మేర ఆస్తి పన్ను వసూళ్లు అయింది. జీవీఎంసీ పరిధిలో 6 లక్షల 2 వేల 937 ప్రైవేట్ ఆస్తి పన్ను అసెస్మెంట్ ద్వారా మార్చి 31 తేదీ అర్ధరాత్రి నాటికి రూ 620 కోట్లు వసూలు చేశారు. నెల రోజుల పాటు ఆస్తి పన్నుపై 50 శాతం వడ్డీ మాఫీను ప్రకటించడంతో పన్నులు వసూళ్లకు మరింత దోహదపడుతుందని 'గ్రేటర' రెవెన్యూ అధికారులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

# మన శంకర వరప్రసాద్ గారు అర్ధ శతదినోత్సవ వేడుక



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమా 50 రోజుల వేడుకను చిరంజీవి ఫ్యాన్స్ నగరంలోని సోమ ఫంక్షన్ హాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ లు అతిథులుగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ వింటేజ్ చిరంజీవిని గుర్తు చేసిన సినిమా సంక్రాంతికి రిలీజై సునామీ సృష్టించిందన్నారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ మన శంకర వరప్రసాద్ గారు తెలుగు ప్రేక్షకుల సంక్రాంతిని మరింత శోభాయమానం చేసిందన్నారు. ఎన్.ఆర్.కె.రెడ్డి, వీర్రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గ్రేటర్‌లో ఇక 120 వార్డులు..

7వ పేజీ తరువాయి ..

నిర్ధారిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో.. 120 వార్డులు తగినట్లు జనాభా(హద్దులు)ను విభజిస్తూ, తక్షణం ఈ వివరాలను అందించాలంటూ ఇక్కడున్న టౌన్ ప్లానింగ్ యంత్రాంగాన్ని సీడిఎంఏ ఆదేశించింది. ఈ మేరకు గురువారం నుంచి టౌన్ ప్లానింగ్ సిబ్బంది వార్డుల విభజన ప్రక్రియ పనుల్లో నిమగ్నం కానుంది. ప్రభుత్వం ఆదేశాల మేరకు వారం రోజుల్లో వార్డుల విభజన ప్రక్రియను పూర్తిచేయగలమా? లేదా? అనే అంశంపై టౌన్ ప్లానింగ్ యంత్రాంగం తర్జనభర్జన పడుతోంది.

## 29వ వార్డులో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ

7వ పేజీ తరువాయి ..

29వ వార్డు శ్రీరంగాపురం ఏరియాలో ఎన్.టి.ఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ పాల్గొని అర్హులకు ఫించన్లు ఇవ్వడం జరిగింది. పేద కుటుంబాలకు ప్రతి నెల 1వ తేదీన ఉదయం 6 గంటల నుండి సచివాలయం సిబ్బందితో పేద, వికలాంగ, వితంతు ఫించన్లు ఇచ్చి కూటమి ప్రభుత్వం వారికి ఆర్థికంగా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పేద కుటుంబాలు బంగారు కుటుంబాలుగా నామకరణం చెందాయని ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ తెలియజేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఉన్న అర్హులందరికీ కూడా ఫించన్లు వచ్చే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడు తుందని తెలియజేశారు. పొద్దు పొడవక ముందే సచివాలయం సిబ్బంది కుటుంబ సభ్యుల లాగ అర్హులం దరికీ ఈ ఫించన్లు పంపిణీ చేయడం చాలా ఆహ్లాదకరమైన విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌తో పాటు జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, పద్మావతి, 29వ వార్డు కట్ ఇంచార్జి గొలగాని రవిశ్వరావు, మాజీ కార్పొరేటర్ బుద్ధల అనురాధ, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉరికిటి గణేష్, జనసేన అధ్యక్షులు అంగటి శ్రావణ్ కుమార్,కూటమి నాయకులు మురళి కృష్ణ, కిలానీ వెంకటేష్,నడుపురి రాజు,కర్రి చిన్ని, శ్రీకాంత్, పడిమి కిషోర్, మజ్జి శ్రీను, మెకానిక్ అప్పలరాజు, శ్రీకాంత్, సుమంత్, లక్ష్మణ్, ఒమ్మి సాయి, భార్గవ్, కమల్, నరేష్, సచివాలయం సిబ్బంది, ఆర్.పిలు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న నూతన జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ దంపతులు

7వ పేజీ తరువాయి ..

కలెక్టర్ దంపతులకు శేష వస్త్రం కప్పి సత్కరించారు. స్వామివారి ప్రసాదంతో పాటు, జ్ఞాపికగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

## భారతీయ రైల్వేలో 5వ అత్యధిక ఆదాయం వాల్తేర్ డివిజన్ దే..

7వ పేజీ తరువాయి ..

సృష్టించింది అని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రయాణికుల సంఖ్య 33.42 మిలియన్లకు పెరిగి 6.6% వృద్ధి నమోదయిందని. గత 21 సంవత్సరాల్లో అత్యధికంగా రూ.881.37 కోట్ల ప్రయాణికుల ఆదాయం సాధించి, గత సంవత్సరం కంటే 8.71% పెరుగుదల చూపించింది అని తెలియజేశారు. డివిజన్ మొత్తం ఆదాయం రూ.11,598.07 కోట్లకు చేరి, గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 17% అధికంగా ఉంది ఉంది అని తెలిపారు. క్యాటరింగ్ (రూ.9.81 కోట్లు), నాన్-ఫేర్ రెవెన్యూ (రూ.11.14 కోట్లు), టికెట్ చెకింగ్ (రూ.26.21 కోట్లు), పార్కింగ్ (రూ.4.26 కోట్లు), సండ్రీ రెవెన్యూ (రూ.27.63 కోట్లు) రంగాల్లో ఉత్తమ ప్రదర్శన కనపరిచిందన్నారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌కు ప్లాటినం రేటింగ్ గ్రీన్ స్టేషన్ సర్టిఫికేషన్ లభించింది; అలాగే బి ఎల్ డబ్ల్యు ఎలక్ట్రిక్ లోకో "బ్యూటీ కాంటెస్ట్"లో ఈ ఎల్ ఎస్ /విశాఖపట్నం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది అని అన్నారు. ప్రధాన మౌలిక వసతులు , అభివృద్ధి మరింత అభివృద్ధి చేసామన్నారు. విశాఖపట్నంలోని వైశాఖీ రైల్వే కాలనీలో కొత్త రైల్వే అధికారుల నివాస సముదాయం ప్రారంభించమన్నారు. బొబ్బిలిలో కొత్త ఆర్పిఎఫ్ అవుట్‌పోస్ట్ ప్రారంభించబడిందని ఆయన తెలిపారు. విశాఖపట్నం ప్రాంతంలో అదనపు లైన్లు, ఫ్లైఓవర్లు, స్టేషన్ అప్‌గ్రేడ్లు వంటి పలు ముఖ్య ప్రాజెక్టులు మంజూరు చేయబడతాయన్నారు. అమృత భారత్ స్టేషన్ పథకం కింద 15 స్టేషన్లు అభివృద్ధికి ఎంపికయ్యాయి అని తెలిపారు. విజయనగరం రైల్వే స్టేషన్‌లో ఐఆర్సిటిసి డార్మిటరీ రిటైరింగ్ రూమ్ సదుపాయం ప్రారంభించామన్నారు. ట్రైన్లలో శుభ్రమైన టీ, కాఫీ వెండింగ్ సిస్టమ్ ప్రవేశపెట్టావని రైల్‌వన్ యాప్ ద్వారా డిజిటల్ చెల్లింపులతో బుక్ చేసిన అన్‌రిజర్వ్డ్ టికెట్లపై 3 శాతం తగ్గింపు (జనవరి--జూలై 2026) జరిగిందన్నారు. పండుగలు, సెలవుల్లో ప్రయాణికుల రద్దీని నిర్వహించడానికి 400 అదనపు కోచ్‌లు 300 ప్రత్యేక రైళ్లు నడపబడ్డాయి అని పేర్కొన్నారు. తిలారు, హరిశ్చంద్రపురం, పాతపట్నం స్టేషన్లలో ప్రయోగాత్మక ఆపివేతలు అమలు చేసి కనెక్టివిటీ మెరుగుపరిచామన్నారు. ప్రత్యేక రైళ్లుగా నడుస్తున్న కొన్ని రైళ్లను వారాంత రైళ్లుగా మారాయని మరిన్ని రైళ్లు వస్తాయని అన్నారు విశాఖపట్నం స్టేషన్‌లో స్లీపింగ్ పాడ్స్ ఏర్పాటు చేసామని అరకు (ఆంధ్రప్రదేశ్), కొరాపుట్ (ఒడిశా) స్టేషన్లలో ఓఎస్ఓపి స్టాల్స్ ఏర్పాటు చేసి స్థానిక కాఫీ బ్రాండ్లను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఎం తోపాటు రైల్వే ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## జన్ విశ్వాస్ బిల్లు 2026కు..

7వ పేజీ తరువాయి ..

అనుగుణంగా చట్టాలు కూడా మారాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. చిన్న తప్పిదాలను నేరాలుగా పరిగణించే విధానాన్ని మార్చి, నమ్మకంపై ఆధారపడ్డ వ్యవస్థను నిర్మించడం ఈ బిల్లులో ప్రధాన లక్ష్యమని చెప్పారు...భారతదేశంలో వ్యాపారం సులభతరం చేసే దిశగా ఇప్పటికే గణనీయమైన పురోగతి సాధించబడిందని, 2014లో 142వ స్థానం నుండి 2020లో 63వ స్థానానికి చేరుకోవడం దీనికి నిదర్శనమ ని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా వేగవంతమైన అనుమతులు, రెడ్ టేపిజాన్ని తగ్గించడం ద్వారా పెట్టు బడులకు అనుకూల వాతావరణం ఏర్పడిందని పేర్కొన్నారు. దేశంలో సుమారు 420 కేంద్ర చట్టాలలో దాదాపు 6000 నేరాలు ఉన్నాయని, వీటిలో అనేక చిన్నపాటి విధానపరమైన తప్పిదాలే అయినప్పటికీ క్రిమి నల్ కేసులుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో సుమారు 5.49 కోట్ల పెండింగ్ క్రిమినల్ కేసులు ఉండటం న్యాయ వ్యవస్థపై తీవ్ర భారం మోపుతున్నదని చెప్పారు. ఈ బిల్లు ద్వారా చిన్నపాటి తప్పిదాలను డీక్రిమినలైజ్ చేయడం ద్వారా కోర్టులపై ఒత్తిడి తగ్గి, నిజమైన నేరాలపై దృష్టి కేంద్రీకరించవచ్చని తెలిపారు. ఈ బిల్లు ద్వారా మొత్తం 79 కేంద్ర చట్టాలలోని 784 నిబంధనల్లో సవరణలు ప్రతిపాదించబడగా, అందులో 717 నిబంధనలను డీక్రిమినలైజ్ చేయడం ద్వారా వ్యాపార సౌలభ్యాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం, మోటార్ వాహనాల చట్టం, ఫుడ్ సేఫ్టీ చట్టాలలో చేసిన మార్పులు చిన్న వ్యాపారులకు, సాధారణ ప్రజలకు ఉపశమనం కలిగిస్తాయని చెప్పారు. ముఖ్యంగా చిన్న వ్యాపారులు, స్ట్రీట్ వెండర్లపై అనవసర కేసులు తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ బిల్లు బాధ్యతను తగ్గించేది కాదని, కానీ అవసరం లేని అడ్డంకులను తొలగించి వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చేదిగా ఉందని తెలిపారు. అమలు దశలో అధికారుల దృక్పథంలో మార్పు రావాల్సిన అవసరం ఉందని, శిక్షణ, ప్రోత్సాహకాలు పెంచాలని సూచించారు. ముఖ్యంగా మీవీజు రంగానికి మరింత మద్దతు అవసరమని, దేశ జీడీపీలో సుమారు 30% వాటా కలిగిన ఈ రంగం భారీ ఉపాధి అవకాశాలను కల్పిస్తోందని తెలిపారు. మొత్తంగా, ఈ బిల్లు సాధారణ ప్రజలకు న్యాయం వేగంగా, సులభంగా అందేలా చేయడమే లక్ష్యంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఎంఎస్ఎంఈల అభివృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థకు కీలక మైనదన్నారు.. ఎంఎస్ఎంఈల కోసం నిబంధనల పాటింపును మరింత సరళంగా, తేలికగా చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇలా చేయడం వల్ల వ్యాపారులు సమయం వృథా చేయకుండా, తమ వ్యాపార నిర్వహణ మరియు విస్తరణపై పూర్తి దృష్టి పెట్టగలరని ఆయన అన్నారు. కీలక సంస్క రణలను ముందుకు తీసుకువెళ్తున్న కేంద్ర మంత్రి శ్రీ పీయూష్ గోయల్‌ని ఆయన అభినందించారు. చట్టాన్ని ఆమోదించడం మాత్రమే సరిపోదని, దాని నిజమైన ఫలితాలు క్షేత్రస్థాయిలో అమలుపై ఆధారపడి ఉంటాయని శ్రీభరత్ స్పష్టం చేశారు. అధికారులు, నియంత్రణ సంస్థలు, సంబంధిత యంత్రాంగం ఈ మార్పులను సానుకూల దృక్పథంతో స్వీకరించి అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సంస్కరణలు ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగాలని, మరిన్ని చట్టాలను సమీక్షించి కాలం చెల్లిన నిబంధనలను తొలగిస్తూ ఆధునిక, సమతుల్య న్యాయ వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. చివరిగా, "సుపరిపాలన అనేది కేవలం చట్టాల సంఖ్యలో కాదు, వాటిని ఎంత న్యాయంగా, వివేకవంతంగా అమలు చేస్తున్నామన్న దానిలోనే ఉంటుంది. ఈ బిల్లు ఆ దిశగా తీసుకున్న ఒక బలమైన అడుగు" అని ఎం.పి శ్రీభరత్ పేర్కొన్నారు.

## ఈస్ట్ షిరిడి సాయి సంస్థాన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

### కూర్మన్నపాలెం నుండి అనంతపురం వరకు ట్రాఫిక్ కానిస్టేబుల్ లకు మజ్జిగ, అరటి పండ్లు, దద్దోజనం పంపిణీ -కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏసిపి ప్రవీణ్ కుమార్

విశాఖపట్నం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త




ప్రజా సేవకై ఎండలో ట్రాఫిక్ క్రమబద్ధీకరిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ లకు మజ్జిగ పంపిణీ చేయడం గొప్ప విషయమని ట్రాఫిక్ ఏసిపి ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం మద్దిలపాలెం కూడలిలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రవీణ్ కుమార్ ఆయన సిబ్బంది సిఐలు ఎస్ఐలతో కలిసి ప్రారంభించారు. ముందుగా కొంతమంది కానిస్టేబుల్ లకు మజ్జిగను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా బోత్రా షిప్పింగ్ ప్రోత్సాహంతో శ్రీ షిరిడి సాయి సంస్థాన్ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మజ్జిగతో పాటు రెండు అరటి పండ్లు , దద్దోజనం ప్రసాదం కూడా అందిస్తున్నారని ఆయన చెప్పారు. ఎండలో ట్రాఫిక్ ను అదుపు చేస్తూ అలసి ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ లకు ఇది చాలా ఊరటిగా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజాసేవలో ఉన్నవారికోసం ఈ తరహా ఆలోచన చేసేనా బొత్రా షిప్పింగ్ యాజమాన్యాన్ని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీసులతోపాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చాగంటి ఆధ్యాత్మిక ప్రవచనాలు

7వ పేజీ తరువాయి ..

తల్లిదండ్రుల పట్ల గౌరవం, సమాజంలో మన బాధ్యతల గురించి చక్కగా వివరించి ప్రేక్షకులను ఆలోచింపజేశారు. అలాగే అమ్మవారి మహిమ, కొత్త అమావాస్య జాతర విశిష్టతను వివరిస్తూ భక్తి మార్గంలో నడవాలని సూచించారు. ఆయన ప్రవచన శైలి సరళంగా, హాస్యంతో కలగలిపి ఉండడంతో సభలోని వారిని ఆకట్టుకుంది. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ, చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని, ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి అవసరమని తెలిపారు.

## త్వరలోనే కణితి రోడ్డు విస్తరణ పనులు

7వ పేజీ తరువాయి ..

ఉండటంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజావసరాల దృష్ట్యా ఈ విస్తరణ పనులను త్వరితగతిన చేపట్టాలని కోరారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ.. ఈ మార్గంలో రోడ్డు విస్తరణకు సంబంధించి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. పనుల నిర్వహణలో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ సమయంలో ప్రజలకు, రవాణాకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్. శేషాద్రి, డీసీపీ మధుసూదన్ రావు, ఏసీపీ వెంకట్రావు, పర్యవేక్షక ఇంజినీరు రాయలు బాబు, ఇతర జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## గాజువాకలో ఎల్ఐసీ ఏజెంట్‌పై యాసిడ్ దాడి

7వ పేజీ తరువాయి ..

వ్యక్తి ఒక్కసారిగా వచ్చి యాసిడ్ చల్లి పరారైన ఘటన చోటుచేసుకుంది.దాడి వల్ల ముఖం, మెడ భాగాల్లో గాయాలపాలైన వెంకట అప్పారావును కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ఆర్‌కే ఆసుపత్రికి తరలించారు.

ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాల్లో నిందితుడు నేరుగా బాధితుడి వద్దకు చేరుకుని చేతిలో తెచ్చుకున్న ద్రవాన్ని ముఖంపై చల్లి పరుగెత్తుకుంటూ వెళ్లిన దృశ్యాలు స్పష్టంగా నమోదయ్యాయి. దాడి జరిగే ముందు కొద్దిసేపు పరిసరాలను గమనించినట్లు కూడా వీడియోలో కనిపించినట్లు సమాచారం. బాధితుడి ఫిర్యాదు మేరకు గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వ్యక్తిగత విభేదాల కోణంలోనూ, పూర్వ పరిచయాల ఆధారంగానూ విచారణ కొనసాగిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడి గుర్తింపుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి.

## పేదల కళ్లలో సంతోషమే ప్రభుత్వ ధ్యేయం

### కూటమి ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు -ఏపీటీడీపి అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక,ఏప్రిల్ 1,ప్రభాతవార్త



పేదల కళ్లలో సంతోషం నింపడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. జీవీఎంసీ 86వ వార్డు షకీలా జంక్షన్ వద్ద వార్డు పార్టీ అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ అధ్యక్షతన బుధవారం జరిగిన 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పల్లా శ్రీనివాస రావు మాట్లా డుతూ.. రాష్ట్రంలో ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, ఇచ్చిన మాట ప్రకారం ఒకటో తేదీనే అర్హులం దరికీ పింఛన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. క్లస్టర్ ఇంచార్జ్ వేగుంట శ్రీనివాసరావు, వార్డు కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షుడు కొర్లాన రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగార్జున వెంకటేష్, బీసీ సెల్ అధ్యక్షుడు సుబ్బయ్య, జన సేన వార్డు ఇంచార్జ్ కాదా శ్రీనివాస్, నాయకులు గంధం వెంకటరావు, బీజేపీ నాయకుడు అశోక్ పాల్గొన్నారు.



## గంటాను కలిసిన డైరక్టర్ సుకుమార్

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును స్టార్ డైరక్టర్ సుకుమార్ ఎంవీపీ కాలనీ నివాసంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన అంశాలు వారు మధ్య చర్చకు వచ్చాయి. విశాఖ సినిమా షూటింగ్ లకు అనువైన ప్రదేశమని పేర్కొన్నారు. బ్లాక్ బస్టర్ సినిమాలతో దేశవ్యాప్త క్రేజ్ తీసుకువచ్చిన సుకుమార్ భవిష్యత్ లో మరిన్ని సక్సెస్ ఫుల్ సినిమాలు తియ్యాలని గంటా ఆకాక్షించారు. సుకుమార్ ను శాలువా కప్పి సన్మానించారు. మైత్రి మూవీ మేకర్స్ నవీన్ ఎర్నేని కూడా ఉన్నారు.

## అమరావతి.. ఆంధ్రుల ఆత్మగౌరవ పతాక

7వ పేజీ తరువాయి ..

బిల్లు ఆమోదానికి సహకరించిన ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాకు పల్లా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతర కృషి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మద్దతు, మంత్రి లోకేష్ చొరవతోనే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. రాజధానిపై ఉన్న అన్ని అనుమానాలకు ఇక స్వస్తి పలికి, స్వర్ణాంధ్ర నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

THIS IS A PUBLIC ANNOUNCEMENT FOR INFORMATION PURPOSES ONLY AND IS NOT A PROSPECTUS ANNOUNCEMENT. THIS DOES NOT CONSTITUTE AN INVITATION OR ISSUE TO ACQUIRE, PURCHASE OR SUBSCRIBE TO SECURITIES.
THIS PUBLIC ANNOUNCEMENT IS NOT INTENDED FOR RELEASE PUBLICATION OR DISTRIBUTION, DIRECTLY OR INDIRECTLY, OUTSIDE INDIA.

**PUBLIC ANNOUNCEMENT**

Please scan the QR Code to view the DRHP and Draft Abridged Prospectus

**RATNADHAR INFRA LIMITED**
**(Formerly known as Ratnadhar Infra Private Limited)**
**CIN: U45400AP2013PLC090622**

Our Company was originally incorporated as 'Ratnadhar Infra Private Limited' as private limited company in Kanuru under the provisions of the Companies, Act, 1956, pursuant to a certificate of incorporation dated October 19, 2013, issued by Registrar of Companies, Andhra Pradesh. Subsequently, our Company was converted into a public limited company pursuant to a special resolution passed by our Shareholders at an Extra Ordinary General Meeting held on August 02, 2025 and the name of our Company was changed to "Ratnadhar Infra Limited". A fresh certificate of incorporation consequent upon conversion from Private Limited Company to Public Limited Company dated September 01, 2025, was issued by the Assistant Registrar of Companies/Deputy Registrar of Companies/Registrar of Companies, Central Processing Centre. The Corporate Identification Number of our company is U45400AP2013PLC090622. For further details see, **"History and Certain Corporate Matters"** on page 182 of the Draft Red Herring Prospectus.

**Registered Office:** Door No. 2-122/5/5, P. No. 26, 1st Floor, Revenue Ward 56, Laxmi Nagar, Aganampudi, Gajuwaka ,Visakhapatnam, , Andhra Pradesh, India, 530053; **Tel:** +91 9063691027;
**Website:** www.ratndharinfra.com ; Contact Person: Mrs.Nikita Dosi, Company Secretary and Compliance Officer; **E-mail:** cs@ratnadharinfra.com

**OUR PROMOTERS: MR. K SASIDHAR AND MRS. KOPANATHI HARITHARATNA**

**"THE ISSUE IS BEING MADE IN ACCORDANCE WITH CHAPTER IX OF THE SEBI ICDR REGULATIONS (IPO OF SMALL AND MEDIUM ENTERPRISES) AND THE EQUITY SHARES ARE PROPOSED TO BE LISTED ON SME PLATFORM OF BSE LIMITED"**

**THE ISSUE**

**INITIAL PUBLIC ISSUE OF UPTO 53,75,000 EQUITY SHARES OF FACE VALUE OF Rs. 5 /- EACH ("EQUITY SHARES") OF RATNADHAR INFRA LIMITED(FORMERLY KNOWN AS RATNADHAR INFRA PRIVATE LIMITED) ("RATNADHAR OR THE "OUR COMPANY" OR THE ISSUER) FOR CASH AT A PRICE OF Rs. [•] PER EQUITY SHARE (INCLUDING SHARE PREMIUM OF Rs. [•] PER EQUITY SHARE) ("THE ISSUE PRICE") , AGGREGATING UPTO TO Rs. [•] LAKHS ("THE ISSUE"), OF WHICH [•] EQUITY SHARES OF FACE VALUE OF Rs. 5 /- EACH FOR CASH AT A PRICE Rs. [•] PER EQUITY SHARE INCLUDING SHARE PREMIUM OF Rs. [•]/- PER EQUITY SHARE AGGREGATING TO Rs. [•] LAKHS WILL BE RESERVED FOR SUBSCRIPTION BY THE MARKET MAKER TO THE ISSUE (THE "MARKET MAKER RESERVATION PORTION"). THE ISSUE LESS MARKET MAKER RESERVATION PORTION I.E. NET ISSUE OF UPTO [•] EQUITY SHARES OF FACE VALUE OF Rs. 5/- EACH AT PRICE OF Rs. [•] PER EQUITY SHARE INCLUDING SHARE PREMIUM OF Rs. [•] PER EQUITY SHARE AGGREGATING TO Rs. [•] LAKHS IS HEREINAFTER REFERRED TO AS THE "NET ISSUE". THE ISSUE AND NET ISSUE WILL CONSTITUTE [•] % AND [•] %, RESPECTIVELY OF THE POST- ISSUE PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY.**

**THE FACE VALUE OF EQUITY SHARES IS Rs. 5/- EACH. THE ISSUE PRICE IS [•] TIMES THE FACE VALUE OF THE EQUITY SHARES.**

**THE PRICE BAND AND THE MINIMUM BID LOT WILL BE DECIDED BY OUR COMPANY IN CONSULTATION WITH THE BOOK RUNNING LEAD MANAGER WILL BE ADVERTISED IN EDITIONS OF [•] (A WIDELY CIRCULATED ENGLISH NATIONAL DAILY NEWSPAPER), [•] EDITION OF [•] (A WIDELY CIRCULATED HINDI NATIONAL DAILY NEWSPAPER) AND [•] EDITION OF [•] (A WIDELY CIRCULATED TELUGU LANGUAGE REGIONAL DAILY NEWSPAPER, TELUGU BEING THE REGIONAL LANGUAGE OF VISAKHAPATNAM WHERE OUR REGISTERED OFFICE IS LOCATED), AT LEAST TWO WORKING DAYS PRIOR TO THE ISSUE OPENING DATE AND SHALL BE MADE AVAILABLE TO THE SME PLATFORM OF THE BSE LIMITED ("BSE SME") FOR THE PURPOSES OF UPLOADING ON THEIR WEBSITE IN ACCORDANCE WITH SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (ISSUE OF CAPITAL AND DISCLOSURE REQUIREMENTS) REGULATIONS, 2018, AS AMENDED (THE "SEBI ICDR REGULATIONS").**

In case of any revision in Price Band, the Bid / Issue Period will be extended by at least 3 (three) additional Working Days after such revision in the Price Band, subject to the total Bid / Issue Period not exceeding 10 (ten) Working Days. In case of force majeure, banking strike or similar circumstances, our Company may, in consultation with Book Running Lead Manager, for reasons to be recorded in writing, extend the Bid/Issue Period for a minimum of one Working Day, subject to the Bid/Issue Period not exceeding 10 (ten) Working Days. Any revision in the Price Band and the revised Bid/Issue Period, if applicable, shall be widely disseminated by notification to the BSE SME, by issuing a press release , and also by indicating the change on the website of the BRLM and at the terminals of the Syndicate Members and by intimation to the Designated Intermediaries and the Sponsor Bank. , as applicable.

This Issue is being made through the Book Building Process, in terms of Rule 19(2)(b)(i) of the Securities Contracts (Regulation) Rules, 1957, as amended ("SCRR") read with Regulation 252, 253 and 229 (1) of the SEBI ICDR Regulations, as amended, wherein not more than 50% of the Net Issue shall be available for allocation on a proportionate basis to Qualified Institutional Buyers ("QIBs", the "QIB Portion"), provided that our Company, in consultation with the Book Running Lead Manager, allocate up to 60% of the QIB Portion to Anchor Investors on a discretionary basis in accordance with the SEBI ICDR Regulations ("Anchor Investor Portion"), of which forty percent shall be reserved for domestic mutual funds to the extent of 33.33 percent and for life insurance companies and pension funds to the extent of 6.67 percent, subject to valid Bids being received from domestic Mutual Funds and life insurance companies and pension funds at or above the Anchor Investor Allocation Price. In the event of under-subscription, or non-allocation in the Anchor Investor Portion, the balance Equity Shares shall be added to the Net QIB Portion. Further, 5% of the Net QIB Portion shall be available for allocation on a proportionate basis only to Mutual Funds, and the remainder of the Net QIB Portion shall be available for allocation on a proportionate basis to all QIBs, including Mutual Funds, subject to valid Bids being received at or above the Issue Price. However, if the aggregate demand from Mutual Funds is less than 5% of the Net QIB Portion, the balance Equity Shares available for allocation in the Mutual Fund Portion will be added to the remaining Net QIB Portion for proportionate allocation to QIBs. Further, not less than 15% of the Net Issue shall be available for allocation on a proportionate basis to Non-Institutional Bidders wherein (a) one third of the portion available to Non-Institutional Investors shall be reserved for Applicants with Application size of more than two lots and up to such lots equivalent to not more than ?10 lakhs;(b) two third of the portion available to Non-Institutional Investors shall be reserved for Applicants with Application size of more than ?10 lakhs; and (c) any unsubscribed portion in either of the sub-categories specified in clauses (a) or (b), may be allocated to Applicants in the other sub-category of Non-Institutional Investors; and not less than 35% of the Net Issue shall be available for allocation to Individual Investors in accordance with the SEBI ICDR Regulations, subject to valid Bids being received at or above the Issue Price. All potential Bidders (except Anchor Investors) are required to mandatorily utilize the Application Supported by Blocked Amount ("ASBA") process providing details of their respective ASBA accounts, and UPI ID in case of IBs using the UPI Mechanism, if applicable, in which the corresponding Bid Amounts will be blocked by the SCSBs or by the Sponsor Bank under the UPI Mechanism, as the case may be, to the extent of respective Bid Amounts. Anchor Investors are not permitted to participate in the Issue through the ASBA process. For details, see "Issue Procedure" on page 355 of this Draft Red Herring Prospectus.

This public announcement is made in compliance with Regulation 247 of the SEBI ICDR Regulations, 2018 and SEBI (ICDR) Amendment Regulations, 2025 vide notification dated March 03, 2025, and applicability of corporate governance provisions under SEBI (LODR) Regulations on SME companies to inform the public that our Company is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to undertake initial public offering of its Equity Shares pursuant to the Issue and DRHP and Draft Abridged Prospectus dated March 31,2026 , which has been filed with the SME Platform of BSE Limited.

Pursuant to SEBI (ICDR) Amendment Regulations, 2025 dated March 03, 2025 and applicability of corporate governance provisions under SEBI (LODR) Regulations on SME companies, for fulfilling all additional eligibility criteria, the DRHP filed with the SME Platform of BSE Limited (BSE SME) shall be made available to the public for comments, if any, for a period of at least 21 days, from the date of such filing by hosting it on the website of BSE at https://bsesme.com/PublicIssues/SMEIPODRHP.aspx and the website of the Company at www.ratndharinfra.com and at the website of BRLM i.e., **KREO CAPITAL PRIVATE LIMITED** at https://kreocapital.com . Our Company hereby invites the members of the public to give their comments on the DRHP filed with BSE SME with respect to disclosures made in DRHP. The members of the public are requested to send a copy of their comments to Stock Exchange, to Company Secretary and Compliance Officer of our Company and/or the BRLM in relation to the Issue on or before 5:00 P.M. on the 21st day from the aforesaid date of filing the DRHP with BSE SME.

Investment in Equity and Equity related securities involves a degree of risk and investors should not invest any fund in this Issue unless they can afford to take the risk of losing their entire investment. Investors are advised to read the risk factors carefully before taking an investment decision in the Issue. For taking an investment decision, investors must rely on their own examination of our Company and the Issue including the risks involved. The Equity Shares issued in the Issue have not been recommended or approved by the Securities and Exchange Board of India ("SEBI"). nor does SEBI guarantee the accuracy or adequacy of the Draft Red Herring Prospectus. Specific attention of the investors is invited to the section "Risk Factors" beginning on page 23 of this Draft Red Herring Prospectus.

Any decision to invest in the Equity Shares described in the Draft Red Herring Prospectus may only be taken after a Red Herring Prospectus has been filed with the ROC and must be made solely on the basis of such Red Herring Prospectus as there may be material changes in the Red Herring Prospectus from the Draft Red Herring Prospectus. The Equity Shares, when offered through the Red Herring Prospectus, are proposed to be listed on SME Platform of BSE Limited ("BSE SME"), For details of the share capital and capital structure of our Company and names of the signatories to the Memorandum of Association and the number of shares subscribed by them of our Company, see **"Capital Structure"** beginning on page 182 of this Draft Red Herring Prospectus. The liability of the members of our Company is limited. For details of the main objects of our Company as contained in our Memorandum of Association, see **"History and Certain Other Corporate Matters"** beginning on 188 of this Draft Red Herring Prospectus.

| BOOK RUNNING LEAD MANAGER TO THE ISSUE | REGISTRAR TO THE ISSUE | COMPANY SECRETARY AND COMPLIANCE OFFICER |
|---|---|---|
| **Kreo Capital Private Limited**<br>**Registered Office:** 2nd Floor, VCA Complex, Near Gate No. 08, Civil Lines, Sadar Bazar, Nagpur – 440001 . **Telephone:** 0712-2997550/0712-2997551<br>**E - mail:** publicissue@kreocapital.com<br>**Investor Grievance email ID:** office@kreocapital.com **Website:** www.kreocapital.com<br>**Contact Person:** Mr. Ayush Parakh **SEBI Registration Number:** INM000012689 | Bigshare Services Pvt. Ltd.<br>**Bigshare Services Private Limited**<br>S6-2, 6th Floor, Pinnacle Business Park, Mahakali Caves Road, next to Ahura Centre, Andheri East, Mumbai-400093, Maharashtra, India. **Tel:** +91 22 6263 8200<br>**E-mail:** ipo@bigshareonline.com **Investor Grievance e-mail ID:** investor@bigshareonline.com<br>**Website:** www.bigshareonline.com **Contact Person:** Babu Rapheal<br>**SEBI Registration No.:** INR000001385<br>**CIN:** U99999MH1994PTC076534 | **Name:** Mrs. Nikita Dosi<br>**RATNADHAR INFRA LIMITED**<br>**Registered Office:** Door No. 2-122/5/5, P. No. 26, 1st Floor, Revenue Ward 56, Laxmi Nagar, Aganampudi, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh, India, 530053<br>**E-mail:** cs@ratnadharinfra.com **Website:** www.ratndharinfra.com<br>Investors can contact our Company Secretary and Compliance Officer and/or the Book Running Lead Manager and/or the Registrar to the Issue in case of any pre-Issue or post-Issue related problems, such as non-receipt of letters of Allotment, non-credit of allotted Equity Shares in the respective beneficiary account, non-receipt of refund orders and non-receipt of funds by electronic mode, etc. |

All capitalized terms used herein and not specifically defined shall have the same meaning as ascribed to them in DRHP

**Place: Visakhapatnam**
**Date: March 31,2026**

**For RATNADHAR INFRA LIMITED**
**On Behalf of the Board of Directors**
**Sd/- Mrs. Nikita Dosi**
**Company Secretary and Compliance Officer**

**DISCLAIMER:**

**RATNADHAR INFRA LIMITED** is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to make an initial public offer of its Equity Shares and has filed the Draft Red Herring Prospectus on March 31,2026 with BSE SME. The Draft Red Herring Prospectus is available on the website of BSE SME at https://www.bsesme.com/ , website of the Company at www.ratndharinfra.com and at the website of BRLM at https://kreocapital.com. Any potential investors should note that investment in Equity Shares involves a high degree of risk and for details relating to the same, see Section titled **"Risk Factors"** beginning on Page No. 23 of the Draft Red Herring Prospectus. Potential Investors should not rely on the Draft Red Herring Prospectus for making any investment decision.

The Equity Shares have not been and will not be registered under the U.S. Securities Act of 1933, as amended (the "Securities Act") or any state securities law in the United States, and unless so registered, and may not be issued or sold within the United States, except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the Securities Act and in accordance with any applicable U.S. State Securities laws. The Equity Shares are being issued and sold outside the United States in 'offshore transactions' in reliance on Regulation "S" under the Securities Act and the applicable laws of each jurisdiction where such issues and sales are made. There will be no public offering in the United States.

## 51వ వార్డులో పెన్షన్లు పంపిణీ చేసిన టీడీపీ నేతలు



మాధవధార, ఏప్రిల్ 01, ప్రభాతవార్త

జీవీఎంసీ 51వ వార్డు ఉడా కాలనీ,అంబేద్కర్ కాలనీ బుధవారం చేపట్టిన పెన్షన్ పంపిణీలో 51వ వార్డు టీడీపీ అధ్యక్షులు ససపల కీర్తి పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి సచివాలయం సిబ్బందితో కలిసి నగదును అందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలతో పాటు దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న వారికి ఎంతో కృషి చేస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు షణ్ముఖ్ రావు,జాన్,దవల కుమారి,పేడాడ లలిత,బొడ్డేపల్లి లలిత,పరిమళ రాణి,నరసింహ చౌదరి,కూటమి నేతలు ఉన్నారు.

## కొయ్య అప్పలరెడ్డి దంపతులకు ఆత్మీయ సన్మానం

గాజువాక,ఏప్రిల్ 1,ప్రభాతవార్త



సుదీర్ఘకాలం పాటు నిష్కళంకమైన సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన సీనియర్ నాయకులు కొయ్య అప్పలరెడ్డి, భారతి దంపతులను వైఎస్ఆర్ టీయూసీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. గాజువాక బి సి రోడ్డులో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ 39 ఏళ్ల సర్వీసులో క్రమశిక్షణతో పనిచేసి అందరి మన్ననలు పొందిన అప్పలరెడ్డి, శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్డుపూడి పరదేశి, నక్క వెంకటరమణ, పిట్టా రెడ్డి, అండిబోయన అప్పారావు, గోందేశీ అప్పలరెడ్డి, వాసా అప్పలరెడ్డి, ములకలపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## 71వ వార్డులో పండగలా పింఛన్ల పంపిణీ



గాజువాక, ఏప్రిల్ 1,ప్రభాతవార్త

జీవీఎంసీ 71వ వార్డు పలుసచివాలయాల పరిధిలో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ బుధవారం పండగ వాతావరణంలో జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శ్రీనగర్, శ్రీరామ్ నగర్, గురునాథరావు కాలనీ, దిబ్బపాలెం, దుర్గానగర్‌లలో సచివాలయ సిబ్బందితో కలిసి టీడీపీ రాష్ట్ర పరిశీలకులు పప్పు రాజారావు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ఇచ్చిన మాట ప్రకారం ఒకటో తేదీనే పింఛన్లు అందిస్తున్న సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కొరికిన చంద్రరావు, శీలా రామారావు, కొండా వెంకటేష్, అల్లం వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా కార్మికుల నిరసన

### హెచ్‌పీసీఎల్ గేటు వద్ద 'బ్లాక్ డే 'పాటించిన కార్మిక సంఘాలు

గాజువాక, ఏప్రిల్ 1,ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పారిశ్రామిక ప్రాంతంలో పలు పరిశ్రమల వద్ద నిరసన తెలిపారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని హెచ్‌పీసీఎల్ లేబర్ గేటు వద్ద బుధవారం అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అసంఘటిత రంగ కార్మికులు 'నల్ల దినం' (బ్లాక్ డే) పాటించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కాలరాస్తూ, కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చేలా కేంద్రం కొత్త కోడ్స్‌ను తీసుకువచ్చిందని మండిపడ్డారు. కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే ఈ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు భోగవిల్లి నాగభూషణం, తాతబాబు, వైఎస్ఆర్‌టీయూసీ ప్రతినిధులు పి.వి. సురేష్, అనిల్ కుమార్, సీఐటీయూ నాయకులు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## గడప వద్దకే 'ఎన్టీఆర్ భరోసా': మహమ్మద్ రఫీ



గాజువాక, ఏప్రిల్ 1,ప్రభాతవార్త

జీవీఎంసీ 66వ వార్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ బుధవారం ఉత్సాహంగా జరిగింది. వార్డు టీడీపీ ఇంచార్జ్, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో అజీమాబాద్, సీతారాం నగర్, బీసీ రోడ్, ఇందిరా కాలనీ, కైలాష్ నగర్, శివాజీ నగర్ ప్రాంతాల్లో సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో సాగుతోందని కొనియాడారు. సెలవు దినం ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందస్తుగానే పింఛన్లు పంపిణీ చేసి అవ్వతాతల కళ్లలో ఆనందం నింపారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎం.డి. ముర్తాజా, స్వర్ణపుడి రాంబాయి, కోరుకొండ పద్మ, షేక్ ఇమామ్, నెల్లి సాధురావు, మౌలాలి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్‌లో గంట పెన్షన్‌లు పంపిణీ

సింహాచలం, ప్రభాతవార్త



98 వార్డ్ గాంధీనగర్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు భీమలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంట శ్రీనివాస్ రావు ఇంటింటా పంపిణి చేసారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల ఒకటవ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వృద్ధులకు ,వితంతువులకు, ఇచ్చే పెన్షన్లు 4 వేలకు పెంచిందన్నారు. వీటి తో పాటు కిడ్నీ బాధితులకు, వికలాంగులకు పెన్షన్ లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ పి.వి. నరసింహం, వార్డ్ అధ్యక్షులు పంచదార్ల శ్రీనివాస్ రావు, యూత్ అధ్యక్షులు గుసిడి అవినాష్, రౌతు రాంబాబు, తాళ్ల వరాహ నరసింహం, బుర్లే కనకారావు, పెద్ద తాళ్లపూడి,తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకుంటే చలాన్ ఖాయం

### విశాఖలో భారీ తనిఖీలు -వాహనదారులపై ట్రాఫిక్ విభాగం కఠిన చర్యలు -మద్యం మత్తు, ఓవర్‌స్పీడ్‌పై ఉక్కుపాదం -మంగళవారం ఒక్కరోజే 2,434 ఈ-చలాన్లు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖపట్నం నగరంలో ట్రాఫిక్ నిబంధనల అమలులో భాగంగా ట్రాఫిక్ పోలీసులు మంగళవారం విస్తృత తనిఖీలు నిర్వహించి మొత్తం 2,434 ఈ-చలాన్లు విధించారు. రోజురోజుకూ వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వివిధ కూడళ్ల వద్ద ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన 1,132 మందిపై కేసులు నమోదు చేయగా, పిలియన్ రైడర్ హెల్మెట్ లేకుండా ప్రయాణించిన 213 మందిపై చర్యలు తీసుకున్నారు. ట్రిబుల్ రైడింగ్ చేసిన 57 మంది, ఓవర్‌స్పీడ్‌లో ప్రయాణించిన 225 మంది, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసిన 19 మందిపై చలాన్లు విధించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 6 మంది, మైనర్లు వాహనాలు నడిపిన 4 మందిపై కేసులు నమోదు చేశారు. రాంగ్ పార్కింగ్ చేసిన 120 వాహనాలు, టోయింగ్ ద్వారా తరలించిన 28 వాహనాలపై చర్యలు తీసుకున్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన 34 మందిని పట్టుకోగా, వారిలో 14 మందికి గౌరవ మెజిస్ట్రేట్ రూ.1.40 లక్షల జరిమానా విధించారు. మొత్తం 63 వాహనాలను సీజ్ చేశారు. ఇతర మోటారు వాహన చట్ట ఉల్లంఘనల కింద మరో 630 కేసులు నమోదు అయ్యాయి.ఇదే సమయంలో ఆర్టీవో శాఖతో కలిసి 34 ప్రైవేట్ సీసీ బస్సులు, ఆర్టీసీ బస్సులను సంయుక్తంగా తనిఖీ చేశారు. ట్రాఫిక్ పోలీసులు నగరంలో బైక్ రేసింగ్, రాష్ డ్రైవింగ్, మోడిఫై చేసిన సైలెన్సర్ల వినియోగంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం ద్వారా ప్రాణ భద్రత సాధ్యమవుతుందని సూచించారు.

## వేద పాఠశాలను సందర్శించిన విజయనగరం శాసనసభ్యురాలు అదితి విజయలక్ష్మి



సింహాచలం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

విజయనగరం శాసన సభ్యురాలు ఆలయ చైర్మన్ పూసపాటి అశోక్ గజపతి రాజు కుమార్తె పూసపాటి అదితి విజయలక్ష్మి బుధవారం సింహాచలం వేద పాఠశాలను సందర్శించారు. సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి జె. వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో ఆమె పాఠశాలలోని వసతులు, విద్యార్థుల విద్యా విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వేద పాఠశాలలోని అంశాలపై ఈవో మరియు ఇతర అధికారులతో ఆమె చర్చించారు. పాఠశాల అభివృద్ధికి, వేద విద్య ప్రోత్సాహానికి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, డి.ఇ (ఇన్చార్జ్) హరి, పర్యవేక్షణాధికారి శ్రీమతి గాయత్రి, పాఠశాల అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్పకు పూజలు



ఆరిలోవ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

అయ్యప్ప స్వామి జన్మదిన సందర్భంగా చినగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయంలో ఉన్న అయ్యప్ప స్వామికు బుధవారం భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు చేశారు. అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రమైన ఉత్తరా నక్షత్రం ప్రవేశించడం, అయ్యప్పకు ప్రీతిపరమైన దినం కావడం, పౌర్ణమి రోజు కావడం ఈ జన్మదినం వేడుకలకు ప్రత్యేక సంతరించుకుంది. వినాయక సుబ్రహ్మణ్య స్వామి మహాలక్ష్మి దేవి పార్వతీ పరమేశ్వర సహిత హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి అష్టోత్తర పూజలు, అంగ పూజలు ఆలయ పురోహితులు నగేష్ శర్మ జరిపారు. పాలు పెరుగు తేనె నెయ్యి కొబ్బరినీళ్ళతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు జరిపారు. ప్రసాదం పంపిణీ, అన్నదానం జరిగింది.

## పద్మనాభం మండలంలో గ్యాస్ కోసం వినియోగ దారులు పడిగాపులు



పద్మనాభం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాలలో వినియోగదారులు పడిగాపులు కాస్తున్నారు. గ్యాస్ కొరత వల్ల మండలంలో 22 గ్రామ పంచాయితీలలో ఉన్న వినియోగదారులు పడిన ఇబ్బందులు చెప్పలేనివి.గ్యాస్ అందకపోవడంతో వ్యాపారాలు జరగక టీ,టిఫిన్ కొట్ల యజమానులు ఆర్థికంగా నష్టపోతున్నారు. గ్యాస్ బుకింగ్ కోసం సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు ఫోన్ చేసినా ఒ టి పి రాలేదు.ఒటిపి రాకపోతే గ్యాస్ ఇవ్వలేదు.అరకొర బండ్లతో వచ్చిన వారని అడిగితే భీమిలి వెళ్లమని చెపుతున్నారు. భీమిలి వెళితే అనేక కారణాలు చెపుతున్నారని వినియోగదారులు వాపోతున్నారు.గ్యాస్ దొరకక మళ్లీ కట్టెలపొయ్యలను ప్రజలు వడుకోకి తీసుకచ్చారు.ఒక గ్యాస్ బండ దొరకడం గగనమవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే బ్లాక్ మార్కెట్ లో మాత్రం గ్యాస్ బండ రెండువేల పైబడి లభ్యమవుతుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతి అధికారులు స్పందించి గ్యాస్ కొరత లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాద బాధితురాలికి 'చంద్రన్న బీమా'

### లక్ష్మి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేసిన గణబాబు

గాజువాక, ఏప్రిల్ 1,ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎదురు వానిపాలెం వాసి కన్నూరు లక్ష్మి కుటుంబానికి 'చంద్రన్న బీమా' కింద రూ.5 లక్షల చెక్కును ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) అందజేశారు. గతం లో రాజమహేంద్రవరం నుంచి విశాఖ వస్తున్న సమయంలో బయ్యవరం వద్ద లారీ ఢీకొన్న ఘటనలో లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాద ఘటనను పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వివరించగా, ప్రభుత్వం నుంచి బీమా మొత్తం మంజూరైంది. బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు ఈ ఆర్థిక సాయాన్ని అందజేసిన ఎమ్మెల్యే, వారిని పరామర్శించారు. కష్టకాలంలో ఉన్న పేద కుటుంబాలకు ఈ బీమా పథకం కొండంత అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కోరాడ శ్రీనివాసరావు, జిల్లా టిఎన్టియుసి నాయకులు నక్క లక్ష్మణరావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దిగ్రామంలో భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వామి జయంతి మహోత్సవం



పద్మనాభం, ఏప్రిల్ 1,ప్రభాతవార్త

మండలంలో మద్దిగ్రామంలో ఉన్న శ్రీదర్మ శాస్తా అయ్యప్ప సేవాపీఠంలో అర్చకులు, గురుస్వామి సామవేదం బదిరకావాసు ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్ప స్వామి జయంతి మహోత్సవంను అయ్యప్ప భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సీతారామయ్య అర్చకబృందం ఉదయం ఎంపీపీ రాంబాబుచే వినాయక పూజ, మండపారాధన చేయించారు. అనంతరం అయ్యప్ప భక్తులతో వేదమంత్రాలు, శరణఘోసతో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామిఅయ్యప్పను పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేసారు.ఈ కార్యక్రమంలో భక్తులు సత్యనారాయణ, నారాయణరావు, పైడిరాజు, ప్రసాదు, అప్పలరాజు, పాల్గొన్నారు.

## శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పని తీరు భేష్

### -58వ వార్డులో జీవీఎంసీ అదనపు కమిషనర్ నల్లనయ్య ఆకస్మిక తనిఖీ

గాజువాక, ఏప్రిల్ 1,ప్రభాతవార్త



జీవీఎంసీ 58వ వార్డులో మహావిశాఖ నగరపాలక సంస్థ ప్రజా ఆరోగ్య శాఖ అదనపు కమిషనర్ నల్లనయ్య ఆకస్మికంగా పర్యటించారు. బుధవారం వార్డు పరిధిలోని శ్రీనివాస్ నగర్, కోడిపందాల దిబ్బ, శ్రీహరిపురం తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రధాన రహదారులతో పాటు గెడ్డల నిర్వహణ, సులాభ్ కాంప్లెక్స్‌ల పరిశుభ్రతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో పారిశుధ్య నిర్వహణ సంతృప్తికరంగా ఉందని, పారిశుధ్య కార్మికుల పనితీరు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే తరహాలో విధులు నిర్వర్తిస్తూ వార్డును మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. వెస్ట్ జోన్ ఇన్‌ఛార్జ్ ఏఎంహెచ్‌ఓ కృష్ణంరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి. రవికుమార్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సింహాచలం దేవస్థానం ఉద్యోగుల హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులుగా శ్రీనివాసచార్యులు

సింహాచలం,ఏప్రిల్ 1,ప్రభాతవార్త



శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం ఉద్యోగుల హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ నూతన పాలకవర్గం ఎన్నికల్లో అధ్యక్షులుగా గొడవర్తి శ్రీనివాసచార్యులు విజయం సాధించారు. ఉదయం 9 గంటల నుండిసాయంత్రం నాలుగు గంటల వరకు ప్రహ్లాదపురం సొసైటీ కళ్యాణ మండపంలో జరిగిన పోలింగ్ లో ఓటర్లు అత్యంత ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల్లో బలపరిచిన మొత్తం 9 మంది అభ్యర్థులు తమ ప్రత్యర్థులభారీ మెజార్టీతో గెలిచారు. విజయం సాధించిన అభ్యర్థులు గొడవర్తి శ్రీనివాసచార్యులు, డి.వెంకట శివరామరాజు, సుంకర సన్యాసిరావు, టి పి ఎన్ మూర్తి, ఎల్లబిల్లి అప్పారావు, ముగ్గు వరహాలరావు, కోరాడ శ్రీనివాస సాయి, లంక సూరిబాబు,గెడ్డపు సన్యాసి, ఎన్నికయ్యారు.

## విశాఖ అభివృద్ధికి.. ప్రజల సంక్షేమానికి కంకణబద్ధుడినై పనిచేస్తా..

7వ పేజీ తరువాయి ...

కాకుండా దేశానికి కూడా కీలకమైన ఆర్థిక, పారిశ్రామిక, ఐటీ కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నగరమని అన్నారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడానికి కట్టుబడి ఉన్నానన్నారు. ముఖ్యంగా ఐటీ, పరిశ్రమలు, డేటా సెంటర్లు, టూరిజం రంగాల్లో మరింత పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్యలు తీసుకుంటానని చెప్పారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధి అవకాశాల సృష్టి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల సమతుల్య అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా శాయశక్తులా పని చేస్తానని ఉద్ఘాటించారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం, పోర్టు ఆధారిత అభివృద్ధి, పరిశ్రమల విస్తరణ వంటి అంశాలు విశాఖపట్నం అభివృద్ధికి కొత్త దిశను తీసుకువస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయంతో పనిచేస్తూ పారదర్శకత, సమర్థతతో పరిపాలన అందించేందుకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. తాను ఆంధ్రావాడినేనని, తన స్వస్థలం నెల్లూరు అని, అమ్మానాన్నా ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులే అని కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు వివిధ హోదాల్లో సేవలందించానని, తూర్పు గోదావరి, ప్రకాశం జిల్లాల్లో సబ్ కలెక్టర్ గా, ఐటీడీఏ పీవోగా, మున్సిపల్ కమిషనర్ గా, జాయింట్ కలెక్టర్ గా పని చేసినట్లు వివరించారు. అలాగే అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా, ఫైనాన్స్, కమర్షియల్ టాక్స్, ఇండస్ట్రీస్ విభాగాల్లో సేవలందించానని చెప్పారు. విశాఖ జిల్లాకు రావటం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నా అని అభిషిక్త్ కిశోర్ అన్నారు. నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, ఇతర అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

### - తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

పేదల సేవలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా యలమం చిలి నియోజకవర్గం మునగపాక మండలం రామగిరి, మడకపాలెం గ్రామాల్లో నిర్వహిం చిన పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి కర్రి సాయికృష్ణ. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజుతో కలిసి సాయికృష్ణ స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ, పేదల సంక్షేమాన్ని ప్రధాన ధ్యేయంగా తీసుకుని రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో పెన్షన్‌ల పంపిణీ, పెన్షన్ల పెంపు కార్యక్రమం చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేనని గుర్తుచేశారు. ప్రతి నెల ఒకటవ తేదీన ఉదయం నుంచే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ అందించడం ఒక మంచి పరిపాలనా విధానమని, ఒకవేళ ఒకటవ తేదీ ఆదివారం అయితే ఒకరోజు ముందుగానే పంపిణీ చేయడం ప్రజల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చూపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కాండ్రేగుల శంకర్, టిడిపి మండల కార్యదర్శి ఎదురు రాము, మడకపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు సన్యాసి రావు సీనియర్ నాయకులు వేల్పుల రమణబాబు గారు, జాజుల శ్రీను అలాగే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌టిఎల్ వద్ద గిరి ప్రదక్షిణ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయండి



### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

జీవీఎంసీ వెస్ట్ జోన్ పరిధిలోగల ఎన్ఎస్‌టిఎల్ నుండి గోపాలపట్నం కుమారి కళ్యాణ్ మండపం జంక్షన్ (గిరి ప్రదర్శన రోడ్డు) వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన పశ్చిమ జోన్ 91, 92 వార్డుల పరిధిలో ఉన్న లక్ష్మీ నగర్, ఇందిరానగర్ తదితర ప్రాంతాలలో 80 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డును పరిశీలించారు. జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ గోపాలపట్నం కుమారి కళ్యాణ మండపం నుండి ఎన్ఎస్టిఎల్ వరకు 80 అడుగుల మాస్టర్ ప్లాన్ విస్తరణ రోడ్డులో భాగంగా మొదట దశలో చేపట్టిన 40 అడుగుల రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు. రోడ్డు విస్తరణలో పలువురు నివాసితులు రోడ్డు విస్తరణపై పిజిఆర్ఎస్‌లో పలు సమస్యలపై అర్జీలు పెట్టుకోగా రోడ్డు విస్తరణ పనులను పరిశీలించడం జరిగిందన్నారు. ఆయా స్థానికలతో కమిషనర్ ప్రస్తావించి వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎన్ఏడి ఎన్ఎస్టిఎల్ రోడ్డులో పారిశుధ్య పనులను పరిశీలించి, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించరాదని, పరిసరాలను ఎప్పటిక ప్పుడే పరిశుభ్రపరచాలని, నిర్ణీత సమయానికే పారిశుధ్య కార్మికులు, క్లాప్ వాహనాలు విధుల్లో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ బి. హేమావతి, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీరు ప్రవీణ్ కుమార్, డీసీపీ రామ్మోహన్, ఏసిపి రామలింగేశ్వర రెడ్డి, కార్యనిర్వాహక ఇంజనీరు తారా ప్రసన్న పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి మహోత్సవాలు

విశాఖపట్నం ఏప్రిల్ 1 ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి మహోత్సవాలు అంబేద్కర్ భవన్లో ఘనంగా నిర్వహించుటకు విశాల విశాఖ మాదిగ సంక్షేమ సంఘం ఈ ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది అలాగే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కి భారతరత్న ప్రకటించాలనేది మా సంఘం యొక్క ప్రధాన డిమాండ్ మాదిగ సంక్షేమ సంఘం చీఫ్ పాట్రన్ శ్రీ కొప్పుల వెంకటరావుగారు అధ్యక్ష కార్యదర్శులు గొట్టువాడ నరసింహారావు మారేడుపూడి పరదేశి కొత్ర కన్నారావు రాయి అప్పారావు కడితి సాదు అలమండ ప్రసాద్ , బాదం హనుమంతురావు , కాకర రమణ, ఉప్పాటి ప్రవీణ్ , డాక్టర్ చదువుల ఆశా కిరణ్ , ఓదురుజయకుమార్ కనకరాజు, మొదలగు మాదిగ పెద్దలందరూ పాల్గొన్నారు

## సృష్టి క్షేత్రం పనులపై అక్కసు..

### పవిత్రమైన మరిడమ్మ పండుగను చెడగొట్టేందుకు మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేష్ కుట్ర!

విశాఖపట్నం ఏప్రిల్ 1 ప్రభాతవార్త

సృష్టి క్షేత్రం 108 అడుగుల పార్వతి పరమేశ్వరుల విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు, పవిత్రమైన మరిడమ్మ పండగ రోజే మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేష్ కోర్టుకు వెళ్లడం అత్యంత దారుణం. భక్తుల ఆరాధ్య దైవాల విగ్రహ కట్టడాన్ని నిలిపివేయాలని చూడటం హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీయడమే. రాజకీయ ప్రయోజనాల కోసం ఆధ్యాత్మిక ప్రాజెక్టును అడ్డుకోవాలని ప్రయత్నించడం గర్హనీయం. పండగ పూట ఇలాంటి చర్యలకు దిగడం భక్తుల నమ్మకాన్ని అవమానించడమేనని స్థానికులు మండిపడుతున్నారు.

## ఇంకా ఆగని క్రికెట్ బెట్టింగులు

### ఐపీఎల్‌తో మళ్లీ బుకీల కదలికలు -పోలీసులతో ములాఖాత్ ఆరోపణలు? -ఆరోపణల నడుమ అంతర్గత నిఘాపైనా దృష్టి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఐపీఎల్ సీజన్ ప్రారంభం కావడంతో క్రికెట్ అభిమానుల్లో ఉత్సాహం నెలకొన్నా, అదే సమయంలో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠాలు మళ్లీ చురుకుగా మారుతున్నాయి. మ్యాచ్ ప్రారంభానికి ముందే టాస్ ఎవరు గెలుస్తారు అన్న దానిపై మొదలయ్యే పందేలు, బాల్ బై బాల్, ఓవర్ బై ఓవర్, చివరకు విజేత ఎవరు అన్న దాకా సాగుతున్నట్లు సమాచారం. సులువుగా డబ్బు వస్తుందనే ఆశతో పలువురు ఈ వలలో చిక్కుకుని భారీ నష్టాలు చవిచూస్తున్నారు.సెల్‌ఫోన్‌ల్లో ప్రత్యేక యాప్‌లు, ప్రైవేట్ లింకులు, వ్యక్తిగత ఐడీల ద్వారా బెట్టింగ్ వ్యవస్థ విస్తరిస్తోంది. నిషేధం ఉన్నప్పటికీ నకిలీ జీపీఎస్ యాప్‌లు, ప్రైవేట్ లింకుల సాయంతో అనేక మంది అక్రమంగా యాప్‌లను వినియోగిస్తున్నట్లు దర్యాప్తుల్లో బయటపడుతోంది. యువత, ఆటోడ్రైవర్లు, భవన కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులు, చిన్న వ్యాపారులు ఈజీ మనీ ఆశతో ఈ ఉచ్చులో చిక్కుకుంటున్నారని అధికారులు చెబుతున్నారు.

### వరుసగా బయటపడుతున్న రాకెట్లు

విశాఖ నగరంలో 2023 నుంచి 2026 ప్రారంభం వరకు పలుమార్లు భారీ క్రికెట్ బెట్టింగ్ రాకెట్లు బయటపడటం ఈ దందా విస్తృతిని స్పష్టం చేస్తోంది. సైబర్ క్రైమ్ పోలీసులు వరుస దాడులతో కోట్ల రూపాయల లావాదేవీలను గుర్తించి అనేక మందిని అరెస్ట్ చేశారు.ఈ ఏడాది మార్చి 31న మాడుగుల ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఆన్‌లైన్ క్రికెట్ బుకీలుగా వ్యవహరిస్తున్నట్లు గుర్తించి అరెస్ట్ చేశారు. వీరు ఇతరులకు ప్రత్యేక లింకులు, ఐడీలు అందించి బెట్టింగ్‌లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.అలాగే ఫిబ్రవరిలో పెదవాల్తేరు కేంద్రంగా వెలుగుచూసిన కేసులో 80 బ్యాంకు ఖాతాలను సీజ్ చేసి రూ.45 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో రూ.178 కోట్ల లావాదేవీలు జరిగినట్లు తేలింది. అంతకుముందు 2025లో సైబర్ క్రైమ్, టాస్క్‌ఫోర్స్ సంయుక్త ఆపరేషన్లలో పలువురు బుకీలు అదుపులోకి వచ్చారు. 2023లో వెలుగుచూసిన భారీ కేసులో పందల కోట్ల లావాదేవీలు జరిగినట్లు విచారణలో తేలింది.

### పోలీసులతో ములాఖాత్ ఆరోపణలు?

క్రికెట్ బుకీలు, బెట్టింగ్‌లో పాల్గొనే కొందరితో కొంతమంది పోలీసు సిబ్బంది ములాఖాత్ అవుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెట్టింగ్ నిర్వాహకులకు సమాచారం చేరడం, తనిఖీలపై ముందస్తు హెచ్చరికలు వెళ్లడం వంటి అంశాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఆరోపణల నేపథ్యంలో గతంలో ప్రత్యేక శాఖకు చెందిన ఒక పోలీసు సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకున్న సందర్భం ఉందని పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతోంది. స్పెషల్ బ్రాంచ్‌కు చెందిన ఒకరిని సస్పెండ్ చేసిన విషయం అప్పట్లో ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో అంతర్గత పర్యవేక్షణ మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### అంతర్గత నిఘా అవసరం

బెట్టింగ్ ముఠాలు పూర్తిగా నిర్మూలించాలంటే కేవలం బయటి దాడులు సరిపోవని, సమాచార వ్యవస్థ, డిజిటల్ ట్రాకింగ్, అంతర్గత నిఘా సమాంతరంగా కొనసాగాలని నిపుణులు సూచిస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో నకిలీ ప్రచారాలతో యువతను ఆకర్షిస్తున్న ఈ దందాను అరికట్టాలంటే నిరంతర దాడులు, ఆర్థిక లావాదేవీలపై నిఘా, శాఖలో క్రమశిక్షణ ఒకేసారి అవసరమని అభిప్రాయపడుతున్నారు.

ong-10_ong-10.qxd 4/1/2026 11:59 PM Page 1






# కూటమి ప్రభుత్వంలో పేదలకు ఆర్థిక భరోసా: ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

**అనకాపల్లి, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త)**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. అనకాపల్లి మండలం, దిబ్బపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, ఎన్ ఆర్ జి ఎస్ నిధులు సుమారు కోటి రూపాయలతో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సారథ్యంలో బుధవారం గ్రామ అంతర్గత సిమెంట్ రోడ్లు, కాలువలు, ప్రారంభోత్సవం శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం దిబ్బపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ముందడుగు వేశారని, ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టాకే మహిళలకు ఆస్తిలో హక్కు కూడా ఇచ్చే కార్యక్రమం ప్రథమంగా ప్రవేశపెట్టారని, పీవీ నరసింహారావు వచ్చాక మహిళలకు డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి ఆర్థికంగా నిలబడే విధంగా సంస్కరణలు తీసుకొచ్చారని, నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ లోనే అత్యంత ఎక్కువ మహిళా గ్రూపు లకు సుమారు 38 వేల కోట్ల రూపాయలు మహిళా గ్రూపులకు ఇచ్చారని ఇంత ఎక్కువ మొత్తంలో ఇచ్చే రాష్ట్రం ఏదీ లేదని అన్నారు. మన ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఆలోచనలో ప్రతి మహిళా కూడా వ్యాపారం చేసి సంపాదించాలని, తద్వారా ఆర్థికంగా మహిళలు నిలబడితే ప్రపంచంలోనే ఈ దేశం నెంబర్ వన్ దేశంగా అవుతుందని ఈ ప్రభుత్వం ముందుకు నడుస్తూ ఉందని అన్నారు. మీ అందరి ఆశీస్సులతో నరకాసుర పాలనకు అంతిమగీతం పాడి ఈరోజు ఒక మంచి ప్రభుత్వాన్ని తీసుకొచ్చారని పెన్షన్లు ఈరోజు పెరిగాయని, 4000, 6000, 10000, 15000 రూపాయలతో వివిధ రకాలుగా పెన్షన్లు అందజేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ శాసన మండల సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు దిబ్బపాలెం గ్రామ కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.





## కావిడి కొండను తవ్వేస్తున్న గ్రావెల్ మాఫియా : మోనంగా అధికారులు

**(రాంబిల్లి ఏప్రిల్ 01 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం లోవపాలెం గ్రామంలో ఉన్న కావిడి కొండ పై అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి, స్థానికుల సమాచారం ప్రకారం కొన్ని రోజులుగా భారీ యంత్రాలతో కొండను తవ్వుతూ గ్రావెల్ ను తరలిస్తున్నారు, పర్యావరణానికి ముప్పు కలిగించే ఈ తవ్వకాలు నిరభ్యంతరంగా జరుగుతుండడం ఆందోళన కలిగిస్తుంది, రోజు ట్రాక్టర్లు లారీలు కొండ ప్రాంతానికి చేరుకొని గ్రావెల్ ను లోడు చేసుకుని పట్టపగలు దర్జాగా తరలిస్తున్నారు, ఇంత పెద్ద స్థాయిలో అక్రమ తవ్వకాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం ప్రశ్నార్థకంగా మారింది, రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖలు ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు, స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు, అక్రమ తవ్వకాలు వెంటనే నిలిపివేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు, పర్యావరణ పరిరక్షణకు ప్రమాదకరంగా మారుతున్న ఈ తవ్వకాలపై అధికారులు వెంటనే స్పందించి కొండను రక్షించే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉపాధి పనులకు భూమి పూజ.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండలం లోని జానకయ్య పేట గ్రామంలో బుధవారం కొత్త సంవత్సరంలో భూమి పూజ చేసి కరువు పని మొదలుపెట్టారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ,జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు, బిజెపి నాయకులు ఈగల వెంకటేశ్వరరావు ,టిడిపి నాయకులు కురుందాసు నానాజీ తదితరులు ఉన్నారు.

## జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా "బాబ్జి"

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



టిడిపి జిల్లా మైనారిటీ విభాగానికి ప్రధాన కార్యదర్శిగా మండలంలోని పెద్ద బోధి గల్లం గ్రామానికి చెందిన బాబ్జిని టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నియమించారు. ఈ సందర్భంగా బాబ్జి హోం మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

## నారా లోకేష్ని కలిసిన "కొప్పిశెట్టి, వైబోయిన".!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



అమరావతిలోని ఉన్న టిడిపి కేంద్ర కార్యాలయంలో ఒక రోజు పాటు జరిగిన క్లస్టర్ ఇన్చార్జిల సమావేశంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ కలిశారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో పార్టీ జెండా ఎగరాలని ఆ విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలని లోకేష్ వారికి సూచించారు. మండలానికి సంబంధించిన పలు పార్టీ విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## పవర్ లిఫ్టర్ కుసుమను అభినందించిన ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి ఏప్రిల్ 1: (ప్రభాతవార్త)**



అనకాపల్లికి చెందిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ దొండా కుసుమ మంగళూరు సిటీలో వెయిట్ లిఫ్టిక్ సీనియర్ నేషనల్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ 2026 జరిగిన కాంపిటీషన్లో మూడో స్థానం బ్రాంజ్, సిల్వర్ మెడల్స్ సాధించిన సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ బుధవారం ఆయన కార్యాలయంలో కుసుమను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## కిచెన్ గార్డెన్పై స్థానిక హాస్టల్లో స్థలాలు పరిశీలన

**గొలుగొండ ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



వసతి గృహాలవద్ద వృధా అవుతున్న నీటిని వినియోగించుకుని కిచెన్ గార్డెన్ గా మార్చుకోవాలని ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండలంలో ఉన్న వసతి గృహాలు, హైస్కూల్ లను సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించినట్లు తెలిపారు. కిచెన్ ద్వారా వృధాగా అవుతున్న నీటిని హాస్టల్ పరిశ్రమల పరిసరాల్లో ఉన్న ఖాళీ స్థలాలకు మళ్లించి గార్డెన్ గా మార్చాలని సూచించారు. కస్తూరిబాయ్ పాఠశాల, బీసీ హాస్టల్, ఎస్సీ హాస్టల్ పరిసరాలను, కిచెన్ లను సందర్శించారు. అలాగే స్థానిక వసంత గృహాలకు అవసరమయ్యే కూరగాయలు ఆకుకూరలు ఈ వృధా నీటితో పండించే ప్రయత్నం ప్రారంభించాలని సూచించారు. ఇందుకు అవసరమైన అన్ని వసతులు సమృద్ధిగా సమకూర్చుకోవాలని తెలియజేశారు.

## ఆకివీడులో రఘురామ కృష్ణంరాజుపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు**

**అనకాపల్లి, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)**



పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు పై దాడికి పాల్పడిన వారందరినీ కఠినంగా శిక్షించాలని అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం అనకాపల్లి పట్టణం, చదువులవారి వీధిలో ఉన్న జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. భారతీయులకు పర్వదినం సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం ఆకువీడు పెదపేట రామాలయానికి దర్శనానికి కూటమి నేతలతో కలిసి రఘురామ కృష్ణంరాజు వెళ్లారన్నారు. దాడి వెనుక పెద్దల ప్రోద్బలం, హస్తం, రెచ్చగొట్టడం వంటివి ఉన్నాయనిఅటువంటివారు ఎంతటి వారినైనా అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం హిందూ పండగల సమయంలో హిందూ భక్తులకు రక్షణ కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, యువ మోర్చా యువ నాయకుడు గేదెల స్వరూప్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బొడ్డేడ బాస్కరరావు, జిల్లా ఐటి కన్వీనర్ కొణతాల సాయిరాం ప్రసాద్, గాలి శ్రీనివాసరావు, కె గణేష్ తదితరులు పాల్గొన్నారు

## పింఛన్ లబ్దిదారులతో హోం మంత్రి "అనిత" మాటామంతి.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త:)**

నక్కపల్లి పట్టణంలో పలివెల వీధిలో పింఛను పంపిణీకి వచ్చిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పింఛనదారుల ఇళ్లకు వెళ్లినప్పుడు వారిని ఆప్యాయతగా పలకరిస్తూ వారి యొక్క సంతోషాన్ని పంచుకున్నారు ఆ సందర్భంలో వారితో కొంతసేపు అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు .రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మా పెద్ద కొడుకు అంటూ ఆ వృద్ధురాలు అన్న మాటలు ఆమె సంతోష్ వ్యక్తం చేసింది.

## పాఠశాలల్లో ప్రారంభమైన ప్రవేశాల సందడి: ఎం.ఈ.వో నరేష్

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



మరికొద్ది రోజులలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్న శుభ తరుణంలో ప్రాథమిక పాఠశాలలనుండి ఉన్నత పాఠశాలల్లో ప్రవేశించే అడ్మిషన్ల ప్రక్రియ ఉపాధ్యాయులు వేగవంతం చేస్తున్నట్లు స్థానిక మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్ తెలిపారు. దీనిలో భాగంగా బుధవారం ఒక్కరోజే స్థానిక బాలికల ఉన్నతపాఠశాలలో ఆరవతరగతిలో 14 మందికి ప్రవేశాలు కల్పించడం జరిగిందని హెచ్.ఎమ్. శ్రీలక్ష్మి తెలిపారు.ప్రభుత్వపాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న అనేక సదుపాయాలను ఆమె తల్లిదండ్రులకు వివరించారు.గత మూడేళ్ళుగా పాఠశాలలో పదవతరగతిలో మంచిఫలితాలు సాధిస్తున్నామని త్రిపుల్ ఐటీకి విద్యార్థులు ఎంపికకావడమే దీనికి నిదర్శనమన్నారు. ప్రైవేట్కు ధీటుగా ప్రభుత్వపాఠశాలల్లో ఆధునిక విద్యావిధానం, డిజిటల్ తరగతులు, ఆంగ్లమాధ్యమంద్వారా బోధన, వారాంతపు పరీక్షలు, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ, డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనపథకం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర ద్వారా పుస్తకాలు,బ్యాగులు, వంటి అనేక సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు.

## మానవత్వం చాటుకున్న పోలీస్ శాఖ

**- దివంగత హోంగార్డు కుటుంబానికి రూ.4.24 లక్షల ఆర్థిక సాయం**

**అనకాపల్లి, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)**



విధులపట్ల నిబద్ధతతో ఉంటూ, అనారోగ్యంతో అకాల మరణం చెందిన హోం గార్డు డి.వి.వెంకటరావు కుటుంబాన్ని అనకాపల్లి జిల్లా పోలీసులు అండగా నిలిచి ఆదుకున్నారు. విశాఖ ఆర్.ఐ.ఎన్.ఎల్ స్టీల్ ప్లాంట్లో డిప్యూటేషన్పై విధులు నిర్వర్తిస్తూ మరణించిన వెంకటరావు కుటుంబానికి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా బుధవారం తన కార్యాలయంలో రూ.4,24,120/ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సహృదయంతో స్పందించిన తోటి హోం గార్డులు ఈ ఆర్థిక సాయం వెనుక అనకాపల్లి , అల్లూరి సీతారామరాజు జిల్లాల హోం గార్డుల సామాజిక స్పృహ ఉంది. తమ తోటి ఉద్యోగి కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో ఉభయ జిల్లాల హోం గార్డులు తమ ఒక రోజు డ్యూటీ అలవెన్స్ను స్వచ్ఛందంగా విరాళంగా ప్రకటించారు. ఇతర రూపాల్లో సేకరించిన నిధులతో కలిపి మొత్తం రూ.4,24,120/ మొత్తాన్ని సమకూర్చారు. ఈ సందర్భంగా మరణించిన హోం గార్డు భార్య దాసరి నీలిమ కి చెక్కును అందజేస్తూ, ఎస్పీ ఆమెను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి.వి.వెంకటరావు మరణం పోలీసు శాఖకు తీరని లోటు. వారి కుటుంబానికి పోలీసు విభాగం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. తోటి సిబ్బంది ఆపదలో ఉన్నప్పుడు తోటి హోం గార్డులు స్పందించి సాయం చేయడం అభినందనీయం. విధి నిర్వహణలో మరణించినా లేదా పదవీ విరమణ పొందినా సిబ్బంది సంక్షేమానికి మేము ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ సి.హెచ్.తిలక్ బాబు, ఆఫీస్ సూపరింటెండెంట్ దేవరాజు, జూనియర్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బలోపేతానికి కృషి చేయండి: రాష్ట్ర నాయకులు

**(అడ్డు రోడ్డు, ప్రభాతవార్త)**



ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ రాష్ట్ర యాత్రలో భాగంగా బుధవారం రాష్ట్ర అధ్యక్షులు డి వి .సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. శ్రీహరిరావు లు కలసి నక్కపల్లి ,అడ్డరోడ్ యూనియన్ సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ ఎలక్ట్రికల్ ప్లంబింగ్ బాధ్యతలు పై పలు విషయాలు తెలియజేశారు. యూనియన్ సమష్టి గా కలిసి ఉంటే మనం అందరూ బలోపేతం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సమాచార కమిటీ సభ్యులు కొలనాటి సాయి, నక్కపల్లి మండల అధ్యక్షులు తుమ్మల శ్యామ్ కిషోర్, రాష్ట్ర సభ్యులు తుని చిన్నా, అడ్డరోడ్ యూసప్ , కోశాధికారి వీరేంద్ర, ఈగల శ్రీను లు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండలంలోని దేవవరం గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టబోయే పనులు ప్రారంభించారు. పాయకరావుపేట మార్కెట్ ఛైర్మెన్ దేవర సత్యనారాయణ చేతుల మీదుగా పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో కొరిమి సూర్య గణేష్ సత్యనారాయణ, బత్తుల రమణ బాబు, జమ్మాసుల సూరి బాబు,వీఆర్పీ డీ.వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## సత్ఫలితాలను ఇస్తున్న మోడల్ స్కూల్ విధానం.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండలం లోని డి ఎల్ పురం గ్రామంలో మండల పరిషత్ మోడల్ ప్రైమరీ స్కూల్1 పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బుధవారం గ్రామంలో బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పథకాలు, డిజిటల్ క్లాస్ రూమ్స్, ఆట స్థలం, మధ్యాహ్న భోజన పథకం, ఎస్ ఆర్ కె విద్యార్థి మిత్ర కిట్లు, తల్లికి వందనం, ఆహ్లాదకరమైన విద్యాబోధన వంటి విషయాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేసి, తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం వల్ల కలిగే ప్రయోజనాలు తల్లిదండ్రులకు తెలియజేశారు. మోడల్ ప్రైమరీ స్కూల్ లో తరగతికి ఒక టీచర్ బోధన చేస్తున్నారని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని వివరించారు. దీనిపై తల్లిదండ్రుల నుంచి కూడా సానుకూల స్పందన కనిపించింది. నలుగురు తల్లిదండ్రులు తమ విద్యార్థులను ఒకటవ తరగతిలో చేర్పించడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. మరి కొంతమంది తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూల్లో ఉన్న తమ విద్యార్థులను మాన్పించి ప్రభుత్వ బడిలో చేరుస్తామని హామీ ఇచ్చారు. గత వారం రోజులుగా జరుగుతున్న ఈ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే కార్యక్రమానికి సత్ఫలితాలను ఇస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాడెం సత్యనారాయణ తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.ఎన్.సునీత,కె.విజయలక్ష్మి,కళింగ సతీష్,జి.మంగరత్నం పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు శీతల పానీయాలు పంపిణీ.!

**(నక్కపల్లి ప్రభాతవార్త)**



మండలం లోని గోడిచర్ల గ్రామం పేదల సేవలో ఇంటికి పెద్ద కొడుకులా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఆంధ్రప్రదేశ్ హోమ్ విపత్తుల శాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనితమ్మ ఆదేశాల మేరకు పెన్షన్ పంపిణీ తో పాటు ఉపాధి హామీ పథకంలో కూలీలందరికీ కూల్ డ్రింక్స్ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ చేతుల మీద పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నల్లల నారాయణరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వారాగాంధీ, గ్రామ శాఖ టిడిపి ఉపాధ్యక్షులు మొల్లి నాగరాజు, కక్కల అప్పారావు, నెట్ల గోవిందు, మొల్లి శ్రీను, ఉప్పాడ బాబ్జి ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేస్తాం: ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి రూరల్ ఏప్రిల్ 1 (ప్రభాత వార్త)**



అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేస్తామని మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ భరోసా కల్పించారు. ఏప్రిల్ 1వ తేదీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సూపర్ సిక్స్ లో భాగంగా ఎంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమం అనకాపల్లి మండలం మాకవరం గ్రామంలో బుధవారం శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు హామీలో భాగంగా రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలు ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో ప్రతి నెల 1వ తేదీన పింఛన్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పింఛన్లపై ఎంతోమంది అవ్వ , తాత, దివ్యాంగులు, ఒంటరి మహిళలు ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. వారికి ఎన్టీఆర్ భరోసా పథకం కొండంత ఆర్థిక భరోసా కల్పిస్తుంది అన్నారు. 15000 పింఛను తీసుకున్న ఒక దివ్యంగుడు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెన్షన్ పెంపు కోసం నిరీక్షణతో గత ప్రభుత్వంలో మమ్మల్ని ఎవరూ పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పింఛను పెంచడం పై ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు

## జిల్లాలో 2,53,336 మందికి రూ.107.75 కోట్లు విడుదల

**- ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**అనకాపల్లి, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)**



ప్రతి లబ్ధిదారునికి ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లు సక్రమంగా అందేలా పంపిణీ పూర్తిచేయాలని అధికారులను జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ ఆదేశించారు. బుధవారం ఉదయం అనకాపల్లి మండలం, 84వ వార్డ్, పెరుగు బజారు సెంటర్ లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు అందించారు. పెన్షన్లు పంపిణీ విధానంపై ఆరా తీసి సక్రమంగా సకాలంలో అందుతున్నది, లేనిది లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో జరుగుతున్న పెన్షన్లు పంపిణీ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం 2,53,336 మంది లబ్ధిదారులకు రూ.107,75,70,500 పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అనకాపల్లి జోన్తో పాటు రెండు మున్సిపాలిటీలు 24 గ్రామీణ మండలాల్లో ఉదయం 5 గంటల నుంచే లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ ప్రారంభించినట్లు తెలిపారు. శతశాతం పెన్షన్లు పంపిణీ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ ప్రొజెక్టు డైరెక్టరు కె.శచీదేవి, జీవీఎంసీ కమిషనర్ చక్రవర్తి, 84 వ వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి చిన్నతల్లి నీలబాబు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్కు వ్యతిరేకంగా కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

**(అచ్చుతాపురం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త)**



కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్స్ నేటి నుండి అమలుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి అచ్చుతాపురంలో కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేసి బ్లాక్ డే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము, మండల కన్వీనర్ కే సోమనాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ నేటి నుంచి అమలకు పూనుకోవడం దుర్మార్గమని 36 కోట్ల మంది కార్మికులు ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె చేసినప్పటికీ లేబర్ కోడ్స్ ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి అమలు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది దీనికి నిరసనగా కార్మికుల పనిచేసే ప్రాంతాల్లో బ్లాక్ బ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలియజేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి దీనిలో భాగంగా కార్మికులు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడడం తప్ప ఇంకొక మార్గం లేదని పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్ల తప్ప అని కార్ల మార్క్స్ మహనీయుడు నినదించాడు ఈనాటి పాలకవర్గాలు కార్మికుల శ్రమను కార్పొరేట్లకు దోచుపెట్టడంలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఈ లేబర్ కోడ్స్ అమలు చేస్తున్నది కార్మిక హక్కుల రక్షణ కోసం ఈ లేబర్ కోడ్స్ రద్దు అయ్యేంతవరకు కార్మిక వర్గం పోరాడాలని సిఐటియు పిలుపునిస్తున్నది. ఈ కార్యక్రమంలో రాజన్న అప్పలనాయుడు ,రమేష్ రాజు ,సురేష్ పాల్గొన్నారు.

## సర్పంచ్ లక్ష్మీకాంతం కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి అమర్నాథ్

**(అచ్చుతాపురం ఏప్రిల్ 1 ప్రభాతవార్త)**



సర్పంచ్ మారిశెట్టి లక్ష్మీకాంతం గారి మరణం పట్ల స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ , జిల్లా అధ్యక్షులు బొడ్డెడ ప్రసాద్ మరియు ఇతర ముఖ్య నాయకులు ఈరోజు వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లక్ష్మీకాంతం గారు గ్రామ అభివృద్ధికి చేసిన సేవలు ఎంతో ప్రశంసనీయమని, వారి కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆమె చూపిన నిబద్ధత ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ అపార నష్టాన్ని భరించడానికి కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు, ఎంపీపీ కోన బుజ్జి రవీంద్ర రాజు, జడ్పీటీసీ లాలం రాంబాబు, కోజడ్పీటీసీ నార్మల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన హోం మంత్రి అనిత

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై స్వయంగా పరిశీలన చేపట్టారు. ముందుగా వంటశాలను సందర్శించిన మంత్రి, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల తో కలిసి భోజనం చేస్తూ, వారికి అందుతున్న ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆరో తరగతి చదువుతున్న ప్రవీణ్ అనే విద్యార్థికి స్వయంగా ప్లేట్లో భోజనం కలిపి,గుడ్డు కూడా వలిచి ఇచ్చారు. భోజనం చేస్తున్న సమయంలోనే పాఠశాలలో మౌలిక వసతులు ఎలా ఉన్నా యో విద్యార్థులను ప్రశ్నించి వివరాలు సేకరించారు. విద్యార్థులు భోజనం చేసే ప్రదేశాలు ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. కొంతమంది విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని హోంమంత్రి అనిత సూచించారు. పాఠశాలల్లో శుభ్రత, క్రమశిక్షణ, నాణ్యమైన ఆహారం అందించడం అత్యంత ముఖ్యమని ఆమె స్పష్టం చేశారు. దాంతోపాటు టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పుశెట్టి వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షులు గింజల లక్ష్మ ణరావు,పార్టీ నాయకులు అయినంపూడి అప్పలరాజు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులకు శ్రీనివాస రావు, మండల పార్టీ అధ్యక్షులు పోలినాటి నానాజీ, కొప్పుశెట్టి బుజ్జి గుర్రం రామకృష్ణ ఎండిఓ చైతన్య, ఎంఈఓ నరేష్, అదనపు ఎంఈఓ దొర ఉన్నారు.

ong-11._ong-11..qxd 4/1/2026 11:59 PM Page 1






# ఆర్థిక స్థిరత్వం కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- పెన్షన్లు పంపిణీ చేసిన రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**హుకుంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**



భవిష్యత్తులో ప్రతి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. మండలంలో ములియపుట్ పంచాయతీ పరిధిలో బుధవారం పర్యటించారు. మండల అధ్యక్షుడు శతక బొంజుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలు, అవసరాలనుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు ప్రారంభించిన సంక్షేమ విధానాలను నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రజల సంక్షేమమేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వృద్ధులకు రు,4,000, వికలాంగులకు రు6,000, ఒంటరి మహిళలకు రు4,000, వితంతువులకు రు4,000, సికిల్ సెల్ అనీమియా బాధితులకు రు10,000, ప్యారాలసిస్ వంటి తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న వారికి రు15,000 పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అభివృద్ధి మళ్లీ పుంజుకుందని చెప్పారు. భవిష్యత్తులో ప్రతి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం కల్పించే దిశగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని, నిరుద్యోగ యువతకు విస్తృతంగా ఉపాధి-ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు ఇది నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యామ్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, ఎంపీటీసీ కొమ్ము రమ, బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ జ్ఞానప్రకాశ్, డైరెక్టర్ కొర్ర వాసుదేవ, దారేలా సర్పంచ్ పాండురంగస్వామి, మాజీ ఎస్టీ సెల్ కార్యదర్శి సాగర సుబ్బారావు, టీడీపీ నాయకులు శంకరరావు, మురళి, మల్లేష్, అనంతగిరి మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఆనందరావు మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి కూటమి ప్రభుత్వంలో ఎన్టిఆర్ పింఛన్

- టీడీపీ డివిజన్ నాయకుడు,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

**పాడేరు,ఏప్రిల్1, ప్రభాతవార్త**



పాడేరు పంచాయతీ పరిధి రేకులకోలని గ్రామంలో టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు, టీడీపీ కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం బుదవారం నిర్వహించారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపి డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు ప్రారంభించిన సంక్షేమ విధానాలను నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రజల సంక్షేమమేనని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అభివృద్ధి మళ్లీ పుంజుకుందని చెప్పారు. భవిష్యత్తులో ప్రతి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం కల్పించే దిశగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని టీడీపీ డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు, బీజేపీ నాయకుడు పెనుమాక రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జర్రెల పి.హెచ్.సిని ఆకస్మిక తనిఖీ చేసిన పసుపులేటి నారాయణరావు

**గూడెం కొత్తవీధి ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)**



మండలం లో జర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ పసుపులేటి నారాయణ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాలు నుండి 15 సంవత్సరాల వయసు వరకు ఉన్న అమ్మాయిలకు కేన్సర్ వ్యాధి మహమ్మారి బారినుండి రక్షించుకునేందుకు హెచ్.పి.వి.వి. వ్యాక్సిన్ ఎంతగానో ఉపయోగపడుతుందని, అమ్మాయిల తల్లిదండ్రులకు వివరించి చెప్పి శత శాతం (100) అమ్మాయిలు అందరికీ హెచ్.పి.వి.వి. వెక్సినేషన్ పూర్తి చెయ్యాలని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో లో జర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మజీధ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మురళి, ఏ.ఎన్.ఎం.లు పాల్గొన్నారు.

## పంచాయతీ ప్రజలకు రుణపడి ఉంటా

**హుకుంపేట, ఏప్రిల్ 1,ప్రభాతవార్త**



సర్పంచుగా నన్ను ఎన్నుకొని రాజకీయంగా పరిచయం చేసిన పంచాయతీ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానని సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ తెలిపారు. ఈనెల రెండవ తేదీ నుండి సర్పంచుల పదవీకాలం ముగుస్తుండడంతో గ్రామపంచాయతీ ప్రజలు ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన తండ్రి రాజకీయంగా ఏర్పరిచిన బాటలో నడుస్తూ సర్పంచుగా ఎన్నికైన నని ,నాటినుండి ఎన్నో ఒడి దడుకులను ఎదుర్కొని పంచాయతీ ప్రజలకు సేవ చేయడం జరిగిందన్నారు. పంచాయతీ ప్రజలు ఇచ్చిన రాజకీయ అండ మొదటి మెట్టు అయితే మరిన్ని తన జీవితంలో సాధించవలసింది ఇంకా ఎంతో ఉందన్నారు. తనకు ఎల్లవేళలా అండగా ఉండి నన్ను ముందుకు నడిపించి నా పంచాయతీ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కొమ్మరమ, వై సర్పంచి గోవింద్, వార్డ్ మెంబర్లు కొర్ర నాగబాబు, వెంకట్ ,వైసిపి మండల అధ్యక్షులు పాంగి అనిల్, గండేరు సత్యం, వార్డు మెంబర్లు, పిసా కమిటీ సభ్యులు మధ్య రామకృష్ణ, కాసుల గోవింద్,అంగన్వాడి కార్యకర్తలు, పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్: సర్పంచును సన్మానిస్తున్న దృశ్యం.

## గత వైసీపీ ప్రభుత్వపు తప్పుడు విధానాలకు చెక్

- ఇది అమరావతి రైతుల చారిత్రాత్మక విజయం
- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు,ఏప్రిల్1, ప్రభాతవార్త:**




గత వైసీపీ ప్రభుత్వపు తప్పుడు విధానాలకు చెక్ -ఇది అమరావతి రైతుల చారిత్రాత్మక విజయమణి రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంగా ఉన్న కిడారి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అమరావతి రాజధాని అంశంపై ఘాటుగా స్పందించారు. అమరావతి కోసం రైతులు సాగించిన దీర్ఘకాల పోరాటం చివరికి ఫలించి చారిత్రాత్మక విజయాన్ని సాధించిందని ఆయన తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు, రాజధాని విషయంలో చేసిన గందరగోళం ప్రజల జీవితాలను ఇబ్బందులకు గురిచేసిందని తీవ్రంగా విమర్శించారు. రాయలసీమ సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు అమరావతినే ఏకైక రాజధానిగా కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, పరిపాలన సౌలభ్యం కోసం ఒకే రాజధాని అవసరమని, ఆ దిశగా అమరావతి మాత్రమే సరైన ఎంపిక అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, పట్టుదల వల్లే అమరావతికి దేశవ్యాప్తంగా మద్దతు లభించిందని తెలిపారు. పార్లమెంట్‌లో అమరావతికి వచ్చిన మద్దతు రైతుల పోరాటానికి దక్కిన గౌరవమన్నారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అమరావతి రైతుల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కిడారి శ్రావణ్ కుమార్ మండిపడ్డారు. రాజధాని అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించి రాష్ట్ర అభివృద్ధిని దెబ్బతీశారని ఆరోపించారు.

## ముంచంగిపుట్టు మండలంలో ఇంచార్జి జేసి శ్రీ పూజ సుడిగాలి పర్యటన

- లబ్బూరు ఈ ఏం ఆర్ ఎస్ స్కూల్, పి హెచ్ సి తనిఖీ

**ముంచంగి పుట్టు ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)**




అల్లూరి జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమాని శ్రీ పూజ బుధవారం ఉదయం ముంచంగిపుట్టు మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె మండలంలోని పలు ప్రభుత్వ విద్యా, వైద్య సంస్థలను తనిఖీ చేసి, క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. మంచంగి పుట్టు మండలంలోన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ( ఈ ఎం ఆర్ ఎస్)ను సందర్శించి పాఠశాలలోని సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. వారికి అందుతున్న విద్యబోధన,భోజన వసతుల, ఇతర సమస్యలపై ఆరా తీశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు సూచించారు. అనంతరం లబ్బురు పీహెచ్‌సీని సందర్శించి ఓపి పరిశీలించి లబ్బురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆర్.శ్యాంప్రసాద్ ను ఆసుపత్రి స్థితిగతులను, అంబులెన్స్ పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు పై ఆరాతీశారు. ఆసుపత్రిలోని మందుల నిల్వలు, రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకుంటూ, రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడదని సిబ్బందిని ఆదేశించారు. లబ్బూరు పీహెచ్సీ డాక్టర్ ఆర్ శ్యాంప్రసాద్ ఆశా కిరణ్ మిషన్ హాస్పటల్ ని ఎన్టీఆర్ ట్రస్ట్ వైద్య సేవ లో ఎంపెనెల్డ్ చేయాలని ఐటిడిఏ పిఓ ని అభ్యర్థించారు. ఈ పర్యటనలో మండల తాసిల్దార్ ఏం.బి.అప్పారావు, డిప్యూటీ తాసిల్దార్, వారితో పాటు మండల స్థాయి అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎం జన్ మన్ ఇళ్లులు మొండి గోడలకే పరిమితం

- పీఎం జన్ మన్ హౌసింగ్‌లో అవినీతి అక్రమాలు
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం

**అరకులోయ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పీఎం జన్మన్ పథకం కింద నిర్మిస్తున్న ఇళ్ళులు బిల్లులు చెల్లించక మొండి గొడలకే పరిమితమయ్యాయని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు కె. లోకనాథం విమర్శించారు. అరకులోయ మండలం పద్మాపురం పంచాయితీ బొండంగూడ గ్రామంలో బుధవారం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి ఉమామహేశ్వరరావు, మండల కార్య దర్శి కె రామారావు, సిపిఎం నాయకులు పద్మాపురం మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ జె భరత్ రామ్ బృందం పర్యటించి, లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించారు. అనంతరం లోకనాథం మాట్లాడుతూ పీఎం జన్మన్ ఇళ్ల పూర్తికాక పునాదులు, మొండి గోడలకే పరిమితమయ్యాయని తెలిపారు. 25 వేలకుపైగా అర్హులు ఉన్నప్పటికీ కేవలం 500 ఇళ్ల మాత్రమే పూర్తయ్యాయని పేర్కొన్నారు. పీవీటీజీ తెగల సంక్షేమానికి ప్రత్యేక పథకాలు ఉన్నప్పటికీ, నిధులు విడుదల చేయకుండా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వాటి అమలులో విఫలమయ్యాయని విమర్శించారు. ఎస్సి. ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా పివిటిజి గ్రామాల్లో అభివృధి కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పీఎం జన్మన్ పథకంలో జరిగిన అవినీతి పై ఉన్నత స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడవి తల్లి బాట ప్రకటన, ప్రచారార్భాటానికే పరిమితమవుతుందని అమలులో మాత్రం నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పీఎం జన్ మన్ హౌసింగ్ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేసి, లబ్ధిదారులు ఇళ్ల పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇది చేయకపోతే పీవీటీజీ లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

## ఆధ్వర్యంలో పాడేరులో ఉపాధ్యాయులు నిరాహార దీక్ష

**పాడేరు,ఏప్రిల్1, ప్రభాతవార్త:**




ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) అల్లూరి సీతారామరాజు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కిల్లో. రఘునాథ్ అధ్యక్షతన స్థానిక ఐటిడిఎ పాడేరు వద్ద తేది 1 ఏప్రిల్ 2026 బుధవారం జిల్లా స్థాయి ఒక రోజు నిరాహారదీక్ష బుదవారం నిర్వహించారు. ముందుగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ వి.శ్రీలక్ష్మి, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు యం.ఈశ్వర రావు లు దీక్షను పాల్గొన్న జిల్లా, మండల నాయకులకు, కార్యకర్తలకు పూలదండలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బిటిఎ జిల్లా అధ్యక్షులు వి. వెంకట రమణ, సిపిఎస్ జిల్లా అధ్యక్షులు మోరి. మోహన్ ఎపిజెఎసి కార్యదర్శి జి.సింహచలం పాడేరు డివిజన్ చైర్మన్ కె.సుబ్రమణ్యం దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర కార్యదర్శి యం.రాజుబాబు లు సంఘీభావం తెలిపారు. అనంతరం సమస్యలు సత్వరం పరిష్కారం చేయాలని కోరుతూ జిల్లా రెవిన్యూ అధికారి కి మెమోరండం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రఘునాథ్, మహేశ్వర రావు లతో పాటు సహాధ్యక్షులు చీకటి. నాగేశ్వరరావు, పార్వతి, గౌరవ అధ్యక్షులు చిట్టిబాబు, ట్రెజర్ యం.ధర్మారావు, జిల్లా కార్యదర్శులు దేముడు, కన్నయ్య, శ్రీను, ఆడిట్ కన్వీనర్ రాంబాబు, అనంత గిరి, ముంచంగిపుట్టు, అరకు వేలి, డుంబ్రిగుడ, పెదబయలు, హుకుంపేట, పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి తదితర మండలాల ప్రధాన నాయకత్వం పాల్గొని వినతిపత్రం అందజేశారు.

## పెన్షన్ పంపిణీ చేసిన బిజెపి మండల అధ్యక్షుడు కాకూరి శేఖర్‌గూడెం

**కొత్తవీధి,ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)**



మండలంలోని దేవరపల్లి పంచాయతీ మల్లికార్జున, తోకచిలుక గ్రామలలో కూటమి ప్రభుత్వం వృద్దులకు, వికలాంగులకు వితంతువులకు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జీ.కే వీధి బీజేపీ మండల అధ్యక్షుడు కాకురు శేఖర్. ప్రతి నెల తూచ తప్పకుండా 1వ తేదీన ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నా ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఆయన అన్నారు. 1వ తేది నే పెన్షన్ అందుకోవటంతో పెన్షన్ దారులు హర్షం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎ సతీష్,బిజెపి జిల్లా యువ మోర్చా కార్యదర్శి లకే ప్రసాద్,పిసా సెక్రెటరీ జె.బాబురావు పాల్గొన్నారు.

## రహదారి సౌకర్యం లేమితో పురిటినొప్పులతోనే మూడు కి.మీలు డోలీ ప్రయాణం

**డుంబ్రిగుడ: ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



మండలంలోని మారుమూల గ్రామ పంచాయతీ కొల్లాపుట్టు పంచాయితీ పరిధిలోని డొకిరిపాడు గ్రామానికి చెందిన పీవీటీజీ ఆదిమ గిరిజాతికి చెందిన నిండు చూలాలు అయినా గిరిజన మహిళా పాంగి. డొమినికి బుధవారం ఉదయం పురిటినొప్పులు రావడంతో రవాణా సౌకర్యం లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఆ గ్రామానికి గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో రహదారి నిర్మాణానికి 2.5 కోట్లు నిధులు మంజూరై రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుండగా మధ్యకాలంలో ప్రభుత్వం మారడంతో కూటమి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులకు అధికారులకు ఎన్నోసార్లు గ్రామస్తులు రోడ్డు నిర్మాణం పై విన్నవించిన ఫలితం లేకుండా పోయింది. రహదారి సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో, తీవ్ర వేదనలో ఉన్న ఆమెను కుటుంబ సభ్యులు బంధువులు సుమారు మూడు కిలోమీటర్ల దూరం డోలీలో మోసుకెళ్లాల్సి వచ్చింది. అనంతరం అంబులెన్స్ అందుబాటులో కూడా లేకపోవడంతో ప్రైవేటు ఆటోను ఆశ్రయించి అరకు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బొడ్ల మామిడి, డొకిరిపాడు, నిట్టమామిడి గ్రామాలకు తక్షణమే రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు గోవర్ధన్, గొల్లోరి నరసింగరావు, అప్పారావు, దయ, సింహాచలం తదితరులు డిమాండ్ చేశారు.

## ఎట్టకేలకు మండల కేంద్ర రాజేంద్రపాలెం సచివాలయం ప్రారంభం

- ప్రారంభించిన సర్పంచ్ పీటా సింహాచలం.. వైసిపి ప్రజాప్రతినిధులు గైర్హాజర్

**కొయ్యూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**

ఎప్పుడా? ఎప్పుడా? అని ఎదురుచూస్తున్న మండల కేంద్రం రాజేంద్రపాలెం గ్రామ సచివాలయం ఎట్టకేలకు బుధవారం ప్రారంభమైంది. పంచాయతీ సర్పంచ్ పీటా సింహాచలం, వార్డు మెంబర్లు లక్ష్మి, కాంతం, సింహాచలం ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది సమక్షంలో సర్పంచ్ పీట సింహాచలం రిబ్బన్ కట్ చేసి సచివాలయాన్ని ప్రారంభించారు. అయితే ఈ సచివాలయ ప్రారంభోత్సవానికి వైసీపీ ప్రజా ప్రతినిధులు ఉద్దేశపూర్వకంగానే గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత ఎస్ కే బి ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్త,ఆయా పోస్టులకు దరఖాస్తులు స్వీకరణ

**గూడెం కొత్తవీధి ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)**



జీ.కే వీధి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నందు ఏర్పడిన అంగన్వాడీ కార్యకర్త, ఆయా పోస్టుల ఖాళీలను భర్తీ చేసేందుకు దరఖాస్తులను కోరుతున్నట్లు జీ.కే వీధి (ఐ.సి.డి.ఎస్) సి.డి.పి.ఓ సి.హెచ్ ఝాన్సీ భాయ్ ఒక ప్రకటనను జారీ చేశారు. మొత్తం 57 ఖాళీలకు గాను 1 అంగన్వాడీ కార్యకర్త 56 ఆయా పోస్టులకు గాను పీఎం జన్మన్ స్కీమ్ ద్వారా 4 ఆయా పోస్టుల భర్తీ నిమిత్తం దరఖాస్తు కోరుతున్నట్లు తెలిపారు. ఈ పోస్టులకు స్థానిక ఎస్.టి అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణత, స్థానిక స్థిరనివాసము మరియు కుల ధ్రువీకరణ పత్రాలు కలిగి వివాహిత స్త్రీ అభ్యర్థుల నుండి సదరు పోస్టుల ఎంపిక కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సి.డి.పి.ఓ తెలిపారు. తేదీ 01/07/2026 (నియామక సంవత్సరం) నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలు పూర్తి కానీ వయసు కలిగి ఉండాలని అన్నారు. విద్యార్హతలు మరియు ప్రాధాన్యతలు కలిగిన స్త్రీ అభ్యర్థులు దరఖాస్తులను తేదీ ఏప్రిల్ 1 నుండి 15 వ తేదీసాయంత్రం 5 గంటల లోగా సంబంధిత శిశు అభివృద్ధి పథకం అధికారి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి నేరుగా గాని/పోస్ట్ ద్వారా గాని అందజేయాలని తెలిపారు. గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులను తిరస్కరించబడతాయని తెలియజేశారు. దరఖాస్తు తో పాటు వారి యొక్క కులము నివాసము మొదలగు ధ్రువపత్రములు నకళ్ళు గెజిటెడ్ అధికారి అటెస్టేషన్ చేయించి జతపరచాలని తెలిపారు.

## తప్పులు లేని పాస్ పుస్తకాలే లక్ష్యం

- గడువులోగా సేవలు అందించాలి: రెవిన్యూ డివిజనల్ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు

**డుంబ్రిగూడ, ఏప్రిల్ 01:( ప్రభాతవార్త):**



రెవిన్యూ సేవలో అలసత్వం వద్దని, తప్పులు లేని పాస్ పుస్తకాలే లక్ష్యంగా గడువులోపు లబ్ధిదారులకు సేవలు అందించాలని పాడేరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ త్రివేణి ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సేవలు, పట్టాదారు పాస్ పుస్తకాల సవరణలు ప్రజల ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులకు దిశనిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల విషయంలో అధికారులు అత్యంత జాగ్రత్తగా వహించాలి సూచించారు. ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, ప్రభుత్వ సేవలు పొందే విధానం, ఫోన్ కాల్స్‌కు స్పందించే తీరుపై వివరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. రెవెన్యూ యంత్రాంగం ప్రజల పట్ల సానుకూల దృక్పథంతో ఉండాలని, కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరూ సంతృప్తి చెందేలా సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, బి పిఎం రాజు అన్ని గ్రామాల వీఆర్వోలు లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో "మొబైల్ రికవరీ మేళా"

- బాధితులకు రూ.7 లక్షల విలువైన 65 మొబైల్ ఫోన్లు అందజేత

**పాడేరు,ఏప్రిల్1, ప్రభాతవార్త:**




అల్లూరి జిల్లా పోలీస్ శాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, ప్రజల ఆస్తుల రక్షణే ధ్యేయంగా పని చేస్తోంది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయం ఆవరణలో మొబైల్ రికవరీ మేళా"ను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం భాగంగా జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ గత ఏడాది అక్టోబర్ 29 వ తేదీ నుంచి ఈ ఏడాది జనవరి 5వ తేదీ మధ్య కాలంలో పోగొట్టుకున్న రూ. 7 లక్షలు విలువ గల 65 మొబైల్ ఫోన్లను రికవారి చేసినట్టు అయన తెలిపారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను సంబంధిత బాధితులకు స్వయంగా జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ చేతుల మీదుగా అందజేశారు. సరిహద్దులు దాటిన గాలింపు: కేవలం అల్లూరి జిల్లాలోనే కాకుండా, పొరుగు జిల్లాలైన తూర్పు గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, విజయవాడ, ఖమ్మం ఇతర జిల్లాలతో పాటు.. ఇతర రాష్ట్రాలైన ఒడిశా, తమిళనాడు, కర్ణాటక, వెస్ట్ బెంగాల్, తెలంగాణ ప్రాంతాల నుండి జిల్లా యంత్రాంగం ఈ ఫోన్లను రికవరీ చేసిందని ఎస్పీ తెలిపారు. మొబైల్ ప్రాముఖ్యత ఎస్పీ వివరిస్తూ "ప్రస్తుత కాలంలో మొబైల్ అనేది కేవలం మాట్లాడటానికి ఉపయోగించే పరికరం మాత్రమే కాదు, అది మన ఖిపర్సనల్ ఐడెంటిటీఖిగా మారిందనీ. మన ఫోటోలు, బ్యాంకింగ్ (యూపీఐ), ముఖ్యమైన నోట్స్ అన్నీ అందులోనే ఉంటున్నాయన్నారు. బాధితుల కళ్ళలో ఆ ఆనందం చూడటమే మాకు నిజమైన సంతృప్తి," అని ఎస్పీ అమిత్ బర్దర్ పేర్కొన్నారు. ఫిర్యాదు విధానం: మొబైల్ పోయినప్పుడు బాధితులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని ఎస్పీ స్పష్టం చేశారు. సిఈఐఆర్ పోర్టల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వెబ్సైట్లో ఖి లాస్ట్ మొబైల్ ఆప్షన్ ద్వారా ఐఎంఇఐ నెంబర్, ఫోన్ మోడల్ వివరాలు నమోదు చేయవచ్చన్నారు., ప్రజలు ఈ విధానాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ మేళా రికవరి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బాధితులకు వారి మొబైల్ ఫోన్లను స్వయంగా అందజేసి, ప్రజలు తమ మొబైల్ ఫోన్లు పోయిన సందర్భంలో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. అలాగే, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పోలీసులు వేగంగా కేసులను పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మొబైల్ ఫోన్ల రికవరీలో కృషి చేసిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్కే. సాదిక్, పీసీ 3643 హరి విష్ణు, హెచ్‌సీ 429 చి. నాగేశ్వరరావు, హెచ్‌సీ 1241 బి. కనకరాజు, హెచ్‌సీ 158 బర్లా సత్యనారాయణ. పీసీ 2274 పి.రవి కుమార్, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

- 29 కార్మిక చట్టాలను అమలు చేయాలి: కళ్లకు గంతలు కట్టి కార్మికులు నిరసన

**పాడేరు,ఏప్రిల్1, ప్రభాతవార్త;**




అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో ఎఐటియుసి జిల్లా సమితి ఆధ్వర్యంలో కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపు మేరకు ఏప్రిల్ 1 న బ్లాక్ డే పాటించాలని నల్లని రిబ్బన్లు కళ్ళకు కట్టుకొని పాడేరు ఐటిడిఎ వద్ద నిరసన కార్యక్రమం బుదవారం కార్మికులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి అమర్,జల్లి రాజుబాబు లు పాల్గొని మాట్లాడుతూ నేటి నుండి 4 లేబర్ కోడ్ లను అమలు లోకి తేవటాన్ని నిరసిస్తూ బుదవారం బ్లాక్ డే గా పాటించాలని కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపునివ్వడంతో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేసామన్నారు..4 లేబర్ కోడ్ లు అయిన వేతన కోడ్ 2019,పారిశ్రామిక సంబంధాల కోడ్2020,సామాజిక భద్రత కోడ్ 2020,వృత్తి భద్రత,ఆరోగ్య పరిస్థితి కోడ్ 2020 లను తీసుకురావటం లో పెద్దఎత్తున కార్మికులకు నష్టం పోతారన్నారు. కార్మిక హక్కులు కాలరాయబడతా యని 8 గంటల పనిదినం పోయి 12 గంటలకు పెంచబోతున్నారన్నారు. 4 లేబర్ కోడ్ లు రద్దు అయ్యేవరకు 29 చట్టాలు అమలు కొరకు దేశం లో కార్మిక వర్గం బీజేపీ పై పెద్దఎత్తున పోరాటాలు కు సంసిద్ధం అవుతాయని అమర్,రాజబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి రాంబాబు ఉపాధ్యక్షులు కృష్ణ, శివశంకర్, లక్ష్మయ్య,సత్తిబాబు లు తో పాటుగా వివిధ కార్మిక సంఘాల నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

ong-12_ong-12.qxd 4/2/2026 12:00 AM Page 1



## నాలుగు లేబర్ కోడ్స్‌పై కేంద్రానికి సిఐటియు వ్యతిరేక గళం

**(రాంబిల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలంలో దేశవ్యాప్తంగా కార్మిక వర్గాల హక్కులను ప్రభావితం చేసే నాలుగు లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని తీసుకున్న నిర్ణయంపై సిఐటియు తీవ్ర వ్యతిరేక గళం వినిపించింది, కార్మిక చట్టాల సమగ్ర సంస్కరణ పేరుతో తీసుకొచ్చిన ఈ కోడ్స్ వాస్తవానికి కార్మికుల హక్కులను తగ్గించే విధంగా ఉన్నాయని సిఐటియు జిల్లా కార్యదర్శి జి. దేవుడు నాయుడు, మండల కన్వీనర్ చందక రామకృష్ణ, వై రాము ఆరోపించారు, ఇప్పటికే ఉన్న అనేక రక్షణాత్మక చట్టాలను బలహీనపరచడం ద్వారా కార్మికుల భద్రత, ఉద్యోగ స్థిరత్వం, వేతన హామీలు ప్రమాదంలో పడ్డాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాంబిల్లి,కలవలపల్లి, వై లోవ, వెంకయ్యపాలెం గ్రామాల మోటార్ కార్మికులు,నేవీ నిర్మాణ కార్మికులు,సెజ్‌కార్మికులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి అనిత

- చేనేత కార్మికురాలి వద్ద చీరను కొనుగోలు చేసిన హోం మంత్రి..

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి అనిత బుధవారం పర్యటించారు. ముందుగా విశాఖ నుంచి నక్కపల్లి అవ్వరు వీధికి చేరుకున్న మంత్రికి స్థానిక మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి అనిత ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తూ ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా నేతన్నల జీవితాల్లో కొత్త వెలుగులు నింపే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలపై కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. చేనేత మగ్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, దీని వల్ల చేనేత కార్మికులపై కరెంట్ బిల్లుల భారం తగ్గి ఆదాయం పెరుగుతుందని మంత్రి వివరించారు. నక్కపల్లిలో చేనేత కార్మికులతో మాట్లాడిన మంత్రి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఒక చేనేత కార్మికురాలితో కలిసి మగ్గంపై నేసి, ఆమె వద్ద నుంచి చీరను కొనుగోలు చేశారు. అప్పల పాయకరావుపేట గ్రామంలో కూడా మంత్రి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం బోదుగలం సమీపంలోని అత్యంత వైభవంగా నిర్వాసితులు నిర్మించుకున్న ఆర్ అండ్ ఆర్ కాలనీలో గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, వినోద్ రాజు, పట్టణ దేశం అధ్యక్షులు అడ్డూరి లోవరాజు, కర్రీ వెంకట సత్యనారాయణ( కే వీ), నానేపల్లి రాఘవులు, అయినంపూడి అప్పలరాజు, గిడుతూరి బాబ్జి, కొప్పిశెట్టి వీరబాబు, పచ్చిపులు నాగేశ్వరరావు (పాము), టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చించెలుపు పద్దు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలునాటి నానాజీ, జిల్లా కార్యవర్గ సభ్యులు కోసూరు శ్రీనివాసరావు, దేవరపు లోవరాజు, పట్నానికి చెందిన పలువురు టిడిపి గిడుతూరి బాబ్జి, నాయకులు ఉన్నారు.

## శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకున్న చాగంటి కోటేశ్వరరావు

**అనకాపల్లి, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర ఇలవేల్పు రాష్ట్ర పండుగ గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో మాజీ మంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో కొత్త అమావాస్య రాష్ట్ర జాతర మహోత్సవంలో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక ప్రవచన చక్రవర్తి, రాష్ట్ర ప్రభుత్వం సలహాదారుడు (నైతిక విలువలు) చాగంటి కోటేశ్వరరావు అమ్మవారి ని బుధవారం సాయంత్రం దర్శించుకొని, ప్రత్యేక పూజల నిర్వహించారు, ఆలయానికి వచ్చిన ఆయనకు పూర్ణకుంభంతో మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆయనను అమ్మవారి చిత్రపటం, ప్రసాదం ఇచ్చి మాజీమంత్రి , శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహ కమిషనర్ యాళ్ళశ్రీధర్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్ కుమార్,దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్ కుమార్, మారిశెట్టి శంకర్రావు,కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వద్దాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, తదితరులు పాల్గొన్నారు,

## రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి "అనిత"కు నక్కపల్లి లో స్వాగతం.!

**(అడ్డురోడ్డు, ప్రభాతవార్త )**



నక్కపల్లి పట్నంలో అభివృద్ధి పథకాలలో భాగంగా చేనేత కార్మికుల వద్దకు వచ్చిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కు పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో పట్టణ దేశం కార్యదర్శి గిడుతూరి బాబ్జి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. మహిళలు ఎదురెళ్లి హారతులు ఇచ్చారు. అనంతరం మహిళలతో కలిసి హోమం సెల్ఫీ దిగారు .

## జడ్పీ నిధులతో అంగన్వాడీ భవనం ప్రారంభం

**బుచ్చయ్యపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



బుచ్చయ్యపేట మండలంలో మంగళాపురం గ్రామంలో చిన్నారులు, గర్భిణీ స్త్రీలకు మెరుగైన పౌష్టికాహారం, ముందస్తు విద్యను, అందించే లక్ష్యంతో జడ్పీ నిధులతో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని జడ్పిటిసి దొండా రాంబాబు ప్రారంభించారు. ఈ అంగన్వాడి భవనం జిల్లా పరిషత్ నిధులు నుండి సుమారు 7 లక్షల రూపాయలతో నిర్మించారు జడ్పిటిసి నిధులను అధికంగా తాగునీటి వనరులు అభివృద్ధికి,గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు వినియోగిస్తున్నామన్నారు.సొంత భవనం ఏర్పాటు కావడంతో అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దొండా రాంబాబు, గ్రామ సర్పంచ్ పద్మ రేఖ, గ్రామ పెద్దలు, వైసిపి నాయకులు పాలుగున్నారు.

## భద్రతా దిశగా అడుగులు

: సెయింట్ గోబైన్ సంస్థ సహకారంతో రాంబిల్లిలో సౌరదీపాలు

**(రాంబిల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త)**



రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా (ఐపిఎస్) ఆదేశాల మేరకు రాంబిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వినూత్న సామాజిక భద్రత కార్యక్రమం చేపట్టారు, రాత్రి సమయాల్లో ప్రయాణికుల రక్షణ కోసం వెంకటాపురం జంక్షన్ నుండి నావికాస్థావరం వరకు ఉన్న ప్రధాన రహదారిపై 25 సౌర వీధి దీపాలను ఏర్పాటు చేశారు, సెయింట్ గోబైన్ సంస్థ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) కార్యక్రమాల భాగంగా ఈ ప్రాజెక్టును అమలు చేయడం జరిగింది, పర్యావరణ హిత సౌర శక్తిని వినియోగించడం ద్వారా విద్యుత్ ఖర్చులను తగ్గించడమే కాకుండా పచ్చ శక్తి వినియోగాన్ని ప్రోత్సహించడం కూడా ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని సంస్థ ప్రతినిధులు శివకుమార్ మురుగేషన్ (ప్లాంట్ హెడ్) మరియు శివప్రసాద్ (హెచ్ఆర్) అన్నారు, చీకటిగా ఉండే మలుపులు, జంక్షన్ వద్ద వెలుతురు పెరగడం వల్ల వాహనదారులుకు, పాదచారులకు ప్రమాదాలు తగ్గుతాయని స్థానిక సీఐ సిహెచ్ నర్సింగరావు పేర్కొన్నారు, పరిశ్రమల సహకారంతో ప్రజల భద్రత కోసం ఇలాంటి మరిన్ని చర్యలు చేపడతామని పోలీసులు తెలిపారు, ఈ వినూత్నమైన చర్య పై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పోలీస్ శాఖకు మరియు సహకరించిన సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు, ఇలాంటి కార్యక్రమాలు ఇతర ప్రాంతాలకు కూడా మార్గదర్శకంగా నిలవాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గంజాయితో ముగ్గురు వ్యక్తుల అరెస్టు

**గొలుగొండ ఏప్రిల్ 1, ప్రభాతవార్త**

కృష్ణాదేవిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అల్లూరు పార్కు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ద్విచక్రంపు వాహనంపై తరలిస్తున్న గంజాయితో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ ఐ రుషికేశ్వరరావు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏజెన్సీ నుంచి వచ్చే వాహనాలను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నామని ఈ తనిఖీల్లో భాగంగా వ్యక్తులు ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తూ పట్టుపడ్డారన్నారు. పట్టుబడిన వారిలో ఇద్దరు వ్యక్తులు అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం చెందిన కూడా రామకృష్ణ, కోన గణపతి, అనకాపల్లి జిల్లా నర్సీపట్నం గ్రామానికి చెందిన గంగిరెడ్ల సాయికుమార్ ముగ్గురు వద్ద నుండి గంజాయితోపాటు రెండు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుందామని అన్నారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలియజేశారు.

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- రెవెన్యూ అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణన్

**అనకాపల్లి, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)**



జిల్లాలోని ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో, జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న భూముల తాలూక తాజా పరిస్థితులను తెలుపుతూ నివేదికలు సమర్పించాలని, సంక్షిష్ట పరిస్థితులకు సంబంధించి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పట్టాదార్ పాస్ బుక్స్ పంపిణీ, రీ సర్వే, వెబ్ ల్యాండింగ్ పోర్టింగ్, తదితర అంశాలపై నిర్వహించాల్సిన విధి విధానాల గురించి ప్రస్తావించారు. మ్యుటేషన్ల ప్రక్రియలో జాప్యాన్ని నివారించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 30 ప్రకారం అందరికీ ఇల్లు కార్యక్రమంపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. చౌక ధరల దుకాణాలు, పెట్రోలు బంకులను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చౌక ధరల దుకాణాలకు మహిళలు పిల్లలు వచ్చినట్లయితే ముందుగా వారికి సరుకులు పంపిణీ చేయాలని, మంచి నీరు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో చర్చించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో గ్యాస్ కొరత లేదని, గ్యాస్ ఏజెన్సీలలో ముందస్తు బుకింగ్స్ లేకుండా చూడాలని, గ్యాస్ సిలిండర్లను డోర్ డెలివరీ ద్వారా మాత్రమే అందజేయాలని, గ్యాస్ గోడౌన్ వద్ద ఎటువంటి డెలివరీలు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గనులు క్వారీలపై అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో ఫైర్ క్రాకర్ యూనిట్ల కు సంబంధించిన తనిఖీ నివేదికలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, అనకాపల్లి నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారులు వివి రమణ, షేక్ ఆయేషా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, సర్వే శాఖ ఏడీ, డీఎస్ఓ, పలువురు తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, పలువురు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో హౌసింగ్ అధికారులు సేవలు

- లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోండి - హౌసింగ్ ఇ. ఇ ఎన్. నాగేశ్వరరావు

**(ఎస్ రాయవరం, ప్రభాతవార్త)**



మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో మండల హౌసింగ్ కార్యాలయ నిరుపయోగంగా ఉండడంతో బుధవారం కార్యాలయంను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. మౌలిక సదుపాయాలు లేకపోవడంతో కొద్ది సంవత్సరాలుగా మూసివేసి ఉన్న కార్యాలయమును మౌలిక సదుపాయాలు కల్పించి హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. నాగేశ్వరరావు, మండల పరిషత్ ఏవో కె.రమేష్ బాబు చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ ఈ మాట్లాడుతూ... మండలంలోని హౌసింగ్ లబ్ధిదారులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఈ కార్యాలయం ఏర్పాటు చేశామని,నిత్యం హౌసింగ్ సిబ్బంది అందుబాటులో ఉంటారని, లబ్ధిదారులు సమస్యలు ఉంటే నేరుగా కార్యాలనుకొచ్చి తమ సమస్యలను తెలియజేయాలని, వేరే కార్యాలయాలు చుట్టూ తిరగనవసరం లేదని హౌసింగ్ అధికారులు సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో డి ఈ విజేయుడు ,ఏఈ యుగంధర్. హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

- కార్యక్రమంలో రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్:: ధూళి రంగనాయకులు

**(రాంబిల్లి ఏప్రిల్ 1, ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం హరిపురంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి ధూళి రంగనాయకులు, లోవపాలెం గ్రామంలో పిఎసిఎస్ చైర్మన్ ఎరిపల్లి చిట్టిబాబు హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పాలనలో పెన్షన్ అనేది ప్రజల హక్కు, పేదలకు భరోసా అని అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక్క అర్హుడికి కూడా పెన్షన్ ఆపకుండా ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ది అని గర్వంగా చెప్పారు, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వ లేక వైసిపి పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు, కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు ధూళి అప్పల నాయుడు స్కూల్ చైర్మన్ అప్పారావు, జోగా పైడిరాజు, ధూళి నూకరాజు, ఆంజనేయ నూకరాజు, తెలుగు యువత అధ్యక్షులు ఎరుపల్లి అజయ్ ,గ్రామ పార్టీ అధ్యక్షుడు చెల్లూరి ఆనంద్ , బూత్ ఇంచార్జ్ గనగల కోదండరావు,సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు వద్ద చలివేంద్రాలు ఏర్పాటు

**(ఎస్ రాయవరం ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)**



మండల కేంద్రమైన ఎస్ రాయవరం వెలుగు కార్యాలయం వద్ద,పలు పంచాయతీల పరిధిలో బుధవారం చలివేంద్రాలు ఏర్పాటు చేశారు.ఎస్ .రాయవరం వెలుగు కార్యాలయం వద్ద చలివేంద్రం మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసారు. చలివేంద్రాన్ని మండల పరిషత్ ఏవో రమేష్ బాబు చేతులమీదుగా ప్రారంభించారు. వేసవికాలం ప్రారంభం కావడంతో కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా మంచినీరు సదుపాయం కల్పించినట్లు వెలుగు ఏపిఎం శివప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాతీలు, సత్య, ఆరుద్ర వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గుమ్మడ అమ్మలు ఆలయంలో శాంతి హోమం చేపట్టిన సుందరపు బ్రదర్స్

**(రాంబిల్లి ఏప్రిల్ 1, ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామంలో ఉన్న ఇలవేల్పు శ్రీ గుమ్మడ అమ్మ తల్లి దేవాలయంలో లోక కళ్యాణార్థం శాంతి హోమం ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు నిర్వహించారు, ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర జనసేన పార్టీ ముఖ్య వ్యవహారాల ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ హోమాలు పూజలు మా గ్రామీణ ప్రాంతాల్లో శాంతి, ఆరోగ్య అభివృద్ధిని తీసుకొస్తాయని, అమ్మవారి అనుగ్రహంతో సుఖ సంతోషాలతో నియోజకవర్గ ప్రజలందరూ బాగుండాలని, వేద పండితులతో గాయత్రీ మంత్ర జపం, హోమంతో ప్రార్థించామని అన్నారు, ఈ కార్యక్రమంలో సుందరపు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెన్షన్లు సద్వినియోగపరచుకోండి: ఎమ్మెల్యేరాజు

**చోడవరం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



పేదవారి సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగపరచుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన చోడవరంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ అందజేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దయవల్ల ప్రతినెల ఒకటో తేదీన లబ్ధిదారులందరికి పెన్షన్ అందుతున్నాయని వారికి రుణపడి ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా చోడవరం మండలంలో మొత్తం 12,719 మంది లబ్ధిదారులకు 53 లక్షల 68, 2000 రూపాయలు పెన్షన్లు అందజేయచ్చు ఉండగా బుధవారం 1163 మందికి 49 లక్షల 8500 పంపిణీ చేశారు. 9 శాతం పెన్షన్ పంపిణీ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పాలనను ప్రజలకు చేరువ చేసింది ఎన్టీఆర్

-చంద్రబాబే మాదాల నూతన గ్రామసచివాయం ప్రారంభోత్సవంలో సియ్యారి దొన్నుదొర

**అరకు రూరల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువచేసింది తెలుగుదేశం పార్టీయేనని అందులో తొలిత ఎన్టీ రామారావు, తర్వాత చంద్రబాబు నాయుడు అని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, టీడిపి అరకు అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి డా. సియ్యారి దొన్ను దొర అన్నారు. అరకు వేలి మండలం మాదల పంచాయతీ గ్రామ సచివాలయం నూతన భవనాన్ని డా.సియ్యారి దొన్ను దొర బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయ భవనం నిర్మాణం కోసం స్థలాన్ని దానం చేసిన బీమ్మిడి అప్పన్నను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. గ్రామ సచివాలయ నిర్మాణంలో కీలక భూమిక పోషించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉద్యోగి గిరిని , తాపీ మేస్త్రిని, కాంట్రాక్టర్ సివేరి దొన్నుని మాజీ సర్పంచ్ సన్యాసిని ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ దుష్ట కాంగ్రెస్ నుంచి ఆంధ్రప్రదేశ్ కు విముక్తి కలిగించాలని ఆనాడు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సబ్, పట్వారి వ్యవస్థను రద్దుచేసి పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో గ్రామ పంచాయతీ, మండల పరిషత్తు, జిల్లా పరిషత్ వంటి మూడంచెల వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. తొలి సారిగా పాలకులన్నా.. అధికారులన్నా.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అవగాహన ఏర్పడింది ఎన్టీ రామారావు తీసుకువచ్చిన పాలన వికేంద్రీకరణతో కూడిన సంస్కరణలతోనే అన్నారు. తర్వాత చంద్రబాబు నాయుడు జన్మభూమి కార్యక్రమం పెట్టి గ్రామాలలో ఏయే సమస్యలు ఉంటే ఆ సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించేలా అధికారులే గ్రామానికి వచ్చి ప్రజలందరితో మమేకమైనటువంటి గొప్ప వ్యవస్థను తీసుకు వచ్చారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రజలకు అధికారులను, ప్రభుత్వాన్ని అత్యంత చేరువుగా ఉండే వ్యవస్థలను తెలుగుదేశం తీసుకొచ్చిందన్నారు. ఈరోజు మాదలలో నూతన గ్రామ సచివాలయం ప్రారంభం చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాదల వంతలా సర్పంచ్ శ్రీవాసరావు, పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, అరకు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు సియ్యారి అజయ్ దొర, మాదల మాజీ సర్పంచ్ కొర్ర సన్యాసి, మాదల టీడీపీ సినియర్ నాయకుడు సొమెలి సన్యాసి, ఎంపీటీసీ కిల్లో సుందర్, మాజీ ఎంపీటీసీ భర్త అభిమాన్, వార్డ్ మెంబర్స్ సోన్నాయి గంగ, సివేరి సంధ్యారాణి, కిల్లో సింహాద్రి, జన్ని రాజు, కిల్లో జైసాన్, టీడీపీ సీనియర్ నాయకులు పాడి చందు, సివేరి అప్పలనాయుడు, పెదలబుడు వార్డ్ మెంబర్స్ ఇమ్మంది సత్యనారాయణ, బోయి దామోదర్, సిరాగం గ్రామ కమిటీ అధ్యక్షుడు పూజారి మాణిక్యం, బస్కి గ్రామ కమిటీ అధ్యక్షులు కొర్ర బాలరాజు, యువనాయకుడు కిల్లో నాగేంద్ర, అరకు వ్యాలీ క్లస్టర్ కో కన్వీనర్ కిల్లో మోహన్ దాస్ మరియు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## ఈనెల 23 నుండి 26 వరకు ఎర్రగొండమ్మ తల్లి జాతర మహోత్సవాలు

**కొయ్యూరు ఏప్రిల్ 1 ప్రభాతవార్త**



ఈనెల 23 నుండి 26 వరకు శరభన్నపాలెం నడిం పాలెం గ్రామాల మధ్య వెలసిన శ్రీ శ్రీ ఎర్ర గుండమ్మ తల్లి జాతర మహోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిశ్చయించడం జరిగిందని చైర్మన్ గొడ్డేటి మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కుసిరెడ్డి శివప్రసాద్, శరభన్నపాలెం సర్పంచ్ కిముడు సత్యనారాయణ, కొయ్యూరు పిఏసిఎస్ చైర్మన్ సుమర్ల సాంబశివరావు, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సంపరి శివకుమార్ , వైస్ సర్పంచ్ సంపరి త్రిమూర్తులు, టిడిపి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జంపా వెంకటరమణ, కొయ్యూరు టిడిపి పార్టీ మండలమహిళా ఉపాధ్యక్షురాలు గాం రమాదేవి, మాజీ సర్పంచ్ దారకొండ నారాయణమూర్తి, పల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## 91.29 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

- జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమాని శ్రీ పూజ

**పాడేరు,ఏప్రిల్1, ప్రభాతవార్త**



జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను శత శాతం పంపిణీ చేయాలని అధికారులకు జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పీవో తిరుమానిశ్రీపూజ ఆదేశించారు. బుధవారం ఉదయం ఆమె పాడేరు మండలం గుత్తులపుట్టు గ్రామంలో శాసనమండలి సభ్యురాలు కావలి గ్రీష్మ ప్రసాద్ తో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లను అంద జేశారు. జిల్లాలో మొత్తం 73,862 మంది లబ్ధిదారులకు 31.26 కోట్ల రూపాయలను పంపిణీ చేయాల్సి ఉండగా, మొదటిరోజు 28.53 కోట్ల రూపాయలు అందించడం జరిగిందన్నారు. సిగ్నల్ సమస్యలను అధిగమించుటకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, పింఛన్ల పంపిణీలో అల్లూరి సీతారామరాజు జిల్లా మొదటి స్థానంలో నిలవాలని, అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేసి పంపిణీ ని వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి తేజ రతన్, ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ వర్కర్స్ సంక్షేమం భద్రత లక్ష్యం

**చోడవరం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



ఎలక్ట్రికల్ వర్కర్స్ సంక్షేమము, భద్రత రాష్ట్ర సంఘం లక్ష్యమని రాష్ట్ర ఎలక్ట్రికల్ వర్కర్స్ ప్లంబర్ యూనియన్ అధ్యక్షుడు డివి సత్యనారాయణ చెప్పారు. చోడవరం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో, శ్రీ సిద్ధి వినాయక ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అండ్ ప్లంబర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర యూనియన్‌లో మరింత మంది సభ్యులు చేరడం అవసరమని, సభ్యత్వం ద్వారా లభించే ప్రయోజనాలు సంఘ సభ్యులు పాటించాల్సిన నియమ నిబంధనలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి నాయకులు మాట్లాడుతూ, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ ప్లంబర్స్‌కు భద్రత, సామాజిక రక్షణ, వృత్తి అభివృద్ధి కోసం సంఘం బలోపేతం కావడం అత్యంత అవసరమని తెలిపారు. సంఘం ద్వారా సభ్యులకు భవిష్యత్తులో బీమా, సహాయ నిధులు, శిక్షణ కార్యక్రమాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో రా ష్ట్రఉపాధ్యక్షులు కే పాల్ రాజు,ప్రధాన కార్యదర్శి కె. శ్రీహరి రావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు తనికెళ్ల కోటేశ్వరరావు లు చోడవరం మండల శ్రీ సిద్ధి వినాయక ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు కోరుకొండ బ్రహ్మానందం పాల్గొనగా ప్రెసిడెంట్ గన్ రెడ్డి కళ్యాణ్ గంగాధర్ అధ్యక్షత వహించారు. ఇంకా సెక్రటరీ దాడి శివకుమార్, కోశాధికారి చప్పా పెంటరావు, జాయింట్ సెక్రటరీ కోన మధు పలువురు సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘం బలోపేతానికి అందరూ కట్టుబడి పనిచేయాలని తీర్మానించారు.

## దార్లపూడి గ్రామ సర్పంచ్‌కి ఘనంగా సన్మానం

**(ఎస్ రాయవరం ఏప్రిల్ 1 ప్రభాతవార్త)**



మండలంలోని దార్లపూడి గ్రామ సర్పంచ్ ఎం సుభాషిణి ని బుధవారం ఘనంగా సన్మానించారు. తమ పంచాయతీ పాలకవర్గం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధికి సహకరించిన మండల అధికారులు గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బంగారు సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి గంగరాజు, పోలిశెట్టి పెదఈశ్వర రావు, పంచాయతీ సిబ్బంది, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో పాల్మెన్‌పేట విద్యార్థి అద్వితకు మొదటి స్థానం

**పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట మండలం, పాల్మన్ పేట గ్రామానికి చెందిన విద్యార్థి మైలపల్లి అద్విత్ మార్చి 29,30 తేదీల్లో రాజమండ్రిలో జరిగిన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్ లో అత్యంత ప్రతిభ కనబరిచి అండర్ 9 విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. దీంతో అద్విత్ కు రాష్ట్ర స్థాయి చెస్ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారుల జాబితాలో చోటు దక్కింది. అద్విత్ ప్రస్తుతం రాజమండ్రిలోని భోది ఇంటర్నేషనల్ స్కూల్లో 3 వ తరగతి చదువుతున్నాడు. అద్విత్ తండ్రి మైలపల్లి అశోక చక్రవర్తి పాయకరావుపేట నియోజకవర్గంలో అధికార తెలుగుదేశం పార్టీలో చురుకైన యువ నాయకుడుగా పనిచేస్తున్నారు. తల్లి మాలతి రాజమండ్రి కెడిసి హాస్పిటల్లో క్లినికల్ హెడ్ గా పనిచేస్తున్నారు. చిన్న వయస్సులోనే ఓపెన్ చెస్ టోర్నమెంట్ లో ప్రతిభ కనబరుస్తూ ప్రథమ స్థానంలో నిలిచిన అద్విత్ ను కోచ్ విత్తనాల కుమార్, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందించారు.

## గ్యాస్ సమస్యలు పరిష్కరించాలి : సాడి



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : నియోజకవర్గంలో వంట గ్యాస్ కొరత వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు ఎదుర్కొంటున్న పరిస్థితిని పురస్కరించుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గం సమన్వయకర్త సాడి శ్యాంప్ర సాద్ రెడ్డి నేతృత్వంలో వైసిపి బృందం ఇచ్ఛాపురం తహసీల్దార్ వెంకటరావుకి ప్రజల ఆందోళన గూర్చి వినతిపత్రం సమర్పిం చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం ప్రజలకు ఇక్కట్లపాలు చేస్తున్నారని శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి బిసి విభాగం రాష్ట్ర కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, డిసిఎంఎస్ మాజీ అధ్యక్షుడు సల్ల దేవరాజు, క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రత్తి అన్వేష్, వైసిపి మున్సిపల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి సుగ్గు ప్రేమ్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రతినిధి పిలక దేవరాజు, ఇచ్ఛాపురం నియోజకవర్గం బూత్ కమిటీ కన్వీనర్ సాలిన గాంధీ, మాజీ కౌన్సిలర్ పి.తేజేశ్వరరావు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోండ్రు



సంతకవిటి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: మండలంలో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమో హన్ బుధవారం విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు తో కలిసి సురవరం, మండాకురిటి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటిటికీ వెళ్లి వృద్ధులు, వితంతువులకు, వికలాంగులకు పంపిణీ చేసారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారి వృద్ధాప్య, వితంతు పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకి మాత్రమే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో సంతకవిటి మండల టీడీపీ అధ్యక్షులు గట్టి భాను, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వల్లూరు గణేష్, మండల పీఏసీఎస్ చైర్మన్ చెలికాని మహేష్ బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస్, గురవాణ నారాయణరావు, నియోజకవర్గ నాయకులు, మండల సీనియర్ నాయకులు, తాజా మాజీ సర్పంచులు, ఎంపిటీసీలు, అనుబంధ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రీడాకారుడికి అండగా ఎస్‌జీఎఫ్



కవిటి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతున్న క్రీడాకారుడికి ఎస్‌జీఎఫ్ స్వచ్ఛంద సంస్థ అండగా నిలిచింది. కవిటి మండలం, కవిటి పంచాయతీ తొత్తుడిపుట్టుగ గ్రామానికి చెందిన జెన్ని దేవేంద్ర ఇటీవల తమిళనాడులో జరిగిన గోల్ షాట్ బాల్ పోటీలలో ప్రతిభ చూపి, త్వరలో శ్రీలంకలో జరగనున్న అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనే అవకాశాన్ని పొందారు. అయితే నిరుపేద కుటుంబానికి చెందిన దేవేంద్రకు ప్రయాణ ఖర్చులు భారంగా మారాయి. ఈ నేపథ్యంలో ఆయన పరిస్థితి పత్రికల్లో వెలుగులోకి రావడంతో పలువురు దాతలు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఎస్‌జీఎఫ్ సంస్థ దేవేంద్రకు రూ.8,000 ఆర్థిక సహాయం అందజేసింది. మరింత మంది దాతలు సహాయం అందిస్తే, దేవేంద్ర అంతర్జాతీయ వేదికపై మరింత మెరుగైన ప్రతిభ కనబరచగలడని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పీవో చేతులమీదుగా పెన్షన్ పంపిణీ



సీతంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పవర్ స్వప్నిల్ జగన్నాథ్ చేతుల మీదుగా సీతం పేటలో బుధవారం పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వ హిం చారు. ఈ సందర్భంగా పివో మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా వృద్ధులు వికలాంగులకు వితంతువులకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాలన్నారు. అం దరూ సచివాలయ సిబ్బంది భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు. ఎంపీడీవో బిబి మిశ్రా, స్థానిక పంచాయతీ కార్యదర్శి బి.రామకృష్ణ పాల్గొన్నారు.

## పన్ను వసూళ్లలో రెండోస్థానంలో రాజాం మున్సిపాలిటీ



రాజాం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : రాజాం మున్సిపాలిటీలో ఆర్థిక సంవత్సరం చివరలో ఆస్తి పన్ను సేకరణలో కమిషనర్ రామచంద్రరావు కృషితో రాష్ట్రంలో ఉన్న 123 కార్పొరేషన్లు, మున్సిపాలిటీలో రెండవ స్థానం సాధించింది. మున్సిపాలిటీలో 4.2 కోట్లు గాను 3.28 కోట్ల వసూళ్లు చేసి రెండవ స్థానంలో నిలిచింది. కమిషనర్ వ్యూహాత్మక చర్యలతో ముందు నుండి ప్రచార సాధనాలతో పురపాలక సంఘంలో ప్రజలను చైతన్య పరిచి ఈ విధంగా రెండవ స్థానంలో మున్సిపాలిటీని అభివృద్ధి పదంలో ముందుకు నడిపించిన సిబ్బందిని అభినందించారు.

## ఘనంగా సీతారామ కల్యాణం



కంచిలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా కంచిలి రైల్వేస్టేషన్ ఆవర ణలో గల సీతారామ స్వామి దేవాలయంలో మంగళవారం సాయంత్రం సీతారామ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. పండితుల వేదమంత్రోచ్ఛరణలు, మంగళవాయి ద్యాల నడుమ సంప్రదాయబద్ధంగా శ్రీ సీతారాముల కళ్యాణ క్రతువు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం జనసందోహంతో కిటకిటలాడగా, స్వామివారి కళ్యాణ ఘట్టాలను వీక్షిస్తూ భక్తులు పులకించిపోయారు. వేదపండితులు శాస్త్రోక్తంగా క్రతువును నిర్వహించడంతో ప్రతి ఘట్టం సంప్రదాయ సౌందర్యాన్ని ప్రతిబింబించింది. ఆలయ ప్రాంగణం దీపాల అలంకరణతో ఆధ్యాత్మిక శోభను సంతరిం చుకుంది. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఉత్సవాల విజయవంతానికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, యువత సమన్వయంతో కృషి చేశారు. అన్ని ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## దివ్యాంగుడికి అండగా..



వీరఘట్టం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : పోలీసులలో కఠినత్వమే కాదు, మానవత్వం కూడా ఉంటుందని నిరూపించిన ఎస్సై షణ్ముఖరావుకు వీరఘట్టం ప్రజలు నీరాజనాలు పడుతున్నారు. దివ్యాంగుడికి అండగా నిలిచి, నేనున్నానంటూ నిండు మనసుతో తమ సేవా నిరతిని నిరూపించుకుని అందరి అభిమానాన్ని చూరగొన్నారు ఎస్సై షణ్ముఖరావు. వీరఘట్టం మన గ్రోమోర్ సెంటర్ వద్ద మధ్యాహ్నం 1.30 సమయంలో మండలంలోని బొడ్లపాడు గ్రామానికి చెందిన పొన్నాడ సంతోష్ అనే దివ్యాంగుడు ప్రమాదవశాత్తు కాలువపై పడిపోయాడు. తలకు గాయమై తీవ్రంగా రక్తస్రావం అయ్యింది. అక్కడ ఉన్న చాలామంది ఈ విషయాన్ని గమనించారు గాని అయితే ఎవరు అంతగా పట్టించుకోలేదు. విధి నిర్వహణలో భాగంగా అటువైపుగా జీపులో వెళుతున్న వీరఘట్టం ఎస్సై షణ్ముఖరావు ఈ ప్రమాదాన్ని గమనించారు. తన వాహనాన్ని ఆపి క్షతగాత్రుడును పరిశీలించారు. నుదుటి నుండి అధికంగా రక్తస్రావం కావడంతో వెనువెంటనే 108 వాహనంకు ఆయన స్వయంగా ఫోన్ చేసారు. 108 వాహనంలో క్షతగాత్రుడును దగ్గరుండి ఎక్కించి ప్రథమచికిత్స చేయించారు. అనంతరం వైద్య చికిత్స కోసం వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించారు. ఇదే విషయాన్ని సంతోష్ వారి కుటుంబ సభ్యులకు ఎస్సై సమాచారాన్ని అందజేశారు.

## హెల్మెట్ లేకుంటే చర్యలు తప్పవు : ఎస్ఐ



వీరఘట్టం, ఏప్రిల్ 1 ప్రభా తవార్త: ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేకుంటే చర్యలు తప్పని ఎస్ఐ షణ్ము ఖరావు హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రం లోని మన గ్రోమోర్ సెంటర్ వద్ద వాహనాలను తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. హెల్మెట్ నిండు ప్రాణాలను రక్షిస్తుందని, కుటుంబా లు సురక్షితంగా ఉంటాయని ఆయన అన్నారు. అలాగే కారులో ప్రయాణం చేటప్పుడు డ్రైవర్‌తో పాటు ప్రక్క సీట్లో కూర్చున్న వ్యక్తి కూడా సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఆటోలు అతివేగంగా నడపకూడదని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించి నిర్లక్ష్యంగా ఆటో నడపకూడదని ఆయన అన్నారు. ఇటు వంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు ఉన్నవి, లేనివి కూడా పరిశీలన చేసి వాటిపై కూడా ప్రత్యేకంగా దృష్టిపెట్టారు.

## పూతకవలస డిప్యూటీ వార్డెన్ సస్పెన్షన్

సీతంపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పూతకవలస గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో డిప్యూటీ వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.లక్ష్మిని సస్పెండ్ చేసినట్లు పవర్ స్వప్నల్ జగన్నాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సరుకులు దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపణలపై విచారణ నిర్వహించి నివేదిక ఇవ్వాలని ఏపీవో చిన్నబాబుకు ఆదేశించారు.

## గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే



ఆమదాలవలస, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త) : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమదాల వలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం కొరపాం, తోటాడ గ్రామపంచాయతీలో నిర్మించిన సిసి రోడ్లును బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమదాలవలస నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రహదారులు, మంచినీటి సౌకర్యం అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చేపన సత్తిరాజు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్ రావు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు నూకరాజు, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి వండాన ఉదయ్ కుమార్, తమ్మినేని నాని, ఎంపీడీవో సీపాన రామ్మోహన్‌రావు,తోటాడ సర్పంచ్ బి.శ్రీనివాస రావు, నాయకులు బుడుమూరు సీతారాం, తాండ్ర హరి, కూన అమ్మాజీ, హనుమంతు బాలకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉచిత విద్యుత్ పథకంతో చేనేత కార్మికుల సంబరాలు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి పెట్టింది. రాష్ట్రంలో మగ్గం నేతన్నలకు నెలకు 200 యూనిట్ల వరకు మరమగ్గం (పవర్ లూమ్) నేతన్నలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే పథకాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా చేనేత కార్మికులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును సన్మానించారు. చేనేత కార్మికుల ఆర్థిక భారాన్ని తగ్గించడం మాత్రమే లక్ష్యం కాదు, వారికి ఉత్తమ జీవన ప్రమాణాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ ఉచిత విద్యుత్ పథకం చేనేత కార్మికులకు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో కూచిట్టి కాంతారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయడం పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు అవసరం : ఎస్పీ



శ్రీకాకుళం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ, బాధితులకు తక్షణ సహాయం మరియు ప్రమాదాల నివారణపై జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులకు సూచ నలు జారీ చేశారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పెండిం గ్ కేసులు దర్యాప్తు, రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యలు, డ్రోన్లు, సాంకేతిక అప్లికేషన్ల వినియోగం, కేసుల పురోగతి, ఆన్‌లైన్ పోర్టల్స్‌లో సమాచారం నమోదు విధానాల అంశాలపై జిల్లా ఎస్పీ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగిన అనంతరం చర్యలు చేపట్టడం కన్నా ముందస్తు నివారణ చర్యలు చేపట్టడం వల్ల ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ప్రమాదాలకు దారి తీసే కారణాలను ముందుగానే గుర్తించి, తగిన నివారణ చర్యలు అమలు చేయడం ద్వారా సత్ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్, భద్రత నియమాల అమలును కఠినంగా పర్యవేక్షించడం, హెల్మెట్ రహిత డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తు, వేగవంతమైన విచారణ సాధించడంలో సాంకేతిక పరిజ్ఞానం ఆధారిత స్మార్ట్ పోలీసింగ్ కీలకమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు అదేవి ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు డ్రోన్లు వినియోగం పెంచాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన కేసులు దర్యాప్తులో పురోగతి సాధించాలని పలు అంశాలపై పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ దిశ నిర్దేశాలు చేశారు.

## రూ. 4 వేలు పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ : అచ్చెన్న



కోటబొమ్మాళి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు అన్నారు. కోటబొమ్మాళి హడ్కో కాలనీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లతో పాల్గొని లబ్దిదారుల ఇంటకి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు విద్యుత్ ఖర్చు భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా మగ్గం నేతన్నలకు నెలకు 200 యూనిట్ల వరకు, మరమగ్గం(పవర్ లూమ్) నేతన్నలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని నేడు శ్రీకారం చుట్టామని అన్నారు. జిల్లాలో 3లక్షల 60 వేల మంది పింఛన్‌దారులకు రూ.130 కోట్లు, టెక్కలి నియోజకవర్గంలో 41 వేల మందికి రూ.17.7 కోట్లు, కోటబొమ్మాళిలో వేయి మంది లబ్దిదారులకు రూ.43 లక్షలు స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామం సిబ్బంది ఇళ్లకు వెళ్లి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సామాజిక పింఛన్లు పంపిణీ పారదర్శకంగా పంపిణీ జరగాలని, సాంకేతిక సమస్యలు ఉంటే అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, కళింగ వైశ్య కార్పొరేషన్ అధ్యక్షులు బోయిన గోవింద రాజులు, కోటబొమ్మాళి పీఏసిఎస్ అధ్యక్షులు వెలమల విజయ లక్ష్మి, ఎంపిడిఓ ఫణీంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేత మండపల్లి



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: చిదంబరేశ్వర క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 విజేతగా మండపల్లి నిలిచింది. రన్నర్‌గా జివైసిసి నిలిచింది. ఉత్తమ బ్యాట్స్‌మెన్‌గా బాలు, ఉత్తమ బౌలర్ కె.లోకేష్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ కె.లోకేష్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ధర్మ సిరీస్‌లో అత్యుత్తమ క్యాచ్ సతీష్ విజేతలకు డాక్టర్ శేషు యాదవ్ 10111 రూపాయలు స్పాన్సర్ చేసారు. రన్నర్స్‌కు కౌన్సిలర్ కల్లా దీలీప్ కుమార్ 5555 రూపాయలు స్పాన్సర్ చేసారు. మండపల్లి 10 ఓవర్‌లలో 120 పరుగులు చేసింది. జివైసిసి 8 ఓవర్‌లలో 71 పరుగులు చేసింది.

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం : కూన



ఆమదాలవలస, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త): పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని కొరపాం పంచాయతీలో చేపానపేట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవి కుమార్ మాట్లాడుతూ లబ్ధిదారులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రతిఒక్కరూ చేయూతను అందించాలన్నారు. ప్రతినెల లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పెన్షన్ అందించడంతో వారి ఇళ్లలో ఆనందాన్ని చూస్తున్నామని అన్నారు. కుటుంబంలో భర్తకు పెన్షన్ వచ్చి ఆ భర్త మరణిస్తే వెంటనే భార్యకు పెన్షన్ బదిలీ చేసే విధానాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. దీనివలన అర్హులైన ప్రతి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల అందేలా కృషి చేస్తుందని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని, సామాజిక పింఛన్ల పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ, అర్హులైన వారికి నెల మొదటి తేదీనే నేరుగా పింఛను అందించడంతో ఈ ప్రభుత్వం తమ వెంట ఉందన్న భరోసా, ధైర్యం, నమ్మకం వారికి కలుగుతున్నాయని అన్నారు. జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్రావు, రాష్ట్రకాళింగా కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత, తమ్మినేని నాని, వండాన ఉదయ్ కుమార్, నూకరాజు, సర్పంచ్ చేపాన సత్యరాజు, మాజీ సర్పంచ్ మట్ట జగ్గారావు, అన్నేపు భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో విషాదం.. విద్యార్థి మృతి



పాతపట్నం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు మెట్లపై నుండి కింద పడి ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని మృతి చెందడంతో పాఠశాలలో విషాదఛాయలు అలముకున్నా యి. వివరాల్లోకి వెళ్తే కోటబొమ్మాళి గ్రామానికి చెందిన చింతల సింహాద్రి, కొత్తమ్మల కుమార్తె చింతల పూజిత (12) పాతపట్నం అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 7వ తరగతి (బిసెక్షన్) చదువుతోంది. బుధవారం మధ్యాహ్నం భోజనం కోసం మూడవ అంతస్తు నుంచి క్రిందకు దిగుతుండగా రెండ అంతస్తు వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుందని పాఠశాల సిబ్బంది తెలిపారు. మెట్ల వద్ద ఉన్న రైలింగ్‌ను ఆనుకుని దిగుతుండగా, ఒక్కసారిగా కాలు జారి సెకండ్ ఫ్లోర్ నుంచి నేరుగా గ్రౌండ్ ఫ్లోర్‌లో పడిపోయిందన్నారు. తీవ్రంగా గాయపడిన పూజితను పాఠశాల సిబ్బంది తక్షణమే పాతపట్నం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తరలించారు. పరిక్షించిన వైద్యులు పూజిత అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. పూజిత సోదరి తనూస ఇదే పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. పూజిత మరణవార్త తెలుసుకున్న వెంటనే ఆమె తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రికి చేరుకుని భోరున విలపించారు. మరికొన్ని రోజుల్లో వేసవి సెలవులకు ఇంటికి రావాల్సిన తమ బిడ్డ విగతజీవిగా పడి ఉండటాన్ని చూసి వారు గుండెలవిసేలా రోదించారు. ఈ సంఘటనపై పాతపట్నం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీకాకుళం వార్త



## బ్రెయిన్ స్ట్రోక్ బాధితుడికి ఆర్థిక సాయం



కవిటి, ఏప్రిల్1, ప్రభాతవార్త : కవిటి మండలం జగతి గ్రామానికి చెందిన నెయ్యల రవి పరాలసిస్ (బ్రెయిన్ స్ట్రోక్) తో బాధపడుతున్నారని విషయాన్ని తెలుసుకుని బాధితుడి అక్క హేమలతతో 10వ తరగతి చదువుకున్న స్నేహితులు ఆర్థిక సహాయం అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ మేరకు బుధవారం రవి తల్లికి సహాయంగా రూ.9 వేలు గ్రామ సర్పంచ్, పెద్దల చేతుల మీదుగా అందజేశారు. మరింత మంది దాతలు ముందుకొచ్చి రవిని ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పూడి వరప్రసాదరావు, పెద్దలు భావన సీతారామమూర్తి, మోహనరావు పట్నాయక్, భావన రాంకుమార్, పిరియా వెంకటరమణ, భావన రవి, భావన భాస్కర్, లమ్మత ప్రభాకర్, పొలకల సాగర్, నెయ్యిల జగదీష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు బాసటగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు



వీరఘట్టం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : పేదలకు బాసటగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు నిలుస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు మోజూరు తేజోవతి అన్నారు. బుధవారం వీరఘట్టం మండలంలోని మూల లంక, గాదిలంక గిరిజన గ్రామాలలో పెన్షన్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఆమె అన్నారు. ప్రతి లబ్ధిదారుడికి సమయానికి పెన్షన్ అందేలా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని, గెలిచిన వెంటనే ఒకేసారి పెన్షన్లు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఆమె అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని ఆమె స్పష్టం చేశారు. సాసుబిల్లి వెంకటరమణ (బుజ్జి), పప్పల మహేష్, తమరాపు అప్పలనాయుడు టీడీపీ అరకు పార్లమెంటు నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రభుత్వం



పాతపట్నం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : మండలంలోని కాగువాడ వస్త్రపురి కాలనీలో బుధవారం చేనేత మరియు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొని అర్హులైన నేతన్నలకు చేనేత పింఛన్లు పంపిణీ చేసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేతన్నలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గోవిందరావు మాట్లాడుతూ చేనేత కార్మికులు మన సాంప్రదాయాలకు ప్రతీకలు అని, వారి కష్టం వల్లే మన సంస్కృతి నిలబడుతోందన్నారు. ప్రభుత్వం నేతన్నల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు కరెంటు, మరమగ్గాలకు నెలకు 500 యూనిట్లు వరకు ఉచిత కరెంటును అందిస్తూ, కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించి నేత కార్మికులకు ఆదాయం పెరిగేలా చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నేతన్నలు పాల్గొన్నారు.

## మండకాలనీలో మాఊరికి మలేరియా వచ్చింది కార్యక్రమం



సీతంపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : సీతంపేట మండలం మండ కాలనీలో మా ఊరికి మలేరియా వచ్చింది కార్యక్రమాన్ని ఉప వైద్య అధికారి డాక్టర్ విజయ పార్వతి బుధవారం గ్రామంలో అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని, ఇంటింటి జ్వరాల సర్వేని అంతే కాకుండా మలేరియా రాకుండా ఇంటి లోపల పిచికారి కార్యక్రమాన్ని, ఐఆర్ఎస్ బయట కాలువలో ఉన్న లార్వాలను చంపే కార్యక్రమమైన ఆంటీలర్వల్ ఆపరేషన్ ఏఎల్ఓ చేపట్టడం జరిగిందన్నారు. మలేరియా జిల్లా కన్సల్టెంట్ ఎల్.శ్రీకాంత్, మలేరియా సబ్ యూనిట్ అధికారి మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వేణుకుమారి దంపతులకు ఘన సత్కారం



పాతపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : పాతపట్నం మేజర్ పంచాయితీ సర్పంచ్ మరియు పాలకమండలి పదవీకాలం ముగిసిన సందర్భంగా సర్పంచ్ సిర్ల వేణుకుమారి జోగారావు దంపతులకు పాలకమండలి సభ్యులు మరియు మండల వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్, ఉప సర్పంచ్ సవిరిగాన మమతలు ఘనంగా సత్కరించారు. వార్డు మెంబర్లు అందరూ కలిసి సిర్ల వేణుకుమారి దంపతులకు సాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. వీరికి ఈవో రామచంద్రరావు మరియు సిబ్బంది వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొండాల ఎరకయ్యతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితురాలికి రూ.10 వేలు పింఛను అందజేత



కోటబొమ్మాళి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: మండలం కొత్తపేటకు చెందిన దుంపల నారాయణమ్మకు అదే గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు రూ.10000 పింఛను అందజేశారు. గతంలో నారాయణమ్మకు వితంతు పింఛను రూ.4000 వచ్చేది. ఇటీవల కిడ్నీ వ్యాధికి గురైన కారణంగా కూటమి ప్రభుత్వం పది వేల రూపాయలు పింఛను మంజూరుచేసింది. ఈ మంజూరి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మక్క లక్ష్మణరావు, ధర్మాన నాగరాజు, ఆర్.బాబురావు, మక్క సూరి, జీరు రామకృష్ణ, దాసరి కృష్ణ వర్ధన్ బాబు, రాము, తదితరులు రోగి గృహానికి వెళ్ళి అందజేశారు.

## రాములోరి ప్రాంగణంలో ఒడిశా నృత్యం



కంచిలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : కంచిలి రాములోరి ప్రాంగణంలో చిన్నారులు చేసిన ఒడిస్సా నృత్యం పలువు రుని ఆకట్టుకుంది. బుధవారం సోంపేట రైల్వే స్టేషన్ ఆవర ణలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ దేవాలయం ప్రాంగణం లో ఒడిస్సా ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా, కల్చరల్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో ఒరిస్సా ఆంధ్ర బోర్డర్‌లో ప్రాంతాలలో ఒడిస్సా సాంస్కృతిని, భాష ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు దర్శన యోగ ఆశ్రమం వాసులు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన ఒడిస్సా నృత్య కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వీరిని కమిటీ సభ్యులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కొల్లి రథో, బృందావన దలై, సుదర్శన్ బెహరా, డి.చౌదరి, భాస్కర్ పాడి, రామ హరిపాడు, త్రినాధ సాహూ, తదితరులు పాల్గొన్నారు.

## కర్తలిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ



కంచిలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: కంచిలి మండలం కొల్లూరు పంచాయతీ కర్తలి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేశారు. ఇవే కాకుండా అనేక రకాల సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న కూటమి ప్రభుత్వంకి ధన్యవాదములు తెలియజేసారు. ప్రజలు సంతోషంగా వున్నారు అని త్వరలో మొదటి విడత (2021)లో భాగం గా ఏప్రిల్ 16 నుండి జనగణమన కార్యక్రమం జరుగుతుంది అని, జాబ్ క్యాలెండరు ఇవ్వడం నిరుద్యోగులకి శుభపరిణమని రమేష్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఐటీడీపి కంచిలి మండలం అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

చెలి

# అన్న దాతకు అండగా..



**వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చారామె. రైతుల కష్టాలేంటో తనకు బాగా తెలుసు అందుకే సాగులో తక్కువ పెట్టుబడితో అధిక దిగు బడులు సాధించేలా పరిశోధనలు చేశారు. అవి సత్ఫలితా లనిచ్చాయి. ఆ సేవలకు గుర్తింపుగా తాజాగా జాతీయస్థాయి ఉత్తమ మహిళా శాస్త్రవేత్తగా అవార్డు అందుకున్నారు డాక్టర్ తమ్మినేని శ్రీలత.**

దేశంలో 20 మందిని ఎంపిక చేయగా ఆంధ్రప్రదేశ్ నుంచి అవకాశం దక్కించుకున్నది శ్రీలత ఒక్కరే. మాది శ్రీకాకుళం జిల్లా లక్ష్మీ నృపురం. అమ్మానాన్నలు రామారావు, గెడ్డమ్మలిద్దరూ ఉపాధ్యాయులే అయితే మాది వ్యవసాయ కుటుంబం. నాన్న కూడా ఖాళీ సమయంలో సాగు పనులు చూసుకునేవారు. ఎంత ఇష్టంగా, ఓపికగా చేసినా దిగుబడులు పొందకపోగా నష్టాలే చవిచూశారు. అది నాపై చాలా ప్రభావం చూపింది. అందుకే వ్యవసాయ విద్యనే ఎంచుకు న్నాను. నాకో తమ్ముడు, అన్నయ్య, ఆడపిల్లకు చదువెందుకని ఎంతమంది అన్న అమ్మానాన్నలు అన్నదమ్ములతో సమానంగా నన్నూ చదివించారు. నేను సాయిల్ సైన్స్‌లో పీహెచ్‌ఏ పూర్తి చేసి 1990లో శాస్త్రవేత్తగా ఉద్యోగంలో చేరాను. ప్రస్తుతం అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన పరిశోధన. ఆచార్య ఎన్జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీలో సీనియర్ ప్రొఫెసర్, సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ విభాగం అధిపతిగా కూడా చేస్తున్నాను. మావారు సుబ్రహ్మణ్యం వ్యవసాయశాఖలో సహాయ సంచాలకులు. మాకిద్దరు అమ్మాయిలు. మొదట్నుంచీ నా దృష్టి వ్యవసాయ పెట్టుబడి తగ్గించడం మీదే. నిజానికి ప్రకృతి మనకు ఇచ్చే వనరులెన్నో, వాటిని సమర్థంగా వినియోగించుకుంటే భూసారాన్ని పెంచడంతోపాటు ఖర్చులూ తగ్గించుకోవచ్చు. మట్టి పరీక్షలు చేయించుకుంటే ఏ పంటకు ఏ మందులు ఎంత మొత్తంలో వాడొచ్చు అనే అంశమ్మీద చాలా పరిశోధనలు చేశాం. చాలామంది రైతులు అవగాహన లేమితో అవసరానికి మించి నత్రజని మందులు వేస్తున్నారు. దీనివల్ల పెట్టుబడి పెరగడమే కాదు... పంటలకు చీడపీడలు ఎక్కువగా సోకుతున్నాయి. దీని గురించి రైతులకు ప్రత్యేక సదస్సులు నిర్వహించి మరీ బృందంతో అవగాహన కల్పిస్తున్నాం. నాలుగు చొప్పున చెరకు, గోగు రకాల రూపకల్పనలోనూ భాగస్వామిగా ఉన్నా. జీవ మందులనూ రైతులకు పరిచయం చేస్తున్నాం. ఇప్పుడు చాలా మందిది సేంద్రియ బాటే వాళ్లకి ఈ జీవ ఎరువులు తప్పనిసరి. వీటిని ఘన, ద్రవరూపాల్లో మా పరిశోధన ఉత్పత్తి చేస్తున్నాం. వీటిని ఎప్పుడు, ఎలా వాడాలి? భూమిలో తేమ ఎంత ఉండేలా చూసుకోవాలి? ఏయే పంటలకు వాడాలన్నది ఇతర రైతులకీ చెబుతున్నాం.

**అదే లక్ష్యం ..** ద్రవ ఎరువుని ఏడాది, ఘనవాటిని ఆరునెలలపాటు వాడుకోవచ్చు. వీటితో మొక్క ఎదుగుదల వేగవంతమవుతుంది. దిగుబడులూ 10-20 శాతం పెరుగుతాయి. భూమిలోకి చేరే రసాయనాలు తగ్గుతాయి. కాలుష్యం తగ్గడంతోపాటు భూసారం పెరుగుతుంది. తెగుళ్లనూ కొంతమేర అరికట్టవచ్చు. ఈ విషయాలు రైతులకు చెప్పడమే కాదు... వ్యవసాయ విద్యార్థులకు ఈ అంశాల్లో తర్ఫీదునిస్తున్నా. మా ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఈ సేవలకు గుర్తింపుగానే జాతీయ స్థాయిలో ఉత్తమ మహిళా శాస్త్రవేత్తగా ఎంపికయ్యా. ఐకార్ ఇండియన్ ఇన్ డిగ్రీ ఆఫ్ సాయిల్ సైన్స్ భోపాల్‌లో నిర్వహించిన జాతీయ సదస్సులో ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఉత్పత్తుల ధరలు పెరిగిపోతున్నాయి. దీనికితోడు లభ్యత తగ్గుతోంది. ఇలాంటప్పుడు జీవ ఔషధాలను వాడొచ్చు. అయితే వీటిల్లోనూ బోలెడు రకాలు. అలాకాకుండా పంటను బట్టి ఒకే జీవ ఎరువు వేస్తే శ్రమ, అలాంటివాటిని అందించాల న్నది నా కోరిక. ప్రస్తు ఖర్చు ఇంకా చాలా తగ్గుతాయి. నాటిమీదే పనిచేస్తున్నా.



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న : మా పెద్దమ్మాయి ఇటీవలి కాలంలో మొండిగా మారుతోంది. ఆరు నెలల క్రితం మాకు మరో పాప పుట్టింది. చిన్నపాపపై ఎక్కువ శ్రద్ధ చూపడం వల్ల పెద్దమ్మాయిలో కోపం, ఈర్ష్య, అసహనం పెరిగినట్లు అనిపిస్తోంది. ఏడవ తరగతి చదువుతున్న ఆమె, చెల్లిని ఆదరించకుండా తనకు పోటీగా భావిస్తోంది. 'నన్ను పట్టించుకోవడం లేదు' అని బాధపడుతోంది. ఆమెలో మార్పు తీసుకుని రావడానికి మార్గం చెప్పండి. -ఒక సోదరి, విశాఖపట్నం

**జవాబు:** అమ్మ, మీరు చెప్పిన పరిస్థితి చాలా సహజమైనది. ప్రతి కుటుంబంలో, ముఖ్యంగా రెండో బిడ్డ పుట్టిన తర్వాత ఇలాంటి భావోద్వేగ మార్పులు కనిపిస్తాయి. పెద్దమ్మాయి మనసులో 'ఇప్పటి వరకు నాదైన ప్రేమ ఇప్పుడు పంచబడుతోంది" అన్న భావన రావడం సహజం. చిన్నపాపపై ఎక్కువ శ్రద్ధ చూపడం వల్ల 'నన్ను మర్చిపోయారు" అనే అభద్రతా భావం కలగవచ్చు. దీనివల్ల ఈర్ష్య, కోపం, దూరం పెరగడం జరుగుతుంది. ఇక్కడ ముఖ్యమైనది చెల్లి పోటీ కాదు, తోడు అన్న భావనను ఆమెలో కల్పించడం. ప్రతిరోజూ కొంత సమయం ఆమె కోసం కేటాయించండి. ఆమె భావాలను శ్రద్ధగా విని, అర్థం చేసుకోండి. 'నువ్వు నాకు చాలా ప్రత్యేకం" అనే భావాన్ని మాటల్లో, చర్యల్లో చూపండి. చిన్నపాపను చూసుకోవడంలో ఆమెను భాగస్వామ్యం చేయండి. నీవు చెల్లిని చూసు కుంటే నాకు ఎంతో సహాయం చేసినట్టే" అని చెప్పండి. ఎప్పుడూ పోలికలు చేయకండి. చిన్న పాపను ఆమె ముందు అతిగా పొగడటం నివారించండి. ఇంకా ఒక చిన్న టిప్స్ పాటించండి. ఎవరైనా చిన్న పాపకు గిఫ్టులు తీసుకొస్తే, వాటిని అక్క చేతుల మీదుగా ఇప్పించండి. తరువాత వాటిలో కొన్ని ఆమెకు ఇవ్వండి. బిస్కెట్లు, చాక్లెట్లు ఇస్తే వాటిని పెద్దమ్మాయి కూడా ఇవ్వండి. ఇది ఆమె మనసులో ప్రేమను పెంచుతుంది. 'నువ్వే చెల్లికి గురువు" అనే బాధ్యత ఇవ్వండి. అప్పుడు ఆమెలో ఆత్మవిశ్వాసం, బాధ్యతా భావం పెరుగుతుంది. పెద్దమ్మాయి కోపంగా ప్రవర్తించినప్పుడు అదే స్థాయిలో స్పందించకండి. ప్రశాంతంగా విని, సున్నితంగా వివరించండి. రామాయణం, మహా భారతం వంటి కథల ద్వారా అన్నాచెల్లెళ్ల అనుబంధం గొప్పదనాన్ని చెప్పండి. అక్క అంటే తల్లి తర్వాత తల్లి" అన్న భావనను ప్రేమతో పరిచయం చేయండి.సరైన సమయంలో ప్రేమ, సహనం, అర్థం చేసుకోవడం ఉంటే ఈ చిన్న దూరం, జీవితాంతం నిలిచే అనుబంధంగా మారుతుంది.

## వ్యథ
# చెల్లి పోటీ కాదు, తోడు



# ఒకసారి శరణు వేడిన చాలు !



నల్ల మస్తాన్ గారు గుంటూరుకు వచ్చిన తొలి దినాలలో ఒక రోజు ఉరుములు, మెరుపులతో కుంభవృష్టిగా వాన కురవసాగింది. విశేషమే మిటంటే ధ్యానం చేస్తున్న మస్తాన్ గారి ఇంటిపై ఒక వర్షపుచుక్క కూడ పడకపోవటం. ఇంతలో పిడుగు పడి ఒక మేక పిల్ల. ఒక మనిషి మరణించారు. వర్షం తగ్గింది. మస్తాన్ గారు సమాధి నుండి లేవగానే మరణించిన మేకపిల్ల కనిపించింది. ఆయన దానివద్ద కూర్చొని, భగవధ్యానం చేసి, దాని చుట్టూ ముమ్మారు తిరిగి 'ఉఠో' అన్నారు. ఆ మేకపిల్ల లేచి మస్తాన్ గారి పాదాల సందునుండి దూరి వెళ్లిపోయింది. ఈ వార్త ఊరంతా వ్యాపించగా పిడుగుపాటుతో మరణించిన వ్యక్తి తల్లి వచ్చి, మస్తాన్ గారి పాదాలను పట్టుకుని వల, వల దుఃఖించింది. కరుణా సముద్రుడు ఆ తల్లి దుఃఖంచూడలేక పోయాడు. శవం వద్దకు పోయి దైవ ధ్యానం చేసి, శరీరాన్ని తాకాడు. వెంటనే విగత జీవికి ప్రాణం వచ్చింది. లేచి కూర్చున్నాడు. సంగతి గ్రహించి మస్తాన్ గారి పాదాలపై పడ్డాడు. మహనీయుల కరుణకు పాత్రమైన ఏ జీవి అయినా అదృష్టవంతులే, జంతువు కావచ్చు, మనిషి కావచ్చు. షిరిడీలోని ద్వారాకామాయిలో కొలువై ఉన్న సాయి ఇందుకు భిన్నుడు కాదు. అది 1917వ సంవత్సరం. వైశాఖ మాసం (మే నెల). ఎండలు మండిపోతాయని ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. ఒక పిచ్చి కుక్కచే కరవబడిన ఒక చిన్ని కుక్క వెంటబడ్డారు. దిక్కులేని వారికి దేవుడే దిక్కు అనే నానుడి జంతువులకు కూడా వర్తిస్తుంది. అది ద్వారకా మాయిలోనికిపరుగు తీసింది. గ్రామస్తులందరు అది బయటకు వస్తే చంపటానికి బయట నిలబడి 'బాబా! ఆ కుక్క పిచ్చిది. వెలుపలకు తరమండి, దానిని చంపెదము అనగా, సాయిబాబా పిచ్చివారలారా! దూరంగా పొండు. దిక్కులేని ఈ చిన్న జీవిని చంపదలచినారా. అన్నాడు. ఆ జీవి రక్షణ పొందింది. అంతియే కాదు దాని పిచ్చి కూడా మటుమాయమైంది. సాయినాథుని పాదధూళితో పరమ పావనమైన ద్వారకామాయిని శరణు వేడిన వారికి ఆపదలు ఆమడ దూరం పోతాయి. సాయి రక్షణ పొందిన చాలు - భీతికి తావు ఉండదు.

**- యం.పి.సాయినాథ్**

# జడ సన్నమవుతోందా ?



**ఎప్పుడో నాలుగు వెంట్రుకలంటే సరే! అదే పనిగా ఊడుతుంటే అమ్మాయిల మనసు చివుక్కుమంటుంది. అవును మరి... పెరగడానికి ఏళ్లు తీసుకుంటుంది. అదే ఊడుతూ పోతే దెబ్బకు జడ చిక్కిపోతుంది. అది చూసి మరీ బాధపడుతాం. ఒత్తిడి, పోషకాహార లోపం, హార్మోనుల్లో మార్పులు, రసాయనిక ఉత్పత్తులు... ఇలా ఎన్నో కారణాలు దీనిమీద ప్రభావం చూపుతాయి. అయితే చిన్న మార్పులు చేసి చూడండి... పరిష్కారం దొరుకుతుంది.**

- వెంట్రుకలు కెరటిన్ అంటే ప్రొటీన్తో తయారవుతాయి. కాబట్టి, ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్ డి. ఫోలిక్ యాసిడ్ ఆహారంలో లేకపోతే కుదుళ్లు బలహీనపడతాయి. అందుకే గుడ్లు, పప్పుధాన్యాలు, క్యారెట్, పాలకూర, పాలపదార్థాలతోపాటు విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి.
- .కొన్నిసార్లు ఆహారమే అన్ని పోషకాలనూ అందించలేదు. బయోటిన్, కొలాజెన్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ఎ, బి విటమిన్ల సప్లిమెంట్ల రూపంలో తీసుకోవాల్సి ఉంటుంది. నిపుణుల సలహాతో తీసుకోండి ఒత్తిడి ఇప్పుడు ప్రతిఒక్కరికీ సహజమైపోయింది. దీని ప్రభావం పడేదీ కురుల మీదే! అందుకని యోగా, ధ్యానం, శ్వాస వ్యాయామాలు చేయండి. ఇవి ఒత్తిడిని తగ్గిస్తాయి. హార్మోనుల మీద సానుకూల ప్రభావం చూపుతాయి.
- వెంట్రుకలు ఆరోగ్యంగా పెరగాలంటే పోషకాలు అందాలి. అంటే మెరుగైన రక్తప్రసరణ కూడా అవసరమే. కాబట్టి, రోజూ మాడుని తప్పనిసరిగా మర్దన చేసుకోవాలి. వారంలో రెండు రోజులైనా కొబ్బరినూనె ఏర్పాటు పట్టిస్తే మేలు. కలరి కలరింగ్, హీట్ స్టైలింగ్‌లకు దూరంగా ఉండండి. రసాయనాల్లేని మైల్డ్ షాంపూలనే ఎంచుకోండి అయినా లాభం లేకపోతుంటే... నిపుణుల సాయం కోరండి.

# మ్యాంగో మసాలా స్టఫ్ట్ కాకరకాయ

**కావలసిన పదార్థాలు :**

కాస్త చిన్న కాకరకాయలు: ఆరు
మామిడికాయ: పుల్లటిది సగం
శనగపిండి: కప్పు
నూనె: రెండు టేబుల్ స్పూన్లు
ధనియాలు జీలకర్ర పొడి: ఒక స్పూను
కారం: టేబుల్ స్పూను పసుపు: పావు స్పూను ఎండుకొబ్బరి తురుము: టేబుల్ స్పూనుఉప్పు: తగినంత

**తయారీ విధానం :** ముందుగా కాకరకాయల్ని కడిగి, నిలువుగా గాటు పెట్టాలి. గింజల్ని తీసేసిన తర్వాత ఇడ్లీ కుక్కర్‌లాంటి దాని సాయంతో కొద్దిలో ఉడికించాలి. సగం మామిడికాయ ముక్కను తురిమి ఒక గిన్నెలో వేసుకోవాలి. అందులోనే శనగపిండి, కొబ్బరి తురుము, ధనియాలు జీలకర్ర పొడి, ఉప్పు, కారం, పసుపు, స్పూను నూనె వేసి బాగా కలుపుకోవాలి. ముద్దలా అయిన ఈ మిశ్రమాన్ని కాకరకాయలో కూరి దారంతో కట్టాలి. ఇప్పుడు పొయ్యి మీద బాణలి పెట్టి నూనె వేసి కాగాక, నెమ్మదిగా ఈ కాకరకాయల్ని ఒక్కొక్కటిగా మూకుట్లో వేయాలి. కొద్దిగా వేగాక ఇందాక తయారు చేసుకున్న మిశ్రమాన్ని పైన చల్లాలి. ఇప్పుడు కాయలు బాగా వేగిన దాకా ఉంచి స్టవ్ ఆపేస్తే సరి! వేడివేడిగా అన్నంలో తినడానికి మామిడికాయ గుత్తి కాకరకాయ రెడీ !



# SVC63 లో హీరోయిన్ గా నయనతార



సల్మాన్ ఖాన్-వంశీ పైడిపల్లి-దిల్ రాజుమెగా యాక్షన్ డ్రామా SVC63 లో హీరోయిన్ గా నయనతారSVC63 చుట్టూ హైప్ రోజురోజుకీ పెరుగుతోంది, ఈ ప్రాజెక్ట్ ఇప్పుడు మరింత బిగ్ స్కేల్ కి చేరుకుంది. నిన్నటి భారీ అనౌన్స్‌మెంట్‌తో ఇప్పటికే భారతీయ సినీ ఇండస్ట్రీలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్, బ్లాక్ బస్టర్ ఫిల్మ్ మేకర్ వంశీ పైడిపల్లి, ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సక్సెస్ ఫుల్ నిర్మాత దిల్ రాజు కలిసి హై ఆక్టేన్ యాక్షన్ డ్రామా చేయబోతున్నారు.ఈ అంచనాలను మరింత పెంచుతూ, లేడీ సూపర్ స్టార్ నయనతార ఈ సినిమాలో హీరోయిన్‌గా అధికారికంగా చేరినట్లు మేకర్స్ ప్రకటించారు. బాలీవుడ్‌లో తన బ్లాక్‌బస్టర్ ఎంట్రీగా నిలిచిన జవాన్ తర్వాత, నయనతార ఈ ప్రాజెక్ట్‌లో చేరడం సినిమాకు మరింత బజ్ తీసుకువచ్చింది.దర్శకుడు వంశీ పైడిపల్లి తన సినిమాల్లో హీరోయిన్ పాత్రలను బలంగా చూపించడంలో ప్రసిద్ధి. ఈ కథలో కూడా హీరోయిన్ పాత్ర కీలకంగా ఉండటంతో, నయనతారలాంటి పవర్ ఫుల్ నటిని ఎంపిక చేయడం ప్రత్యేకంగా నిలుస్తోంది. సల్మాన్ ఖాన్ - నయనతార జంట ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రం, స్టార్ పవర్, స్కేల్, స్ట్రాంగ్ స్టోరీటెల్లింగ్.. ప్యాకేజ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రతి అప్డేట్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయి.

## తెర

# 'బైకర్'లో నా క్యారెక్టర్ కొత్తగా ఉంది



- రాజశేఖర్

**మీరు హీరోగా నటించిన సినిమా వస్తున్నప్పుడు ఉన్నంత టెన్షన్ ఉందా లేదా రిలాక్స్‌గా ఉన్నారా ?**

చాలా రోజుల తర్వాత నేను చేసిన సినిమా రిలీజ్ అవుతోంది. నేను బాగా ఇష్టపడి చేసిన సినిమా బైకర్. ఎప్పుడు ఏప్రిల్ 3 వస్తుందా అని ఎదురు చూస్తున్నాను. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న కొద్ది చాలా ఆనందంగా ఉంది.

**ఈ సినిమా మీరు యాక్సెప్ట్ చేయడానికి ప్రధాన కారణం ఏమిటి ?**

ముందుగా నేను ఏ క్యారెక్టర్ చేసిన అది బాగుండాలి, నాకు నచ్చాలి. అప్పుడే నేను చేయగలుగుతాను. అలాగే క్యారెక్టర్ బాగుంటే సరిపోదు. సినిమా కూడా అద్భుతంగా ఆడాలి. కథ బాగుండాలి. నేను బైకర్ కథ విన్నప్పుడు నా క్యారెక్టర్, కథ రెండు నచ్చే ఈ సినిమా చేశాను.

**మీకు బైక్స్ అంటే పర్సనల్ గా ఇష్టమా?**

నాకు చిన్నప్పటినుంచి బైక్స్ అంటే చాలా ఇష్టం. మా అమ్మమ్మగారింట్లో ఒక బుల్లెట్ బండి ఉండేది. నేను సెలవుల్లో అక్కడికి వెళ్ళిన ప్రతిసారి ఆ ఊరు మొత్తం బుల్లెట్లో తిరిగే వాడిని. ఆ తర్వాత బైక్స్ మీద ఆసక్తి పెరుగుతూ వచ్చింది. శేషు సినిమా సమయంలో స్వయంగా నేనే యమహా సిక్స్ ఫిఫ్టీ సిసి బండి కొను క్కొని ఆ షూటింగ్ కి వాడడం జరిగింది. ఆ తర్వాత అదే బైక్ ని రోజు నడుపుకునేవాడిని. నేను నడిపే విధా నం చూసి మీరు చాలా రిస్క్ తో నడుపుతున్నారని నాకు తెలియకుండానే జీవిత ఆ బైక్ అమ్మేశారు (నవ్వుతూ) బైకర్‌లో నా క్యారెక్టర్ పేరు బుల్లెట్ సునీల్. ఈ క్యారెక్టర్ గురించి పూర్తి వివరాలు మీరు సినిమాలోనే చూడాలి.

**డైరెక్టర్ అభిలాష్ రెడ్డి గురించి ?**

అభిలాష్ గారు చాలా మంచి డైరెక్టర్. ఒక యాక్టర్ నుంచి ఎలాంటి పర్ఫార్మెన్స్ కావాలో ఆయనకి చాలా క్లారిటీ ఉంటుంది.

**శర్వానంద్ గారితో పనిచేయడం ఎలా అనిపించింది? ఒక సీనియర్ హీరోగా మీరు ఎలాంటి ఇన్పుట్స్ ఇచ్చేవారు?** నేను నా డైలాగ్ నా క్యారెక్టర్ గురించే ఎక్కువగా ఆలోచిస్తూ ఉంటాను. అందరం మంచి కొలీగ్స్, ఫ్రెండ్స్ లాగా వర్క్ చేసాము.

# 'పల్లిచట్టంబి' ఏప్రిల్ 10న విడుదల



మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ "పల్లిచట్టంబి". ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ ఫిలిమ్స్, సి క్యూబ్ బ్రోస్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై నౌఫల్, బ్రిజీష్, చాణుక్య చైతన్య చరణ్ నిర్మిస్తున్నారు. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కయదు లోహర్ హీరోయిన్ గా నటిస్తోంది. "పల్లి చట్టంబి" సినిమాపై పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు నెలకొంటున్నాయి. ఈ ప్రెస్టీజియస్ మూవీ ఏప్రిల్ 10న హిందీ, తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ ఐదు భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. లిరిసిస్ట్ రాంబాబు గోసాల మాట్లాడుతూ "పల్లిచట్టంబి" చిత్రానికి తెలుగు వెర్షన్ సాంగ్స్ రాశాను. టొవినో థామస్ కు నేను రాసిన మూడో చిత్రమిది. గతంలో మాయానది, వ్యూహం అనే ఆయన సినిమాలకు పాటలు రాశాను. యాక్టర్ శత్రు మాట్లాడుతూ నేను మలయళంలో నటించిన తొలి చిత్రమిది. ఈ సినిమా కథ దర్శకుడు చెప్పినప్పుడు సర్ ప్రైజ్ అయ్యాను. చాలా ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. ఈ మూవీలో నేనొక కీ రోల్ చేస్తున్నాను.అసోసియేట్ ప్రొడ్యూసర్ మేఘశ్యామ్ నాకు సపోర్ట్ గా నిలిచి ఈ వేదిక మీద నిల్చునేలా చేసిన మా ఏలూరు శ్రీను, బన్నీ వాస్, మారుతి, విశ్వప్రసాద్, వివేక్..ఇలా పెద్దలందరికీ థ్యాంక్స్. "డిస్ట్రిబ్యూటర్ వెట్రి మాట్లాడుతూ "పల్లిచట్టంబి" ప్రేక్షకులు తప్పక చూడాల్సిన మూవీ. ఈ సినిమాను డైరెక్టర్ డిజో అద్భుతంగా తెరకెక్కించాడు. జేక్స్ ఇచ్చిన మ్యూజిక్ ఈ మూవీకి ఆకర్షణగా నిలుస్తుంది. తెలుగు రిలీజ్ కు సపోర్ట్ చేస్తున్న బన్నీ వాస్ గారికి థ్యాంక్స్. అన్నారు.ప్రొడ్యూసర్ చాణక్య మాట్లాడుతూ మా మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ప్రొడ్యూసర్ చైతన్య మాట్లాడుతూ మా మూవీ ఈవెంట్ కు ఇంతమంది అతిథులు రావడం సంతోషంగా ఉంది. నిర్మాతలుగా ఇది మా తొలి ప్రయత్నం.

# 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' 10న రిలీజ్



రానా దగ్గుబాటి లాంచ్ చేసిన ప్రదీప్ రంగ నాథన్, కృతి శెట్టి, ఎస్.జె. సూర్య, విఘ్నేష్ శివన్, నయనతార లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ క్రేజీ టీజర్ - శ్రీ పద్మిని సినిమాస్ ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఏప్రిల్ 10న గ్రాండ్ రిలీజ్వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో అలరిస్తున్న యంగ్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ హీరోగా, విఘ్నేష్ శివన్ దర్శ కత్వంలో రూపొందిన క్రేజీ లవ్ స్టోరీ"లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ. ఈ చిత్రాన్ని నయనతార నిర్మించగా, కృతి శెట్టి హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రంలో ఎస్.జె. సూర్య, యోగి బాబు కీలక పాత్రలు పోషించారు.హీరో రానా దగ్గుబాటి ఈ సినిమా తెలుగు టీజర్‌ను లాంచ్ చేశారు."ప్రపంచం ఎక్కడికో వెళ్లిపోయింది.. మనం ఇప్పుడు 2040లో ఉన్నాం. కానీ ఒకడు లేని ఒక విషయాన్ని ఉందని అంటున్నాడు" అనే వాయిస్‌తో ప్రారంభమైన టీజర్ క్రేజీగా ఆకట్టుకుంది."లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అనేది ఇంకా ఉంది.. ఈ అమ్మాయిని చూడగానే అర్థమైంది" అనే డైలాగ్‌తో ప్రదీప్ రంగనాథన్ ఎంట్రీ, కృతి శెట్టిని వర్షంలో కలిసే సన్నివేశం ఇద్దరి మధ్య కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా కనిపించింది. ఎస్.జె. సూర్య ఎంట్రీ టీజర్‌కు మరో హైలెట్‌గా నిలిచింది."లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ" అని ఆయన చెప్పే డైలాగ్ ఆకట్టుకుంది.దర్శకుడు విఘ్నేష్ శివన్ ఈ క్రేజీ లవ్ స్టోరీని ఫ్యూచరిస్టిక్ వరల్డ్ బ్యాక్‌డ్రాప్‌లో డిజైన్ చేయడం, వరల్డ్ బిల్డింగ్ చాలా కొత్తగా అనిపించింది.అనిరుధ్ రవిచందర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, రవి వర్మన్ కెమెరా వర్క్ నెక్స్ట్ లెవల్‌లో ఉన్నాయి. మొత్తంగా టీజర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది.శ్రీ పద్మిని సినిమాస్ ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఏప్రిల్ 10న ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'జెట్లీ సాంగ్ రిలీజ్



మైత్రీ మూవీ మేకర్స్ ప్రజెంట్స్, సత్య, రితేష్ రానా, క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ 'జెట్లీ' ఫస్ట్ సింగిల్ సత్య ఈజ్ నాట్ జెట్లీ ఏప్రిల్ 2న రిలీజ్ టాలీవుడ్ ఫేవరేట్ ద్వయం సత్య, దర్శకుడు రితేష్ రానా 'జెట్లీ'తో అలరించబోతున్నారు. ప్రతిష్టాత్మక మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ చిరంజీవి (చెర్రీ), హేమలత పెద్దమల్లు నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్స్ పోస్టర్స్, గ్లింప్స్‌కు ట్రెమెండస్ రెస్పాన్స్ వచ్చింది.తాజాగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ డేట్ ని అనౌన్స్ చేశారు. 'జెట్లీ' ఫస్ట్ సింగిల్ సత్య ఈజ్ నాట్ జెట్లీ సాంగ్ ఏప్రిల్ 2న రిలీజ్ కానుంది. సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ సత్య స్టైలిష్ అవతార్ ఆకట్టుకుంది.ఈ చిత్రంతో మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా తెలుగులో పరిచయం కానుంది. మత్తు వదలరా వెనుక ఉన్న మెయిన్ టీం ఈ సినిమాకు పని చేస్తున్నారు. మ్యూజిక్ కాల భైరవ, సినిమాటోగ్రాఫర్ సురేష్ సారంగం, ఎడిటర్ కార్తీక శ్రీనివాస్, ప్రొడక్షన్ డిజైనర్ నార్ని శ్రీనివాస్‌తో కలిసి రితేష్ రానా మరోసారి యూనిక్ సినిమాటిక్ యూనివర్స్ క్రియేట్ చేశారు. రితేష్ రాణా స్టైల్, సిగ్నేచర్ హ్యూమర్‌తో పాటు హైఎనర్జీ యాక్షన్ మేళవించిన జెట్లీ ఫన్‌ప్యాక్డ్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది.

# ధైర్యాన్నిచ్చే 'చిత్రం కార్మేని సెల్వం' : రామ్ చక్రి



పాత్‌వే ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అరుణ్ రంగరాజులు నిర్మాతగా రామ్ చక్రి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో రూపొందిన ద్విభాషా చిత్రం"కార్మేని సెల్వం. విలక్షణ నటులు సముద్రఖని ప్రధాన పాత్ర పోషించిన ఈ చిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. లక్ష్మీ ప్రియా, అభినయ, కార్తిక్ కుమార్, బడవ గోపీ, కోతండం, కరణ్ చక్రవర్తి, శంకర నారాయణ్ వి, హరిత పరాకోడ్ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. ఏప్రిల్ 3న తెలుగు, తమిళ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కాబోతుంది. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రం థియేటర్స్ లోకి రాబోతుంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు రామ్ చక్రి ఇలా ముచ్చటించారు. నేను తెలుగులో చూసిన మొదటి సినిమా ఆర్య. ఆ తర్వాత ఆనంద్, గోదావరి మూవీస్ చూశా. అప్పుడు నాకు ఒక విషయం బాగా అర్థమైంది. తెలుగు సినిమా ఇండస్ట్రీ రెండు భిన్నమైన కథల శైలులను ఎంతో అద్భుతంగా స్వీకరిస్తుంది. ఒక వైపు ఆర్య లాంటి ఎనర్జిటిక్, కమర్షియల్ సినిమాలు ఉంటే, మరో వైపు శేఖర్ కమ్ముల గారి ఆనంద్, గోదావరి లాంటి హృదయాన్ని తాకే రియలిస్టిక్ కథలు ఉంటాయి. ఆ బ్యాలెన్స్ నాకు చాలా ఇన్‌స్పిరేషన్ ఇచ్చింది. నేను శేఖర్ కమ్ముల గారితో నేరుగా పని చేసే అవకాశం రాలేదు. అయినప్పటికీ, ఆయనను నా గురువు, మెంటర్‌గా భావిస్తాను. ఆయన సినిమాలను చూస్తూ ఎంతో నేర్చుకున్నాను. అలాగే నా దర్శక గురువు కె.వి. గుహన్ గారికి కూడా నా ధన్యవాదాలు.

2vzm15:2vzm15.qxd 01-04-2026 23:17 Page 1



## నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని నిరసన




రామభద్రపురం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేసి పాత లేబర్ చట్టాలు అమలు చేయాలని బ్లాక్ డే రాంభద్రపురం వద్ద జరి గింది. దీని నిర్దేశించి సిఐటియు మండల కార్య దర్శి బలస. శ్రీను మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభు త్వం కార్మికులు బ్రిటిష్ కాలంలోనే పోరాడి 29 లేబర్ చట్టాలు సాధించుకున్నారని అన్నారు. కేంద్రం లో మోడీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి కార్మికులను కార్పొరేట్లకు, యజమానులకు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేయడానికి సిద్ధమవుతుందన్నారు. ఈ లేబర్ కోడ్స్ వలన కార్మికులకు పని భద్రత పోతుంది, జీతాలు పెంచుకునే హక్కు కోల్పోతారు. సమ్మె చేసే హక్కు కోల్పోతారు. పిఎఫ్ ఈఎస్ఐ లాంటి సౌకర్యాలు పోతాయి, సంఘం పెట్టుకొని హక్కు కోల్పోతా రు. యాజమాన్యాల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి బతకాల్సిన దుర్భరమైన పరిస్థితి కార్మిక వర్గానికి రాబోతుందన్నారు. అదేవిధంగా గ్రీన్ అంబాసిడర్స్ పంచాయతీ కార్మికులకు బకాయి ఉన్న జీతాలు వెం టనే చెల్లించాలి. కార్మికులు కృష్ణ, కారంగి వెంకటేష్, కారంగి భవాని, సింహాచలం పాల్గొన్నారు.

## గరివిడిలో బ్లాక్ డే పాటించిన కార్మికలోకం



గరివిడి, ఏప్రిల్1, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను ఎత్తివేస్తూ నాలుగు లేబర్ కోడ్‌లు గా మార్చి కార్మికులను యజమానులు వద్ద బానిసలు గా మార్చే చట్టాలు కి వ్యతిరేకంగా కార్మిక లోకం నిరశన గళం విప్పింది. ప్రభుత్వ తీరుపై వారు వ్యతిరేక నినాదాలు చేశారు. కోడ్‌లకి వ్యతిరేకంగా బ్లాక్ డే పాటించారు. నాలుగు లేబర్ కోడ్‌లని ఏప్రిల్ 1 నుండి అమలు చేయడాన్ని దేశంలో ఏడు కార్మిక సంఘాలు నిరసన వ్యక్తం చేశాయి. బుధవారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అంబళ్ల గౌరినాయుడు ఆధ్వర్యంలో డిఎఫ్ఎన్ మైన్స్ ప్రాంగణంలో కార్మికులు బ్లాక్ డే పాటించి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ తీరును కార్మికులు ముక్త కంఠంతో వ్యతిరేకించారు. కార్మికులను బానిసలుగా మార్చే చట్టాలు అమలు చేయడం గర్హనీయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిరసనలో కమిటీ సభ్యులు ఎస్.పాపినాయుడు, పిసిని అప్పలనాయుడు, రమణ, సత్యం, తదితర గని కార్మికులు పాల్గొన్నారు.

## బొత్స వ్యాఖ్యలు అర్ధరహితం : కళా



చీపురుపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: రాజ్యాంగబద్ధంగా ఏర్పాటు అవుతున్న అమరావతి రాజధానిపై శాసనమండలి సభ్యుడు బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు కోడిగుడ్లపైన వెంట్రుకలు పీకుతున్నట్లు ఉన్నాయని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. బుధవారం నాడు చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం చట్టబద్ధతతోనే అమరావతి రాజధాని ఏర్పాటు జరుగుతుందని అది చూసి ఓర్వలేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నడుస్తున్నది రాజారెడ్డి, బొత్స సత్యనారాయణ రాజ్యాంగాలు కాదని హెచ్చరించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తోని భావితరాలకు అవసరమైన అమరావతి నిర్మాణం జరుగుతుందన్నారు. ఐదు సంవత్సరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు ఆటవిక పాలన చూశారన్నారు. వారి రాజ్యాంగం ప్రకారం రప్ప రప్ప పేరుతో దాడులు, కిట్టని వారిపై కేసులు, ప్రజా సంక్షేమ అభివృద్ధి తుంగలో తొక్కి దోచుకోవడం దాచుకోవడం లక్ష్యంగా వైసిపి నాయకులు పనిచేశారని, అందుకే గమనించిన ప్రజలు 151 సీట్లు ఉండి 11 సీట్లకే పరిమితం చేశారని వ్యాఖ్యానించారు. బొత్స అండ్ కంపెనీ ఇప్పటికైనా పిచ్చి మాటలు మానుకోవాలని హెచ్చరించారు. విభజన చట్టం ప్రకారమే రాష్ట్ర విభజన జరిగింతర్వాత అమరావతి ఏర్పాటుకు చట్టబద్ధతతో సిద్ధం చేశామన్నారు. చట్టం తన పని తాను చేసుకు పోవడాన్ని పదవులు లేని వైసిపి నాయకులు రెండు జిల్లాల్లో కూడా జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. మూలపేటకు ఎన్టీ రామారావు పరిపాల నుండే పోర్టు నిర్మాణానికి సలహాలు ప్రారంభమయ్యాయని తరువాత కాలంలో విజన్ ఉన్న నాయకుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిస్థాయి పోర్టు ఏర్పాటుకు సలహాలు చేశారని, వైసిపి ఐదేళ్ల పాలనలో 30 మాత్రమే పూర్తయిన పోతు పనులు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 70 శాతం పూర్తి చేసామని వివరించారు. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి, రాష్ట్ర అభివృద్ధిని కుంటి పరచడానికి వైసిపి నాయకులు ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రాంతీయ విభేదాలు సృష్టించడానికి వైసీపీ నాయకులు ఎన్ని కట్టుకథలు చెప్పిన ప్రజలు నమ్మరు అన్నారు. మూలపేట పోర్ట్ , జిఎంఆర్ ఎయిర్పోర్ట్, ఏర్పాటు, అనకాపల్లిలో 20 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ నిర్మాణం, విశాఖపట్నంలో 90 వేల కోట్లతో గ్రీన్ ఎనర్జీ తో పాటు పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు గుండెలు బాదుకుంటున్నారని వ్యాఖ్యానించారు. రాజ్యాంగం చట్టాలు విధివిధానాల పట్ల వైసిపి నాయకులు పూర్తి పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని హితువు పలికారు. 11 సీట్లకే పరిమితమైన వైసీపీ నాయకులు భవిష్యత్తులో వాటిని కూడా కోల్పోకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కే త్రిమూర్తుల రాజు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, మాజీ రెస్కో చైర్మన్ దన్నాన రామచంద్రుడు, మాజీ ఎంపీపీ పైల బలరాం, వెంపటాపు లక్ష్మనాయుడు, ఇజ్జిరోతు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వినోదం కోసమే క్రికెట్ మ్యాచ్‌లు : ఎస్పీ

పార్వతిపురం, ఏప్రిల్1, ప్రభాతవార్త: ఆన్లైను బెట్టింగు యాప్లతో జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్లు జరుగుతున్న నేపథ్యంలో ఆన్లై లోను, ఆఫ్లై లోను క్రికెట్ బెట్టింగులకు పాల్పడేవారు, ముఖ్యంగా యువత అప్రమత్తం ఉండాలని, ఆర్థికంగా జీవితాలను నాశనం చేసే బెట్టింగు యాప్ల జోలికి పోవద్దని ప్రజలును, యువతను జిల్లా ఎస్పీ హెచ్చరించారు. బెట్టింగ్ లకు బలి అవుతున్నవారిలో ఎక్కువ శాతం యువతే ఉంటున్నార న్నారు. సులభంగా అధిక నగదును సంపాదించవచ్చని యువత అత్యాశకు పోయి బెట్టింగ్ ఊబిలో దిగుతున్నారన్నారు. ఒక్కసారి బెట్టింగ్‌లకు అలవాటు పడితే వాటి నుండి బయటకు రావడం కష్టతరం అవుతుందన్నారు. బెట్టింగ్‌లో ఆదాయం కన్నా నష్ట పోవడం ఎక్కువ అన్నారు. ఆ నష్టాలను భర్తీ చేసుకోవడానికి యువత దొంగతనాలకు, ఇతర నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తుని అంధకారం చేసుకుంటున్నారన్నారు. క్రికెట్ ఆటను వినోదం కోసమే చూడాలని బెట్టింగులు వైపు మొగ్గు చూప కూడదు అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు. బెట్టింగులకు పాల్పడుతుం ట్లయితే వారికి నచ్చచెప్పి ఆ ఊబిలో నుండి బయటకు తీసుకురావాలన్నారు. గతంలో బెట్టింగ్ లకు పాలపడిన వారిపై అనుమానితుల పై నిఘా ఉంచామన్నారు.

## నారాయణపురం చీరలకు విదేశాల్లో గుర్తింపునకు కృషి : ఎమ్మెల్యే



బలిజిపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: జిల్లాలోని బలిజిపేట మండలం నారాయణపురం గ్రామంలోని చేనేత కార్మికులు నేస్తున్న చీరలకు విదేశాల్లో మంచి గిరాకీ వచ్చేటట్టు తన వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అర్హులైన చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్తు సరఫరా చేసే ధ్రువ పత్రాలను అందజేశారు. అనంతరం సభలో మాట్లాడుతూ నారాయణపురం గ్రామంలోని చేనేత కార్మికులు నేస్తున్న చీరలకు జియో టాకింగ్ ఏర్పాటుచేసి ప్రత్యేక బ్యానర్‌తో దేశ విదేశాల్లో ఈ కార్మికులకు గుర్తింపు వచ్చేటట్టు తనవంతు కృషి చేస్తామన్నారు. నారాయణపురం చేనేత కార్మికులు నేసిన చీరలను జిల్లా ఉత్పత్తుల కింద చేర్చి జాతీయ స్థానంలో గుర్తింపు వచ్చేటట్టు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 77 మంది అర్హులైన చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్తు అర్హత పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముందుగా ఆయన నారాయణపురం చేనేత కార్మికులు చేనేత మగ్గాలపై తయారుచేసిన చీరలను కొనుగోలు చేసి మండల స్థాయికి చెందిన నలుగురు మహిళ అధికారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పి. వేణుగోపాల్ నాయుడు, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు బూరాడ రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమ సంఘం డైరెక్టర్ గొట్టాపు వెంకటనాయుడు, మండల పెదపాపి నాయుడు, బోను చంద్రమోళి, అధికారులు, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో జవాబులేని ప్రశ్నగా రాజధాని : మంత్రి



సాలూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : పెన్షన్ దారుల ఇంటితలుపు వద్దకే ప్రతినెల పింఛన్ అందించి వారికి ఆర్థికభరోసా కల్పించడంలో కూటమి ప్రభుత్వం సక్సెస్ అయ్యిందని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేసారు. అందులో భాగంగా బుధవారం పట్టణ 6వ వార్డులో స్వయంగా మంత్రి లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతు వైసీపీ సర్కార్ పాలనలో స్టూడెంట్స్ ఎగ్జామ్స్‌లో ఏపి స్టేట్ ఏమిటి అనే ప్రశకు జవాబురాయలేని దుస్థితి ఉండేదని జగన్ రెడ్డి పాలనపై క్లారిటీ ఇచ్చారు. అలాగే పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అలాగే ఏ రాష్ట్రంలోని లేని విధంగా 4 వేలు ఫెన్షన్ ఇవ్వడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమన్నారు. అంతేకాకుండా పార్టీలకు అతీతంగా అర్హులైన అందరికి పింఛన్ ఇవ్వటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. కమీషనర్ టిటి రత్నకుమార్, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ నిమ్మాది. చిట్టి, 6వ వార్డు ఇన్చార్జ్ కిలారి. రవి, కొనిసి చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర పెట్రోల్ బంకు పున:ప్రారంభం



దత్తిరాజేరు, ఏప్రిల్ 1, ప్రభాత వార్త : మండలంలోని గర్భాంరోడ్డు జంక్షన్ అనుకుని శ్రీ వెంకటేశ్వర ఇండియన్ పెట్రోల్ బంక్ పునః ప్రారంభించారు. బంకు ప్రోపరేటర్ క్రీస్తు శేషులు శివప్రసాద్ కుమారుడు సుధీర్ పురోహితులు మంత్రోచ్చారణ చేసి కొబ్బరికాయ కొట్టి బుధవారం ప్రారంభించారు. ఈ ప్రారంభ మహోత్సవానికి వివిధ గ్రామాల నుండి ప్రజా ప్రతినిధులు వాహనదారులు బంధుమిత్రులు పాల్గొని వ్యాపారం బాగా అభివృద్ధి జరగాలని దేవుళ్ళకు అక్షంతలు వేసి దీవించారు . కష్టమర్లే దేవుళ్ళు అన్న నినాదంతో ఎల్లప్పుడు వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా పెట్రోల్ డీజిల్ వంటి సరసమైన ధరలకు అందుబాటులో అందించడం జరుగుతుందని అన్నారు నాణ్యతతో తయారైన పెట్రోల్ డీజిల్ వాహనదారులకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్.కోటలో ఘనంగా గాంధీ విగ్రహావిష్కరణ



శృంగవరపుకోట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : స్థానిక ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. ఎస్.కోటలోని గాంధీ పార్కులో ఎట్టకేలకు మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దశాబ్దాలుగా గాంధీ పార్కుగా పిలవబడుతున్నప్పటికీ అక్కడ పార్కుకి తగ్గ గాంధీ విగ్రహం లేకపోవడం పార్కు అభివృద్ధికి నోచుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తిగా ఉండేవారు. గతంలో వాకింగ్‌కు ఉపయోగపడిన ఈ పార్కు, సరైన నిర్వహణ లేక ఈ మధ్య కాలంలో నిరుపయోగంగా మారింది. స్థానిక సర్పంచ్ మరియు పెద్దల కృషితో పార్కు రూపురేఖలు మారిపోయాయి. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆయన సతీమణి ఇందుకూరి సుధారాణీ ఏ.ఎస్. వెంకట్రావు అందించిన సుమారు 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో గాంధీ విగ్రహాన్ని బుధవారం ప్రతిష్టించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గనివాడ సంతోషి ,ఎంపీపీ సోమేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు ముఖ్య నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ కార్మికుల నిరసన



లక్కవరపుకోట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : మండల కేంద్రం హాస్టల్ జంక్షన్ అంబేద్కర్ కూడలి వద్ద ఏప్రిల్ 1 వ తేదీ నుంచి అమలు చేస్తున్న లేబర్ కోడ్‌లను నిరసిస్తూ సి ఐ టియుయూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో స్థానిక అంబేద్కర్ కుడలి వద్ద నిరసన చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సి ఐ టి యు నాయకులు గాడి అప్పారావు మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకు మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందన్నారు. లేబర్ కోడ్లు అమలు చేయడం వలన కార్మికులకు ఎటువంటి హక్కులు లేకుండా కట్టుబానిసలుగా చేసే విధంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న పని గంటలు, అనేక కార్మిక చట్టాలు, హక్కులు కాలరాయడమె ఈ లేబర్ కోడ్ ల ముఖ్య ఉద్దేశ్యం తప్ప మరొకటి కాదన్నారు. లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లేబర్కోడ్లు రద్దుచేయాల నిపెద్దఎత్తున నినదించారు. కార్యక్రమంలో మండల నాయకులు తర్ని వెంకటరమణ. జి. దేవి. వి. ఈశ్వరమ్మ. వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సర్వే జరిపి హద్దులు నిర్ణయించండి : జేసీ



పాచిపెంట ,ఏప్రిల్ 1 ప్రభాత వార్త : సర్వే జరిపి హద్దులు నిర్ణయించాలని పార్వతిపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. మండల కేంద్రమైన పాచిపెంట మండల తహసీల్దార్ కార్యాల యంలో బుధవారం అటవీ శాఖ రెవెన్యూ శాఖ అధికారుల, మాన్సెస్ సంస్థ ప్రతినిధులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలో ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో తాడూరు బ్లాక్ లో విజయనగరం మాన్సెస్ సంస్థ సంబంధించిన భూములు ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూరీ సర్వేలో భాగంగా అటవీ శాఖ రెవెన్యూ శాఖలో భూములు సర్వే జరపాలని కోరారు. అదేవిధంగా కేరింగ్ పంచాయతీ కొండమోసూరు, మరియు కంచూరు గిరిజన గ్రామాల్లో మాన్సెస్ సంస్థ భూములు ఉన్నట్లు జిల్లా అటవీ శాఖ అధికారిని ప్రసూన జాయింట్ కలెక్టర్ వివరించారు. తదుపరి మండలంలో మంచాడ వలస గ్రామాన్ని సందర్శించారు. సమావేశంలో సబ్ కలెక్టర్ ఆర్ వైశాలి మానసస్ ప్రతినిధి, ఏరియా సర్వే శ్రీనివాసరావు తహసిల్దార్ రవి పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన వీరేష్ చంద్రదేవ్



కురుపాం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : కిచ్చాడ పంచాయతీ మరియు గరుగుబిల్లీ మండలం, గిజబ పంచాయతీలలో ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ పంపిణీ చేశారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ పేదవాడికి ఈ పెన్షన్ ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. కార్యక్రమంలో కురుపాం పి ఎ సి ఎస్ అధ్యక్షుడు డోల్లుకిషోర్ కుమార్, కురుపాం , గరుగుబిల్లీ మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం 25 వార్త

## సర్పంచ్‌లకు ఆత్మీయ సత్కారం




భోగాపురం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : భోగాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. మండల అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, ఎంపీపీ ఉప్పాడ అనూష రెడ్డి నేతృత్వంలో ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సర్పంచ్‌లను అభినందిస్తూ ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను), ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు హాజరై సర్పంచ్‌లకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు ఐదేళ్లపాటు గ్రామాలకు సేవలందించిన సర్పంచ్‌లను సన్మానించడం సంతోషకరమని తెలిపారు. అయితే గత రెండేళ్లుగా ప్రభుత్వ సహకారం లేకపోవడంతో సర్పంచ్‌లు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు అందకపోవడం వల్ల పలు సమస్యలు తలెత్తాయని విమర్శించారు. అధికారంలో లేకపోయినా ప్రజల మధ్య ఉండి సేవలందిస్తున్న నాయకులను అభినందిస్తూ, ఇదే ఉత్సాహంతో ముందుకు సాగితే భవిష్యత్తులో మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నికవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. పదవీకాలం పూర్తయ్యాక కూడా ప్రజా సేవలో కొనసాగాలని చిన్నశ్రీను సూచించారు. కార్యక్రమంలో భోగాపురం మండల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత పద్ధతిలో ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి : సీపీఎం



కొమరాడ, ఏప్రిల్ 1, ప్రభాత వార్త: పాత విధానంలోనే ఉపాధి హామీ పథకం ను అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు బుధవారం డిమాండ్ చేశారు. కంభవలస పంచాయతీ పరిధిలో జంఝావతి రబ్బర్ డ్యాం సమీపంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005వ సంవత్సరంలో వామ పక్ష పార్టీల మద్దతుతో ఆ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని ఈరోజు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చట్టాన్ని రద్దుచేసి కొత్త చట్టం వి. బి జి రామ్ జి చట్టాన్ని తెచ్చి ఉపాధి హామీ కూలీలుగాను పనులు లేకుండా చేసి వలసలు వెళ్లే విధంగా చేస్తుందన్నారు. తక్షణమే వి బి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి పాతవిధనం లోనే ఉపాధి హామీ పథకం కొనసాగించాలన్నారు. ప్రతి కుటుంబం కు 200 పనిదినాలు కల్పించాలన్నారు. అంతే కాకుండా ఫేస్ యాప్ రద్దు చేయాలన్నారు. కొల్లి సాంబమూర్తి, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## చింతలపాలెం ప్రజల దశాబ్దాల కల సాకారం



కొత్తవలస, ఏప్రిల్ 1, (ప్రభాత వార్త) : నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎస్.కోట శాసన సభ్యురాలు కోళ్ల లలితకుమారి అన్నారు. బుధవారం కొత్తవలస మండలం చింతలపాలెం గ్రామంలో సుమారు రూ.80 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆమె ఘనంగా ప్రారంభించారు. సీసీ రోడ్లతో పాటు చింతలపాలెం నుంచి విశాఖ జిల్లాకు అనుసంధానమయ్యే ప్రాంతంలో బ్రిడ్జి, అప్రోచ్ రోడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకటరత్నాజీ , శితిదిళీ చైర్మన్ కోళ్ల వెంకట రమణ, ప్రధాన కార్యదర్శి కనకాల శివ, టీడీపీ సీనియర్ నాయకులు మాకెన గాంధీ, యూనిట్ ఇంచార్జీ గొంప దుర్గా ఉమేష్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేతన్నల సంక్షేమం కోసం విప్లవాత్మక చర్యలు



వేపాడ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: రాష్ట్రం లోని చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకురావాలన్న లక్ష్యంతో నేతన్నల కోసం కూటమి ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. బుధవారం వల్లంపూడి గ్రామంలో పర్యటించిన ఆమె లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఇటీవల భర్తను కోల్పోయిన ఒక మహిళకు 4 వేల రూపాయల స్పౌస్ పెన్షన్‌ను అందజేశారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వస్తున్న చేనేతలకు ఉచిత విద్యుత్ పథకంపై కార్మికులకు అవగాహన కల్పించారు. నాడు అన్న ఎన్టీఆర్ ఖీకూడు, గూడు, గుడ్డఖీ నినాదంతో చేనేత రంగానికి అండగా నిలిస్తే, నేడు అదే స్ఫూర్తితో ముఖ్య మంత్రి చంద్రబాబు నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,04,000 చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ, తహసిల్దార్ జే రాములమ్మ ,మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకట్రావు, ఉపాధ్యక్షులు పోతల వెంకట రమణ, పార్లమెంట్ సెక్రటరీ గుమ్మడి భారతీ, శితిదిళీ డైరెక్టర్ గుంటుపల్లి దేముడు నాయుడు, సేనాపతి గణేష్, వేచలపు జగ్గుబాబు, గోకెడ సత్యం, నీరుజోగి బంగారు నాయుడు, గోకెడ నాగ భూషణం, కూటమి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



నెల్లిమర్ల, ఏప్రిల్ 1, ప్రభాతవా ర్త : నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట గ్రామంలో అయ్యప్ప స్వామి జన్మదినోత్సవ వేడుకలు బుధవారం ఆలయ కమిటీ ప్రతినిధులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. గ్రామంలోని అయ్యప్ప స్వామి పీఠం నుండి స్వామివారిని ప్రత్యేక రథంపై ఉంచి భారీ ఊరేగింపు నిర్వహించారు. ఉదయం ఐదు గంటల నుండి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి స్వామి వారి యొక్క రథం గ్రామంలోని అన్ని వీధుల్లో ఊరేగింపు చేశారు. ఇందులో భాగంగా కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, ఆలయ కమిటీ ప్రతినిధులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బొంగుపేటలో సీసీ రోడ్డు ప్రారంభం



తెర్లాం, ఏప్రిల్ 1, (ప్రభాత వార్త). మండల పరిధిలోని బొంగుపేట లో సి.సి. రోడ్ ను బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు బేబీ నాయన బొబ్బిలి బుడా చైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు లు బుధవారం సయుంక్తగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెట్టిందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే బుడా చైర్మన్ తెంటు లక్షుము నాయుడు పలు అభివృద్ధి కార్యక్రమాలు పైన ప్రజలకు వివరించారు. కార్య క్రమంలో వారితో పాటు స్థానిక టి.డి.పి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఆట

### బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో
## విశ్వనాథ్, సచిన్ ఘన విజయం

**న్యూఢిల్లీ:** ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్-2026 లో భారత బాక్సర్లు విశ్వనాథ్ సురేష్, సచిన్‌లు ఘన విజయాలు సాధించి తదుపరి రౌండ్‌కు చేరుకున్నారు. ఉలాన్‌బాతర్‌లో బుధవారం జరిగిన పురుషుల 50 కేజీల విభాగంలో పోటీపడిన విశ్వనాథ్ సురేష్, కిర్గిజ్‌స్థాన్‌కు చెందిన బెక్జాత్ ఎర్గెషోవ్‌ను 5-0 ఏకగ్రీవ నిర్ణయంతో ఓడించి ఆధిపత్య ప్రదర్శన కనబరిచాడు.



ఈ భారత బాక్సర్ కచ్చితత్వంతో, సమర్థవంతమైన రింగ్ నిర్వహణతో బౌట్‌ను తన అదుపులో ఉంచుకుని, సునాయాసంగా విజయాన్ని ఖాయం చేసుకున్నాడు. తదుపరి రౌండ్‌లో కజకిస్తాన్‌కు చెందిన, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్, ఇటీవలి ప్రపంచ కప్ విజేత అయిన సంజార్ తాష్కెన్‌బేతో మరింత కఠినమైన సవాలును ఎదుర్కోనున్నాడు. అలాగే పురుషుల 60 కేజీల విభాగంలో, సచిన్ మంగోలియాకు చెందిన బుయాండలై బాయర్ఖూపై 4-1 తేడాతో స్ప్లిట్ డెసిషన్ విజయాన్ని సాధించాడు. ఈ బౌట్ ఆద్యంతం హోరాహోరీగా సాగింది. కానీ సచిన్ సంయమనం పాటించి స్కోర్ కార్డులలో స్వల్ప ఆధిక్యంతో ముందంజలో నిలిచాడు. టోర్నమెంట్‌లో తన విజయ పరంపరను కొనసాగించే ప్రయత్నంలో, అతను తన రాబోయే పోరులో చైనీస్ తైపీకి చెందిన చెంగ్‌వీ లీతో తలపడనున్నాడు.

## ఫిడే కాండిడేట్స్‌లో ప్రజ్ఞానంద ఓటమి

**న్యూఢిల్లీ:** ఫిడే కాండిడేట్స్-2026 టోర్నమెంట్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద తొలి ఓటమి చవిచూశాడు. మహిళల విభాగంలో భారత్ గ్రాండ్ మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్ తన ఆటను డ్రా గా ముగించింది. సైప్రస్‌లో జరిగిన ఈ పోటీలో ఆధిక్యాన్ని కోల్పోయిన ప్రజ్ఞానంద ఈ టోర్నమెంట్‌లో ప్రత్యర్థి ఎత్తులకు చిత్తయ్యాడు. ఈ ఓటమితో ప్రజ్ఞానంద 1.5 పాయింట్లతో సంయుక్తంగా మూడో స్థానానికి పడిపోయి, ప్రస్తుతం సంయుక్త అగ్రగాములుగా



ఉన్న ఫాబియానో కరువానా (యూఎస్‌ఏ), జవోఖిర్ సిందరోవ్ (యూజెడ్బీ)ల కంటే ఒక పాయింట్ వెనుకబడ్డాడు. అలాగే దివ్య దేశ్‌ముఖ్ రౌండ్3లో అలెగ్జాండ్రా గోర్యాచ్కినాతో జరిగిన మ్యాచ్‌లో వరుసగా తన మూడవ డ్రాను నమోదు చేసింది. నల్ల పావులతో ఆడుతున్న దివ్య, గోర్యాచ్కినాకు వ్యతిరేకంగా ఆడిన సిసిలియన్ డిఫెన్స్ యొక్క రూక్‌పాన్ ఎండ్‌గేమ్‌లో కొన్ని తప్పులు చేయడంతో, ఇరుజట్ల స్థానాలు పూర్తిగా తారుమారుఅయి, మ్యాచ్‌డ్రాగా ముగిసింది. ఇకవైశాలి కూడా వరుసగా తన 3వ డ్రాను నమోదు చేసింది. ఉక్రెయిన్‌కు చెందిన అన్నా ముజిచుక్‌తో అత్యంత నాణ్యమైన ఆటలో ఇద్దరు క్రీడాకారులు 98శాతానికిపైగా ఖచ్చితత్వాన్ని కొనసాగించి ఆమెను నిలువరించింది.




### టి20 వరల్డ్ ర్యాంకింగ్స్‌లో..
## అగ్రస్థానాల్లో అభిషేక్, కిషన్

**న్యూఢిల్లీ:** టీ20 వరల్డ్ ర్యాంకింగ్స్‌లో భారత్ ఆటగాళ్లు దుమ్ముదులిపారు. టీమిండియా ప్లేయర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ రెండు అగ్ర స్థానాల్లో కొనసాగుతున్నారు. ఐసీసీ బుధవారం విడుదల చేసిన టీ20 ప్లేయర్ ర్యాంకింగ్స్ ప్రకారం, భారత ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాటర్లలో నంబర్ 1, ఇషాన్ కిషన్ టాప్ 2 స్థానాలను నిలబెట్టుకున్నారు. అభిషేక్ 875 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, కిషన్ 849 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. మూడో స్థానంలో పాకిస్తాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ 848 పాయింట్లతో ఉన్నాడు. న్యూజిలాండ్‌లో ఇటీవల జరిగిన దక్షిణాఫ్రికా టీ20ఐ సిరీస్‌లో ఎస్టర్‌హుయిజెన్ 200 పరుగులు చేసి టాప్ 100 టీ20ఐ బ్యాటర్ల జాబితా వెలుపల నుండి మొత్తం మీద 39వ స్థానానికి ఎగబాకాడు. ప్రోటీస్‌పై 81 పరుగులు చేసిన న్యూజిలాండ్ వికెట్ కీపర్ టిమ్ రాబిన్సన్, రెండు స్థానాలు పైకి ఎగబాకి 32వ స్థానాన్ని సమం చేయడంతో పాటు, టీ20ఐ బ్యాటింగ్ జాబితాలో కూడా ముందంజ వేశాడు. ఇంగ్లండ్ వెటరన్ జోస్ బట్లర్ ఒక స్థానం పైకి ఎగబాకి ఎనిమిదో స్థానానికి చేరుకోగా, న్యూజిలాండ్‌కు చెందిన టిమ్ సీఫెర్ట్ ఒక స్థానం దిగజారి తొమ్మిదో స్థానానికి పడిపోయాడు. బౌలర్ల ర్యాంకింగ్‌లలో ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన రషీద్ ఖాన్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా, న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లలో తమ ప్రదర్శనల తర్వాత పలువురు దక్షిణాఫ్రికా ఆటగాళ్లు పెద్ద విజేతలుగా నిలిచారు. పేస్ త్రయం జెరాల్డ్ కోట్జీ (36 స్థానాలు ఎగబాకి 52వ స్థానంలో నిలిచాడు), ఒట్నీల్ బార్ట్‌మన్ (10 స్థానాలు ఎగబాకి 56వ స్థానానికి), మరియు జార్జ్ లిండే (ఆరు స్థానాలు ఎగబాకి 62వ స్థానంలో నిలిచాడు) గణనీయమైన పురోగతిని సాధించారు. ఇక జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా టీ20ఐ ఆల్ రౌండర్ల జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

### ఆసియా కప్ క్వాలిఫైయింగ్‌లో..
## ప్రతీకారం తీర్చుకున్న భారత్

### 2-1 తేడాతో హాంకాంగ్ ఓటమి

**న్యూఢిల్లీ:** హాంకాంగ్‌పై 2-1 తేడాతో విజయం సాధించి, భారత్ తన ఏఎఫ్‌సి ఆసియా కప్ 2027 క్వాలిఫైయింగ్ ప్రచారాన్ని ముగించింది. ఈ మ్యాచ్‌లో ర్యాన్ విలియమ్స్ అరంగేట్రంలోనే గోల్ చేయగా, ఆకాష్ మిశ్రా తన తొలి అంతర్జాతీయ గోల్‌తో బ్లూ టైగర్స్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే, ఈ ఫలితం సాధించినాభారత్ ఐదు పాయింట్లతో గ్రూప్ సి లో అట్టడుగున నిలిచింది. బంగ్లాదేశ్ కూడా ఐదు పాయింట్లతో, మెరుగైన హెడ్ టు హెడ్ రికార్డు కారణంగా భారత్ కంటే ముందు నిలిచింది. అయినప్పటికీ, ఖలీద్ జమీల్ జట్టు, అంతకుముందు రెండు డ్రాల తర్వాత మూడవ రౌండ్‌లో తమ మొదటి విజయాన్ని నమోదు చేశాడు. ఆస్ట్రేలియాలో జన్మించిన ర్యాన్ విలియమ్స్, తన కొత్త దేశం తరఫున తొలి మ్యాచ్ ఆడుతూ నాలుగో నిమిషంలో గోల్ చేసి ఆతిథ్య జట్టుకు ఆరంభ ఆధిక్యాన్ని అందించాడు. మన్వీర్ సింగ్ అందించిన లో క్రాస్‌ను అతను తొలి ప్రయత్నం లోనే గోల్‌గా మలిచాడు. విలియమ్స్ గతంలో ఎఎఫ్‌సి అండర్ 19 ఛాంపియన్‌షిప్ (2012), అండర్ 20 ప్రపంచ కప్ (2013) సహా యువ స్థాయిలో ఆస్ట్రేలియాకు ప్రాతినిధ్యం వహించాడు. ఆకాశ్ మిశ్రా ద్వారా 50వ నిమిషంలో భారత్ తమ ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. ఇది ఆ లెఫ్ట్‌బ్యాక్‌కు తొలి అంతర్జాతీయ గోల్. 65వ నిమిషంలో ఎవర్టన్ కామార్గో ద్వారా హాంకాంగ్ స్పందించి, మ్యాచ్‌ను ఉత్కంఠభరితంగా ముగించింది.

67వ నిమిషంలో విలియమ్స్ మైదానం వీడటం, అలాగే అన్వర్ అలీ స్థానంలో మరొకరిని తీసుకోవడంతో భారత జట్టుకు ఆఖరి



నిమిషాల్లో గాయాలు మొదలయ్యాయి. ఈ ఎదురుదెబ్బలు తగిలినా ఆతిథ్య జట్టు తమ ఆధిక్యాన్ని కాపాడుకోవడానికి గట్టిగా నిలబడింది. గత ఏడాది జూన్ 10న కౌలూన్‌లో జరిగిన రివర్స్ మ్యాచ్‌లో హాంకాంగ్ చేతిలో 1-0 తేడాతో ఓటమి పాలైన భారత్, ఈ ఫలితంతో ప్రతీకారం తీర్చుకుంది.

## టెస్ట్ క్రికెట్‌ను వన్డేల్లా ఆడిన హీరోలు

### లిస్టులో నంబర్‌వన్ టీమిండియా కింగ్

**న్యూఢిల్లీ:** టెస్ట్ క్రికెట్ అనగానే బ్యాట్స్‌మెన్ ఓపికగా, నిలకడగా ఆడే ఫార్మాట్ అని అందరూ భావిస్తారు. కానీ, కొందరు ఆటగాళ్లు మాత్రం తమ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఈ సంప్రదాయాన్ని తిరగ రాశారు. కనీసం 50 టెస్టులు ఆడి, 5000కు పైగా పరుగులు చేసి, 40కి పైగా సగటు కలిగిన ఆటగాళ్లను పరిగణనలోకి తీసుకుంటే అందులో టీమిండియా హీరో కూడా ఉన్నాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో నంబర్ వన్ విధ్వంసకర బ్యాట్స్‌మెన్ ఎవరంటే అందరికీ గుర్తొచ్చే పేరు వీరేంద్ర సెహ్వాగ్. నజఫ్‌గఢ్ నవాబ్‌గా పేరుగాంచిన సెహ్వాగ్, టెస్ట్ క్రికెట్‌ను టీ20 తరహాలో ఆడి రికార్డులు సృష్టించాడు. 82.21 స్ట్రైక్ రేట్‌తో 104 టెస్టుల్లో 8586 పరుగులు చేసిన అతడు, బౌలర్లకు పీడ కలగా మారాడు. ఫార్మాట్ ఏదైనా బంతిని బాదడమే లక్ష్యంగా ఆడే సెహ్వాగ్ శైలి క్రికెట్ చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయం. టెస్ట్ క్రికెట్ బ్యాటింగ్ శైలిని పూర్తిగా మార్చేసిన మొనగాడిగా చరిత్ర లో నిలిచాడు. రెండో స్థానంలో ఆస్ట్రేలియాకే చెందిన లెజెండరీ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ ఉన్నాడు. ఏ స్థానం లోనైనా, ఏ బౌలర్‌నైనా ఊచకోత కోయగల సామర్థ్యం ఉన్న గిల్‌క్రిస్ట్ ఏకంగా 81.96 స్ట్రైక్ రేట్‌తో టెస్ట్ ఫార్మాట్‌ను శాసించాడు. ఈ జాబితాలో ఏబీ డివిలియర్స్, బ్రెండన్ మెక్కల్లమ్, క్రిస్ గేల్ లాంటివారు ఉన్న విషయం తెలిసిందే. ఇక మూడో స్థానంలో ఆస్ట్రేలియా డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ నిలిచాడు. వన్డే తరహాలోనే టెస్టుల్లోనూ విరుచుకుపడే వార్నర్, 74.02 స్ట్రైక్ రేట్‌తో బౌలర్లను హడలెత్తించాడు. అతడి తర్వాత నాలుగో స్థానంలో మరో లంక వీరుడు తిలకరత్నే దిల్షాన్ ఉన్నాడు. తనదైన దిల్‌స్కూప్ షాట్లతో 65.52 స్ట్రైక్ రేట్‌తో అతడు టెస్టుల్లో అలరించాడు. ఈ



జాబితాలోని ఐదో స్థానంలో శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్య నిలిచాడు. 110 టెస్టుల్లో 65.27 స్ట్రైక్ రేట్‌తో దాదాపు 7000 పరుగులు చేసిన అతడు ఓపెనర్‌గా బౌలర్లపై ఎదురుదాడి చేయడంలో దిట్ట.

# జీఎస్టీ వసూళ్ల రికార్డు

### మార్చి నెలలో రూ.2 లక్షల కోట్లు రాబడులు




**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1:** దేశంలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు సరికొత్త రికార్డు సాధించాయి. 2026 మార్చి నెలలో జీఎస్టీ ఆదాయం తొలిసారిగా రూ. 2 లక్షల కోట్ల మార్కును దాటింది. ఇవాళ విడుదలైన అధికారిక గణాంకాల ప్రకారం మార్చిలో స్థూల జీఎస్టీ వసూళ్లు రూ. 2,00,064 కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో వసూలైన రూ. 1,83,845 కోట్లతో పోలిస్తే ఇది 8.8 శాతం అధికం. దేశీయంగా స్థిరమైన ఆదాయంతో పాటు దిగుమతులపై పన్ను వసూళ్లు గణనీయంగా పెరగడమే ఇందుకు ప్రధాన కారణంగా నిలిచింది. దిగుమతులపై పన్నుల రాబడి ఏకంగా 17.8 శాతం పెరగగా, దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన ఆదాయం 5.9 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇక రీఫండ్‌లను సర్దుబాటు చేసిన తర్వాత, నికర జీఎస్టీ వసూళ్లు మార్చిలో రూ. 1,77,990 కోట్లుగా నమోదయ్యాయి. ఇది గతేడాదితో పోలిస్తే 8.2 శాతం ఎక్కువ.

మొత్తం 2025-26 ఆర్థిక సంవత్సరంలోనూ జీఎస్టీ వసూళ్లు సానుకూల వృద్ధిని కనబరిచాయి. ఈ ఏడాది స్థూల వసూళ్లు 8.3 శాతం వృద్ధితో రూ. 22.27 లక్షల కోట్లకు చేరాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో రూ. 20.55 లక్షల కోట్లుగా ఉన్నాయి. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా ఉందని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థ సుమారు 7 శాతం జీడీపీ వృద్ధితో ముందుకు సాగుతున్న తరుణంలో జీఎస్టీ వసూళ్లు కూడా అదే స్థాయిలో పెరగడం శుభపరిణామమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. పెరుగుతున్న వినియోగం, దిగుమతులు, మెరుగైన పన్నుల చెల్లింపుల వ్యవస్థ దీనికి కారణమని వారు అభిప్రాయపడ్డారు. గత 12 నెలలుగా జీఎస్టీ వసూళ్లు వరుసగా రూ. 1.7 లక్షల కోట్ల కంటే పైనే నమోదు కావడం గమనార్హం. దిగుమతులపై పన్నుల రాబడి ఏకంగా 17.8 శాతం పెరగగా, దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన ఆదాయం 5.9 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇక రీఫండ్‌లను సర్దుబాటు చేసిన తర్వాత, నికర జీఎస్టీ వసూళ్లు మార్చిలో రూ.1,77,990 కోట్లుగా నమోదయ్యాయి. ఇది గత ఏడాదితో పోలిస్తే ఇది 8.2 శాతం ఎక్కువ. ఆర్థిక సంవత్సరంలోనూ జీఎస్టీ వసూళ్లు సానుకూల వృద్ధిని కనబరిచాయి. ఈ ఏడాది స్థూల వసూళ్లు 8.3 శాతం వృద్ధితో రూ.22.27 లక్షల కోట్లకు చేరాయి. ఆర్థిక సంవత్సరంలో ఇవి రూ.20.55 లక్షల కోట్లుగా ఉన్నాయి.




## డిజిటల్ చెల్లింపులకు అంతరాయం!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులకు బుధవారం తీవ్ర అంతరాయం ఏర్పడింది. యూపీఐ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా లావాదేవీలు చేసేందుకు ప్రయత్నించిన అనేకమంది కస్టమర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) సేవల్లో ఈ సమస్య ఎక్కువ కనిపించింది. ఔటేజ్ ట్రాకింగ్ ప్లాట్‌ఫామ్ డౌన్‌డిటెక్టర్ ప్రకారం, ఒక్కసారిగా ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఒక్క ఎస్‌బీఐ ఖాతాదారుల నుంచే 500కు పైగా ఔటేజ్ రిపోర్టులు రాగా, యూకో బ్యాంకుకు సంబంధించి దాదాపు 40 ఫిర్యాదులు నమోదయ్యాయి. న్యూఢిల్లీ, ముంబై, బెంగళూరు, జైపూర్, పుణె వంటి ప్రధాన నగరాలతో పాటు కోల్‌కతా, గువాహటి, చెన్నై నుంచి కూడా వినియోగదారులు లావాదేవీలు విఫలమయ్యాయని తెలిపారు. ఈ సమస్యపై చాలామంది ఎక్స్ వేదికగా తమ అసహనాన్ని వ్యక్తం చేశారు. కొందరి లావాదేవీలు మధ్యలోనే ఆగిపోగా, మరికొందరి యూపీఐ యాప్‌లు పూర్తిగా లోడ్ అవ్వలేదు. ఈ అంతరాయంపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పందించింది. షెడ్యూల్ ప్రకారం చేపట్టిన నిర్వహణ పనుల సమయాన్ని ఏప్రిల్ 1వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటల వరకు పొడిగించినట్లు తెలిపింది. ఈ సమయంలో యూపీఐ, ఐఎంపీఎస్, యోనో, ఇంటర్నెట్ బ్యాంకింగ్, నెఫ్ట్, ఆర్‌టీజీఎస్ సేవల్లో అంతరాయం కలగవచ్చని పేర్కొంది. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు యూపీఐ లైట్, ఈరూపీ (సీబీడీసీ) యాప్, ఏటీఎం సేవలను ప్రత్యామ్నాయంగా వాడుకోవాలని సూచించింది.

### బులియన్ మార్కెట్‌లో
## మళ్లీ పసిడి పరుగులు

**ముంబయి, ఏప్రిల్ 1:** బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. బుధవారం ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ. 1,51,500కి చేరి సరికొత్త రికార్డు సృష్టించింది. మరోవైపు కిలో వెండి ధర కూడా రూ. 5,000 పెరిగి రూ. 2.37 లక్షలకు ఎగబాకింది. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కావడంతో కొనుగోళ్ల ఆసక్తి పెరగడం ధరల పెరుగుదలకు దోహదపడింది. ఇరాన్‌తో యుద్ధం రెండు, మూడు వారాల్లోనే ముగుస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో అంతర్జాతీయంగా పసిడి ధరలు బలపడ్డాయి. ఆసియా ట్రేడింగ్‌లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ఔన్సుకు 1.25 శాతం పెరిగి 4,737 డాలర్ల వద్ద ట్రేడ్ అయ్యింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుతాయనే



అంచనాలు కూడా ధరలకు మద్దతునిచ్చాయి. దేశవ్యాప్తంగా సగటున 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 1,250 మేర పెరిగింది. ఒక గ్రాము 24 క్యారెట్ల బంగారం ధర రూ. 14,827 పలుకుతుండగా, ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ. 13,591గా ఉంది. ఇండియన్ బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ లెక్కల ప్రకారం ముందురోజు నాటికి 10 గ్రాముల బంగారం ధర రూ. 1,46,733గా ఉంది. మహావీర్ జయంతి సందర్భంగా మంగళవారం మార్కెట్లకు సెలవు కావడంతో అవే ధరలు కొనసాగాయి. ఈ తాజా పెరుగుదలకు ముందు మార్చి నెలలో బంగారం ధరలు భారీగా పతనమయ్యాయి. ఇంధన ధరల పెరుగుదల, వడ్డీ రేట్ల కోతపై అనిశ్చితి వంటి కారణాలతో గత 17 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా మార్చిలో పసిడి విలువ దాదాపు 15 శాతం క్షీణించింది.

వాణిజ్యం




## బ్యాంకింగ్ రంగంలో ఖాతా పోర్టబిలిటీకి ఆర్‌బిఐ కసరత్తు

**ముంబయి, ఏప్రిల్ 1:** భారతీయ బ్యాంకింగ్ రంగంలో ఆర్బీఐ విప్లవాత్మక మార్పులు తెస్తోంది. మొబైల్ నంబర్ పోర్టబిలిటీ తరహాలోనే, వినియోగదారులు తమ బ్యాంకు ఖాతా నంబర్‌ను మార్చుకోకుండానే ఒక బ్యాంకు నుంచి మరో బ్యాంకుకు మారే సౌలభ్యాన్ని తీసుకురావాలని యోచిస్తోంది. ఆర్‌బీఐ ఇటీవల ఆవిష్కరించిన ఎమెంట్స్ విజన్ 2028 డాక్యుమెంట్‌లో ఈ కీలక ప్రతిపాదనను చేర్చింది. ఇది అమల్లోకి వస్తే, బ్యాంకింగ్ సేవల్లో కస్టమర్లకు మరింత స్వేచ్ఛ లభించనుంది. ఈ విధానాన్ని అమలు చేసేందుకు ఆర్‌బీఐ పేమెంట్స్ స్విచ్చింగ్ సర్వీస్ అనే కేంద్రీకృత టెక్నాలజీ ప్లాట్‌ఫారమ్‌ను రూపొందిస్తోంది. దీని ద్వారా కస్టమర్ ఒక బ్యాంకు నుంచి మరో బ్యాంకుకు మారినప్పుడు, వారి ఈఎంఐలు, సిప్‌లు, ఇతర ఆటోడెబిట్ చెల్లింపుల ఆదేశాలు అన్నీ ఆటోమేటిక్‌గా కొత్త బ్యాంకుకు బదిలీ అవుతాయి. దీంతో వినియోగదారులు ప్రతిచోటా తమ ఖాతా వివరాలను మాన్యువల్‌గా మార్చుకోవాల్సిన శ్రమ తప్పుతుంది. ప్రస్తుతం బ్యాంకును మార్చడం ఎంతో క్లిష్టమైన ప్రక్రియ. జీతం ఖాతా, పెట్టుబడులు, ప్రభుత్వ పథకాలతో ముడిపడి ఉండటంతో చాలామంది ఇష్టం లేకపోయినా పాత బ్యాంకులోనే కొనసాగుతున్నారు. ఈ కొత్త విధానం ద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించే బ్యాంకును సులభంగా ఎంచుకునే అవకాశం లభిస్తుంది. ఇది బ్యాంకుల మధ్య ఆరోగ్యకరమైన పోటీని పెంచి, సేవల నాణ్యతను మెరుగుపరచడానికి దోహదపడుతుంది. ఖాతా నంబర్ మారకపోయినా కొత్త బ్యాంకుకు సంబంధించిన ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ మారుతుంది. పాత బ్యాంకులో ఉన్న లోన్లు, ఇతర ఆర్థిక బాధ్యతలు, క్రెడిట్ హిస్టరీ వంటివి యథాతథంగా కొనసాగుతాయి. ఈ పోర్టబిలిటీ కేవలం ఖాతా మార్పును సులభతరం చేస్తుంది.

## రికవరీ దిశగా మార్కెట్లు!

### లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, ఏప్రిల్ 1:** నెలరోజుల్లోనే రూ.51 లక్షలకోట్లు నష్టాలు చవిచూసిన మార్కెట్లు బుధవారం రికవరీ అయ్యాయి. సెన్సెక్స్,నిఫ్టీ రెండూ కూడా లాభాల్లోనే ముగిసాయి. ఇరాన్‌పై సైనిక చర్యను ముగించేస్తామన్న అమెరికా అధ్యక్షుడి సంకేతాలు మార్కెట్లకు ఊతం ఇచ్చాయి. దీనితో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు సద్దుమణుగుతాయని అందరూ భావించారు. బ్రెంట్ ముడిచమురు బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కు నమోదయింది. అమెరికా బాండ్ల రాబడులు కూడా కొంత సానుకూలంగా మారాయి. నిఫ్టీ 22,650 మార్కువద్ద ముగిసింది. పిఎస్‌యు బ్యాంకులు, మెటల్‌స్టాక్స్ ర్యాలీ తీసాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 1186.77 పాయింట్లు పెరిగి 73,134.32 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ 50 సూచీ 348 పాయింట్లు లాభపడి 22,679.40 వద్ద ముగిసింది. గడచిన రెండు సెషన్లలో సెన్సెక్స్ 4.41శాతం, నిఫ్టీ 4.18శాతం క్షీణించింది. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచీ 2.25 శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 3.44 శాతం పెరిగాయి. మొత్తంగ బిఎస్‌ఇ లో 3828 షేర్లుపెరిగితే 508 షేర్లు క్షీణించాయి.105షేర్లు ఎలాంటి మార్పులకు నోచుకోలేదు. ఇక విదేశీ కరెన్సీ మార్పిడి మార్కెట్‌లో రూపాయి కొంతమేర బలపడింది. 94.70 వద్ద ట్రేడింగ్‌ముగించింది. అంతకు ముందు 94.85వద్ద ముగిసిన సంగతి తెలిసిందే.




ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు జూన్‌ఐదు సెటిల్‌మెంట్లు రూ.1,52,038వద్ద ముగిసాయి. అమెరికా పదేళ్ల రాబడులు కూడా 4.281శాతంగా ఉన్నాయి. కమోడిటీ మార్కెట్‌లో బ్రెంట్‌ముడిచమురు జూన్ సెటిల్‌మెంట్‌లు 30 సెంట్లు క్షీణించి బ్యారెల్‌కు 103.67 డాలర్లవద్ద నిలిచింది. ఇక విదేశీ మార్కెట్లపరంగా యుఎస్ డౌజోన్స్ ఫ్యూచర్స్ 302 పాయింట్లుపెరిగింది. యూరోపియన్‌స్టాక్స్ ట్రంప్ సిగ్నల్స్‌తో పెరుగుదల నమోదుచేసింది. స్పెయిన్ ఉత్పత్తిరంగ పిఎంఐ సూచీ 48.7గా నమోదయింది. జర్మనీ పీఎంఐ 52.2పాయింట్లకుపెరిగింది. ఆసియా మార్కెట్లు కూడా ట్రంప్ వ్యాఖ్యలతో గణనీయంగా రికవరీ అయ్యాయి. చైనా ఉత్పత్తిరంగ పీఎంఐ సూచీ 50.8పాయింట్లుగా ఉంది. అమెరికా మార్కెట్లు రాత్రికిరాత్రే ర్యాలీతీసాయి. డౌజోన్స్ పారిశ్రామిక సగటు 1125.37 పాయింట్లుపెరిగింది. ఎస్‌అండ్‌పి 500 2.91శాతం పెరిగి 6528.52 పాయింట్లవద్ద ముగిసింది. నాస్‌డాక్ కాంపోజిట్ 21,590.63 పాయింట్లవద్దకు చేరింది. ఇండిగోషేర్లు 6.01శాతంపెరిగితే సీస్సిస్‌టెక్ 11.03శాతం, ఎంటార్ టెక్నాలజీస్ 3.85శాతం, ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ఐరెడా 4.21శాతంపెరిగాయి. అలాగే ఆదాని పోర్టులుప్రత్యేక ఆర్థిక మండళ్ల జోన్ 5.47శాతంగా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.